కీర్తిశేషులైన శ్రీ కందుల శ్రీమన్నారాయణగారిచే స్థాపింపఁబడియె.

సంపుటము. II || డిశంబరు. 1912. || సంచిక. 8.

# మనోరమ.

మత సంఘ పరిశ్రమ భాషావిషయములఁ జర్చించు

## సచిత్రమాసపత్రిక

రాజమహేంద్రవరము

పత్రికాసంపాదకులు

నాళము కృష్ణారావు

సత్యవోలు అప్పారావు.

సత్యవోలు అప్పారావుచే

శ్రీవిద్యానిలయ ముద్రాశాలయందు

ముద్రింపించి ప్రకటింపబడియె.

రాజమహేంద్రవరము.

1912.

# విషయములు

## I. పద్యములు.


1. భక్తసంజీవని (భాగవతము) — నాళము కృష్ణారావుగారు.

2. ఆర్యసూక్తిముక్తావళి — సత్యవోలు అప్పారావుగారు.

3. మీరాబాయి — రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు.


## II. సారస్వతము.


4. పున్నాబాయి — సత్యవోలు అప్పారావుగారు.

5. హేలావతి — తల్లాప్రగడ సూర్యనారాయణరావుగారు.

6. ప్రభావతి — సూరాబత్తుల సూర్యనారాయణగారు.

7. భాసమహాకవి — మానవల్లి రామకృష్ణకవిగారు. ఎమ్. ఏ.


## III. మతము—సంఘము.


8. బ్రాహ్మమతము — పాలపర్తి నరసింహముగారు.

9. బ్రహ్మసమాజచరిత్రము — పులపర్తి వేంకటసుబ్బారావుగారు.

10. ఆస్తికమతవ్యాప్తి — దుగ్గిరాల సూర్యప్రకాశరావుగారు. బి. ఏ


## చిత్రపటములు.


1 & 2 ఆబూపర్వతమునందలిమందిరములు

# రాజపోషకులు

1. శ్రీరాజా రావువేంకటకుమారమహీపతి సూర్యారావుబహద్దరువారు.
2. శ్రీరాజా నాయని వేంకటరంగారావుబహద్దరువారు. మునగాల.

# పోషకులు

1. శ్రీయుత శ్రీకొవ్వూరి చంద్రారెడ్డిగారు, జమీందారు, నిడదవోలు
2. ,, శ్రీకలిదిండి వేంకటరామరాజుగారు ,, ,,
3. ,, తమ్మన మాణిక్యముగారు ఏలూరు.
4. శ్రీరాజా కాళేపల్లి అచ్యుతరామయ్య బహద్దరుగారు. యాదవోలు.
5. ,, శ్రీమోతే గంగరాజుగారు, జమీందారు. ఏలూరు.

# అభిమానులు

1. శ్రీయుత అద్దేపల్లి లక్ష్మణస్వామిగారు. ఏలూరు.
2. ,, శ్రీఉయ్యూరు మైనరు జమీందారుగారు. చెన్నపురి.
3. ,, చుండూరు శ్రీరాములుగారు. ఏలూరు.
4. శ్రీరాజా వెలుగోటి ముద్దుకృష్ణయాచేంద్ర బహద్దరువారు వేంకటగిరి.
5. శ్రీయుత డి. పానకాలరావుగారు. కోయంబత్తూరు.
6. ,, రావుబహద్దరు రఘుపతి వేంకటరత్నముగారు. కాకినాడ.
7. శ్రీరాజా బులుసు సర్వారాయుడు బహద్దరుగారు. కపిలేశ్వరపురము.

# చందా వివరము

| | | |
|---|---|---|
| చందాదారులకు | వత్సరమునకు | రు 3 |
| అభిమానులకు | ,, | 5 |
| పోషకులకు | ,, | 10 |

రాజపోషకులయాదరణము వారియనుగ్రహాధీనము.

మాదిరిపత్రిక వలయువారు 4 అణాలపోష్టుబిళ్ళలఁ బంపవలయును.

# ప్రకటనపద్ధతి

| | పుటకు. | | | అరపుటకు |
|---|---|---|---|---|
| వత్సరమునకు | రు 30 | ... | ... | రు 18 |
| అర్ధవత్సరమునకు | 18 | ... | ... | 10 |
| మూడుమాసములకు | 10 | ... | ... | 6 |
| మాసమునకు | 3-8 | ... | ... | 2-8 |

## మంగళము

శా. శ్రీకైవల్యపదంబుఁ జేరుటకునై చింతించెదన్ లోకర
క్షైకారంభకు భక్తపాలనకళాసంరంభకున్ గల్మషో
ద్రేకస్తంభకుఁ గేళిలోలవిలసద్దృగ్జాలసంభూతనా
నాకంజాతభవాండకుంభకు మహానందోజ్జ్వలజ్జృంభకున్.

## కావ్యము.

మ. హరినామస్తుతి సేయుకావ్యము సువర్ణాంభోజహంసావళీ
సురుచిభ్రాజిత మైనమానససరస్స్ఫూర్తిన్ వెలుంగొందు శ్రీ
హరినామస్తుతి లేనికావ్యము విచిత్రార్థాన్వితం బయ్యు శ్రీ
కర మై యుండ దయోగ్యదుర్మలినవత్కాకోలగర్తాకృతిన్

## కృత్యాదిపద్యములు.

క. భూషణములు సెవులకు బుధ
తోషణము లనేకజన్మదురితౌఘవిని
శ్శోషణములు మంగళతర
ఘోషణములు పరమపురుషుగుణభాషణముల్.

ఆ. అతిరహస్య మైనహరిగుణకథనంబు
మనుజుఁ డెవ్వఁ డేని మాపు రేపుఁ
జాలభక్తితోడఁ జదివిన సంసార
దుఃఖరాశి బాసి తొలఁగిపోవు

క. ఘన సంసారం బనియెడి
వననిధిలో మునిఁగి కర్మవాంఛలచే వే
దనఁ బొందెడువానికి నీ

## భగవంతుఁడు.

క. దేవుఁడు సర్వాత్ముండు మ
హావిభవుఁడు విష్ణుఁ డీశుఁ డాకర్ణింపన్
భావింపను నర్చింపను
సేవింపను భావ్యుఁ డఖిలజీవుల కెందున్

క. హరి భగవంతుఁ డనంతుఁడు
గరుణాంబుధి సృష్టికార్యకారణహేతు
స్ఫురణుం డవ్విభుకంటెం
బరుఁ డెవ్వఁడు లేఁడు నూవె పరికింపంగన్.

క. నారాయణుండు జగదా
ధారుం డగునీశ్వరుండు దలఁప నతనికిన్
లే రెందు సములు నధికులు
ధీరోత్తముఁ డతఁడు నద్వితీయుం డగుటన్.

క. పరమబ్రహ్మ మనంగాఁ
బరతత్త్వ మనంగఁ బరమపద మనఁగను నీ
శ్వరుఁ డనఁ దేవుఁ డన జగ
ద్భరితుఁడు నారాయణుండు దా వెలుఁగొందున్.

ఉ. కాలము దేశముల్ గ్రతువుఁ గర్మముఁ గర్తయు భోక్తయుం జగ
జ్జాలము దైవమున్ గురువు సాంఖ్యము మంత్రము యగ్ని యాహుతుల్
వేళలు విప్రులుం జననవృద్ధిలయంబుల హేతుభూతముల్
లీలలఁ దాన యై తగ వెలింగెడు నెక్కటి తేజ మీశుఁడే.

క. కొందఱు స్వభావ మందురు
కొందఱు కర్మం బ టండ్రు కొందఱు కాలం
బందురు కొందఱు దైవం
బందురు కొందఱును గామ మందురు దేవున్.

సీ. భావించి కొందఱు బ్రహ్మం బటంచును తలపోసి కొందఱు ధర్మ మనియుఁ
జర్చించి కొందఱు సదసదీశ్వరుఁ డని సరవిఁ గొందఱు శక్తిసహితుఁ డనియుఁ
జింతించి కొందఱు చిరతరుం డవ్యయుఁ డాత్మశంతుఁడు పరుం డధికుఁ డనియుఁ
దొడరి యూహింతురు తుది నద్వయద్వయసదసద్విశిష్టసంశ్రయుఁ డతండు
తే. తలప నొక్కింత వస్తుభేదంబు గలదె
కంకణాదులఁ బసిఁడి యొక్కటియ కాదె
కడలు పెక్కైన వార్ధి యొక్కటియ కాదె
భేద మంచు నీశుని వికల్పింపఁ జనదు.

క. హరిమయము విశ్వ మంతయు
హరి విశ్వమయుండు సంశయము పని లే దా
హరిమయము గాని ద్రవ్యము
పరమాణువు లే దఖిలభువనములయందున్.

మ. కలఁ డంబోధిఁ గలండు గాలి గలఁ డాకాశంబునం గుంభినిన్
గలఁ డగ్నిన్ దిశలం బగళ్ల నిశలన్ ఖద్యోతచంద్రాత్మలం
గలఁ డోంకారమునం ద్రిమూర్తులఁ ద్రిలింగవ్యక్తులం దంతటం
గలఁ డీశుండు గలండు గాన వెదకంగా నేల యీయాయెడన్.

క. ఇందుఁ గలఁ డందు లేఁ డని
సందేహము వల దజుండు సర్వోపగతుం
డెం దెందు వెదకి చూచిన
నం దందే గలఁడు బుద్ధి నరసికొనంగన్.

క. విశ్వాత్ముఁడు విశ్వేశుఁడు
విశ్వమయుం డఖిలనేత విష్ణుఁ డజుం డీ
విశ్వములోఁ దా నుండును
విశ్వము దనలోనఁ జాల వెలుఁగుచు నుండన్.

క. మండలములోన భాస్కరుఁ
డుండి జగంబులకు దీప్తి నొసఁగెడిక్రియ బ్ర
హ్మాండములోపల నచ్యుతుఁ
డుండుచు బహిరంతరముల నొగి వెలిగించున్.

క. అగుణుం డగుపరమేశుఁడు
జగములఁ గల్పించుకొఱకుఁ జతురతర మాయా
సగుణుం డగుఁ గావున హరి
భగవంతుం డనఁగఁ బరఁగు భావింపంగన్.

ఉ. కర్మవశంబునన్ జగము గల్గును హెచ్చు నడంగు నన్నచోఁ
గర్మము బుద్ధిఁ జూడ జడకార్యము గాని ప్రపంచకల్పనా
కర్మమునందుఁ గర్త యనఁగా విలసిల్లఁగఁ జాల దీజగ
త్కర్మకకార్యకారణము గావున నీశుఁడు విష్ణుఁ డాగయక్.

చ. జననము లేక కర్మములజాడలఁ బోక సమస్తచిత్తవ
ర్తనుఁ డగువానికిం గవు లుదారపదంబుల జన్మకర్మముల్
వినుతులు సేయు చుండుదురు వేదరహస్యములందు నెందుఁ జూ
చిన మతి లేవు జీవునికిఁ జెప్పినకైవడి జన్మకర్మముల్.

మ. భువనశ్రేణి నమోఘలీలఁ దగుచుం బుట్టించు రక్షించు నం
తవిధిం జేయు మునుంగఁ డందు హరి భూతవ్రాతమం దాత్మతం
త్రవిహారస్థితుఁ డై షడింద్రియసమస్తప్రీతియుక్ వవ్యాలన్
దివిభంగిం గొనుఁ జిక్కఁ డింద్రియములం ద్రిప్పక్ నిబంధించుచున్.

క. కలుగును మతి లేకుండును
గలభూతము లెల్లఁ గాలకర్మవశము లై
నిలువఁడు ప్రకృతిం దద్గుణ
కలితుఁడు గాఁ డాత్మమయుఁ డగమ్యుఁడు దలఁపన్.

ఉ. సర్వఫలప్రదాతయును సర్వశరణ్యుఁడు సర్వశక్తుఁడున్
సర్వజగత్ప్రసిద్ధుఁడును సర్వగతుం డగుస్వప్రకాశుఁ డీ
సర్వశరీరులున్ నిగమసంగతిఁ జెంది విశీర్యమాణు లై
పర్వినచోఁ నభంగగతి బ్రహ్మము దాఁ జెడ కుండు నెప్పుడున్.

చ. పురుషుఁడు నిద్రవోఁ గలలఁ బొందునవస్థకముల్ ప్రబోధమం
దరయఁగ మిథ్య లై పురుషునందు ఘటింపనికైవడిం బరే
శ్వరునకు నాత్మనాథునకు సర్వశరీరికిఁ గర్మసాక్షికిం
బరుపడిఁ బొంద వెన్నఁటికిఁ బ్రాకృతదోషము లింతయేనియున్.

క. క్షమ మే లగు నైన నతి।క్షమ దైన్యముఁ దెచ్చు నెదురు గర్వించినఁ గ
య్యము వొడిచి గెలిచి యరిశే।షము నెడ సదయక్షమావిశదుఁ డగుటొప్పున్ 287

చ. అరిపయి వీఁక నెత్తి చనునప్పుడు దేనియ లుట్టునట్లుగా
నరపతి వారివారలు వినం బ్రియ మాడుట మేలు, పక్షిఁ దాఁ
దిరముగఁ జేరఁగా మృగము తేఁకువ వాపను వేఁటకాఁడు త
త్స్వరములు నూపి కాదె తుది జంపఁ దెగుం దనబారిఁ బాటినన్ 288

క. కాలవిపర్యయమున నర। పాలుఁడు దా మ్రొక్కియైనఁ బగతుఁ గలసి త
చ్ఛీల మెఱిఁగి తఱి యైనం। గాలునిపురి కనుచునది సుకరముగ వానిన్. 289

క. అనదశనంబును బెడిదపుఁ। దనమును లే కుండఁ బరఁగి దరియొత్తెడు నే
ఱునుబోలె నోర్తువలయును। మనుజేంద్రుఁడు మార్తురం గ్రమంబున నధిపా 290

క. పెక్కండ్రతోడ నీరసు। మెక్కుతఱిన కొనక తఱిఁగి యున్నపగరతో
ను క్కారి బంధుభావముఁ। దక్కిటిపగరయెడ వలయుఁ దా నెఱపంగన్. 291

తే. అర్థవంతుఁ డై భోగంబు లనుభవించు। చున్నయప్పుడ యిది యిట్టులుండ నేర
దస్థిరమ తానులోనుగా ననియెఱుంగు।నతఁడు వగ బొందఁడేది యెట్లైన నధిప. 292

క. కానియటు లుండి నెఱఁ బడు। నైన తెఱఁగు దోఁచి మాయ మగు నిబ్భంగిన్
మానసమున కుబ్బు వగయు। దేనోపుం బనులు బుధుఁడు దేలఁడు రెంటన్. 293

క. గతమునకును వగవక యా। గతమునకును నోరు తెఱచి కడుఁ గోరక దీ
వతఁ బొందక దైవం బే। గతి బంచిన దానఁ బోదుఁ గా కనవలయున్. 294

క వెరవును లావును గలిగిన। పురుషులు లే రెట్లు లోకమున నెవ్వరికిన్
సిరి శాశ్వతంబె యని వగఁ। బొరయఁడు ధీరుండు కలిమిపోకకు నధిపా. 295

క. ధర్మ మధర్మముభంగి న। ధర్మము ధర్మంబుమాడ్కిఁ ధరలోఁ దోఁచున్
నిర్మలమతి నరయ వలయు। ధార్మికతన కోరువాఁడు తన కేర్పడఁగన్. 296

క. వావిరిమాటలఁ దేలక। భావంబునఁ గీడు మేలుఁ బరికించి యస
ద్భావుని సద్భావుని నవ। నీవర యేర్పఱుప నెఱుఁగ నేరఁగ వలయున్. 297

ఆ. అరినృపాలు పెంపు నాత్మీయశక్తియు। నెఱిఁగి మూర్ఖవృత్తి నెదురుపడక
యుచితవృత్తి నతనియుద్ధతి మేపడిఁ। గడపి హీనబలుఁడు నెడక నిలుచు. 298

క. కిరణములభంగిఁ జతురపు। బరిజనముల నెందుఁ జొనిపి పరకృత్యంబుల్
నిరతంబును గనుఁగొనుచును। దరణికరణి వెలుఁగు టొప్పు ధరణీశునకున్. 299

చ. అనయముఁ జేర్చు కామమున నర్థము ధర్మముఁ గాఁగ కామతం
త్రనిరతుఁ డైనవాఁడు నుపథప్రతిపన్నుఁడు గాఁడు దుష్టదం
డన మొనరింపఁ డట్టిపతి డాయరు సాధులు నార్యులున్ సుహృ
జ్జనములు దానఁ జేటు నగుఁ జావును బాటిలు నెల్లభంగులన్. 300

క. తనభూమిఁ బరులభూమిని। ధనము లుపార్జింప వలయు ధరణీశునకున్
ధనములు మూలము రాజ్యం। బునకును మూల మగుధర్మ మునకు నరేంద్రా. 301

క. తనకొలఁది నుపాయంబులు। వొనరిచి ధనవంతుఁ డగుట భూపగుణము ని
ర్ధనుని నిజప్రజయును గై। కొనదు విరోధులును సరకు గొనరు కుమారా. 302

క. తెరువాటున మ్రుచ్చిమి ను। ద్ధురు లగుక్రూరులకు మూఁక దొరం బగు న
వ్వైరవరివారల బలంబున। ధరణీశుఁడు గూర్చుకొనుట సైన్యము దెచ్చున్. 303

క. అన్యాయంబునఁ బొదలిన। సైన్యముచే సమరజయము సమకూర దనూ
నన్యాయపరులు గాంతురు। మాన్యత్వము దస్యు లైన మనుజాధీశా. 304

ఆ. మేలు సేసి తగినమిత్రునిఁ బడస్థి త। త్సుచరితముల వచ్చుసుఖము లనుభ
వింపఁ జూచు టుడిగి వేర్పడి యుండుట। యరయ నీతివిదుల తెరవు గాదు 305

చ. అరుల నమిత్రులం దెలియ నారయు టెంతయు సూక్ష్మకృత్య మ
వ్వైర వతిదుర్లభం బరులు వీ రన నుండియు మిత్రభావముం
బొరయుటయున్ సుహృజ్జనులపోలికి గల్గియు శత్రుతాగుణ
స్ఫురణ మొకప్డు సూపుటయుఁ జూతుము గాదె ధరిత్రి నెల్లెడన్. 306

క. బలవంతుఁ డైనశత్రుని। వలనఁ బ్రయోజనము గలిగె వలను కలిమిఁ దాఁ
గలసియు నది గడచనఁగాఁ। దొలఁగ వలయు నమ్మనేనిఁ దుదిఁ గీడొలయున్ 307

తే. నమ్మఁ దగనివారి నమ్మకయున్నది। తగినవారి సైనఁ దద్ద నమ్మి
యుండఁ దగదు తన్ను నొరులు నమ్మెడునట్లు।యుండి యొరులనమ్మకునికి నీతి 308

క. వినుము తరి వేచి రిపు మూ। పున మోవఁగ వలయు సమయముం గనుఁగొని గ్రి
క్కునఁ గడవ శిలాస్థలి సై। చినచాడ్పున నేర్పు మెఱయఁ జెఱుచుటయొప్పున్. 309

క. విని వినని వాఁడపోలెం। గని కానని వాఁడపోలెఁ గావలయు విభుం
డొనరింపఁ దలంచినపని। కొను వగునంతకు నభేద్యుఁడై జనులయెడన్. 310

తే. బహుళమగు గర్వమునఁ గార్యభంగియును। కార్యపరణియు నెఱుగ కనార్యవృత్తి
గాని తెరవున నడచిన యేని గురుని। నైన శాసింపఁగా దగు నండ్రు బుధులు 311

క. తెగఁ దీర్పక తెగ నార్పక। తెగటార్పక కడమకొంత దిక్కుఁగ నున్నన్
జగతీశ యప్పు నగ్నియుఁ। బగయును మతి పెరుఁగుఁ గీడు వాటిల్లుఁ దుదిన్ 312

ఆ. మార్దవమున మృదువు మర్దింపఁగా వచ్చు। మార్దవమునఁ బరవిమర్దనంబుఁ
జెల్లు మార్దవమునఁ జెల్లనియది లేదు। గాన మృదువ తలప ఖరము నువ్వె 314

క. తపము నిదానము ధర్మ। ప్రపంచమున కెల్ల దానిఁ గ్రమమున నిరతం
త్రిపరిక్రియణు లొనరింతు రధిప ఫలమూలాంబువృత్తిఁ దృప్తిఁ బొరయుచున్ 315

క. విను మశననిగ్రహము దప। మనునభిధానంబు గలమహాధర్మము త
ద్ధవవంతు చిత్తశగతిఁ। జను నఖిలస్థావరములు జంగమతతులున్. 316

తే. పంచవిధవృత్తు లగుమహాపాతకములు। లోనుగాఁ గిల్బిషము లెల్ల లుంఠితంబు
లగుఁ దపంబున సత్యశౌచాదు లొలయు। నఖిలసిద్ధులు నటచేత నావహిల్లు 317

క. సమతయు దమముఁ దితిక్షయు। నమత్సరము హ్రీయు ధృతియు ననసూయార్య
త్వములు నహింసాదాన। క్షమాత్యజనసూనృతములు సత్యము మూర్తుల్ 318

చ. కుదురు సమస్తధర్మములకున్ విను సత్యము యోగమోక్షస
త్పదములు సత్యకార్యములు పాప మసత్యము కంటె నొండు లే
దు దలఁప నశ్వమేధములు తొమ్మిదినూఱులు వెండి నూఱునై
యొదవిన నీడు గావు భరతోత్తమ సత్యముతోడ నారయన్ 319

క. భూతములు జరామరణో। పేతంబులు గాన మోక్ష మెదఁ గోరుట మే
లాతతవర్గత్రియసం। జాతమనోదుఃఖభారసహుఁ డగుకంటెన్. 320

క. మనమున ధర్మము నర్థం। బును కామముఁ గెలుకొనక పొరపొచ్చెము లై
చన సుఖదుఃఖంబుల ముద। మును దైన్యముఁ బొంద కునికి మోక్షకరమగున్ 321

ఉ. క్రూరుఁడు లోభియున్ శఠుఁడు గొండియుఁడుం జడుఁడుం గృతఘ్నుఁడున్
నేరనివాఁడు బొంకరియు నిందకు నోర్చనతండు బందయున్
ధీరత లేమి దుర్నయమతివ్యసనత్వము గల్గువారలుం
జేరవ నున్కి భూపతికిఁ జెట్ట యొనర్చు నరేశ్వరోత్తమా. 322

క. మిత్రుం డైహికములు నా। ముత్రికములు నైనభద్రములు దలకొలుపున్
మిత్రధనంబులలోనను। మిత్రుఁడ యెక్కుఁ డనుమాట మెత్తురు ప్రాజ్ఞుల్.

క. ఉత్తమకులజాఁడు సుగుణా। యత్తుఁడు సుస్నేహమతియు నగుమిత్రునకుం
జిత్త మెలర్చ్చ తెఱంగునఁ। బొత్తున మన వలయు శుభముఁ బొంద వలసినన్ 324

క. కదియుం గాష్ఠముఁ గాష్ఠము। నదిలో మఱి కొంతసేపునకు బాయును నె
మ్మది నట్లుగఁ దలఁపఁగ వల। వది పితృపుత్త్రాది బంధువర్గము నధిపా 325

క. ఇది నాయది యనునూఁత। స్మది నెయ్యది పట్టుకొల్పినను వాసిత మై
తుది జేటు నొంది వానికి। నది లోకము నావహించు నత్యంతంబున్ 326

క. భీరుఁడు శూరుఁడు జడుఁడు వి। శారదుఁ డబలాత్మకుండు సబలుం డన లే
దేరి నయిన మృత్యువు దు। ర్వారం బై యపహరించు వైదికవర్యా 327

క. కామక్రోధాద్యము లగు। నీమానసవికృతు లుడిపి యేకాంతగృహా
రాముఁడ వై నిను వెదకుట। సూ మే లొం డెల్ల నుడుగు సులభవివేకా 328

క. ఎక్కోట నైన నధనుఁడు। విచ్చలవిడి నుండు లేదు వెఱపించుకయుం
బొచ్చెంపుఁజంద మొల్లఁడు। మెచ్చరె సుర లైనఁ బలుకు మృదువై యుండన్ 329

క. ధనవత్త్వము దుఃఖకరం। బని కని తత్కాంక్ష విడుచునతనికి ధనితా
జనితాత్మాధీనత్వం। బనుపమసౌఖ్యంబు సేయు నక్షీణముగన్ 330

క. మనమునకు సుఖముఁ గోరెడు। జనులకు సర్గక్రియావిశారదభంగుల్
పొనుపడ విడిచి భయము లే। కునికియ యూహించిచూడ సుర వెబ్బంగిన్ 331

తే. సొమ్ము గోరినయంతన సుఖముగలుగ। దది యుపార్జింపఁగా సిద్ధి యగుట నిజమె
కలిగె నేని ననేకచింతల నొనర్చుఁ। జెడుట చావుతోఁ దుల్య మయ్యెడుమ లేల? 332

క. శోకశ్రమతృష్ణలకున్। నీకలిమియ మూల మగుట నీ కగపడువాఁ
డేక త్రగ్యము గానం। డోకామమ నిన్ను దొఱఁగి యుండెద సుఖి నై 333

తే. ధనము చేటున విసివి నామనము నిన్ను। నీడ విడిచెను గామమ యేమ శాంతి
దాంతిసత్యక్షమాభూతదయలఁ జెంది। నాఁడ లోభాదు లొందవు నన్ను నింక. 334

తే. కామ సుఖదివ్యసుఖములకాంక్ష దొఱఁగు। మేలు షోడశాంశంబునఁ బోలలేవు
గాన కామమ నిను శత్రుకరణిఁ జంపి। బ్రహ్మపురమున నుండెద రాజువోలె 335

తే. పరమరమణీయ మగునాప్రభాతవేళఁ
గూడి యన్యోన్యమ్ముగ మాట లాడికొనుచు
సత్వరంబుగ వార లుత్సాహ మొప్పఁ
దోవ నడచిరి శ్రమ మింత దోఁప కుండ. ౪౮

క. ఎక్కడ రవి తల కెక్కిన
నక్కడ నిల్చుచును గూడి యాపల్లియలన్
జిక్కిన భైక్షము నందుచు
వెక్కసముగ మెక్కి మరల వెడలుచు నంతన్. ౪౯

క. కనుచీఁకటి యగుదాఁకం
బనివడి పయనంబు సేసి పార్శ్వంబులఁ జి
క్కినచెట్లక్రింద నిద్రిం
గొని నడచిరి మరలఁ గోడికూఁత యగుతఱిన్. ౫౦

ఉ. నిక్కపుఁజిత్రమ్మ రీఁడుఁ బలె నేర్పునఁ దాను దురుష్కుఁ డయ్యు, నా
రెక్కడ నెప్పు డేపనుల నెట్లొనరించెద రట్లు సేసి యా
టక్కరిచక్రవర్తి కపటంబున వారలఁ గన్నబ్రాముచున్
ముక్కలు గాంచె నార! దొరబుద్ధులు దొడ్డలు వో తలంపఁగన్! ౫౧

క. కతిపయదినముల నతులిత
గతి నిట్లు పయనంబుఁ జేయఁగాఁ జేయఁగ న
ద్భుతసన్నివేశ మగునా
చిత్తోడుదుర్గంబుకడకుఁ జేరిరి వారల్. ౫౨

మ. తొలుతం దోవ నతండు నూపఁగను జిత్తూరుం బ్రవేశించి లో
పల నత్యంతము మిన్ను ముట్టఁ జను కుంభల్మీరుదుర్గంబునన్
లలితస్ఫాటికభిత్తికారుచివిశాలం బైనయాచిన్నికో
వెల దర్శించుచు లోని కేఁగి ప్రమదావేశంబు సంధిల్లఁగన్. ౫౩

సీ. కనుదోయి నరమోడ్చి వినుచు నిల్చినగోవు గీతామృతములఁ జొక్కించువానిఁ
జనుద్రావ మఱచి యొయ్యాన నిక్కి కనులేగఁ గడకంటఁ బ్రీతిమై గాంచువాని
వలకాలిపైన డాపలికాలి నరమోపి తాళంబు మెలమెల్లఁ దార్చువాని
జిఱునవ్వువెన్నెల ల్చిందులాడుచు నుండి మూపఱమదుల నచ్చుపడువాని

తే. ముద్దులకు ముద్దు లొసఁగు నెమ్మోమువాని
మేలినీలంబు దులకించు మేనివాని
మీఱి నిలు వెల్లఁ గరుణఁ జెన్నారువాని
వేణుగోపాలబాలు సేవించి యంత. ౫౪

శా. "మాపున్నెంబులు నేఁడు గా ఫలంబులం బ్రాపించె! గోపాలకృ
ష్ణా! పాలింపుము నీదుదాసులము దేవా!" యంచుఁ గౌతూహలం
బేపారంగఁ బ్రణామము ల్సలిపి యెంతే భక్తిమై నందఱున్
"దీపాల్వెట్టెడువేళ యయ్యెఁ దడ వేలా యింక!" నం చెంచుచున్. ౫౫

ఉ. "సందడి యయ్యెడుం బిదపఁ, జక్కఁగ నారమణీమతల్లి న
స్పందత సేవఁ జేసికొనుభాగ్యము దక్కదు గాన నిప్డె ము
న్ముందుగఁ జోటు సూచికొనఁ బోలు" నటంచు సమీపభూమి నిం
పొందఁగ గూరుచుండి యెదు రొప్పరికించుచు వేచి యుండఁగన్. ౫౬

క. ఒక్కొక్కరుగాఁ బురజను
లక్కడ కరుదెంచి పిన్న లాదిగ నచటం
గ్రిక్కిఱియుచు నొక్కరిపై
నొక్కరుగా నిలిచి యుండి రుత్కంఠితు లై. ౫౭

ఆ. పొద్దు గ్రుంకినంతఁ బూజారి వచ్చి వే
వేగ దీపములను వెలుఁగఁ జేసి
జనసమూహ మెల్లఁ జక్కఁగఁ దోవను
నడ్డు లేక యుండునట్లు నిలిపి. ౫౮

తే. చెవులు గింగురు పడునట్లు సవమణిప్రతి
ఘాంటితంబైన ఘంట మ్రోయుచుండ, నంత
వచ్చియును రాని నగు సంధ్య వార్చుమంత్ర
ముల నొకటి రెండు సందునఁ గలిపి కొట్టి. ౧౯

తే. మంత్రములు లేనిసంధ్యకు మతియు నొక్కయంబు
నీరు 'సెల' వన్న పగిది, బంగారుపాత్ర
లందు జల మెల్ల దేవున కర్ఘ్యపాద్య
మంచు నుద్ధరణిని ముంచి ముంచి పోసి. ౨౦

తే. ధూపదీపనివేదనాదులను జరపి
పూజ యను పేర నొక్కింత పొద్దు పుచ్చి,
రాజ్ఞి రాకను వేచి నీరాజనంబు
నిలిపి యెప్పటియట్లు ద్వా నిలిచి యుండ. ౨౧

ఉ. "అల్లదె వచ్చె రాజ్ఞి" యని యంత వినంబడెఁ, దక్షణంబ "యో
తల్లి! నృపాంగనాజనమతల్లి! ప్రణామము లమ్మ నీకు!" నం
చుల్లము లుల్లసిల్ల జను లొక్కటఁ జేతులఁ దట్టుచున్నదుల్
గొల్లున నిండె నెల్లెడలఁ, గోవెల మింటికి లేచునట్లుగన్. ౨౨

వ. అంత

సీ. పసిఁడి మెఱుంగుదువ్వలువపై నిఖుసుంగు మోముదమ్మి కొంకింత ముద్దు వెట్ట,
జిలుగుపై చెఱఁగుసందులలోన గళహారహీరకాంతులు దల లెత్తి చూడ,
నంజలిపరిభలు చేనారకెమ్మోవిలోఁ జేఁదోడు వాదోడు చెలిమి సేయఁ,
జెలువు తెమ్ములతోడఁ దులకించునెమ్మనిజిగిచాలు మున్ముందు చేయి సాఁప,

తే. వీణఁ గొని దాసి యొకతె వెన్వెంట రాఁగఁ
బరిజనంబులు మును బరాబరులు సేయ,
మెల్లమెల్లన మానసం బుల్లసిల్ల
వచ్చి యచ్చోటునను మీరాబాయి యపుడు. ౨౩

మ. ప్రమదం బొప్పఁగ, భక్తి వెల్లువలు వాఱన్ "పాహి గోవింద! కృ
ష్ణ! ముకుందా!" యని నేల ముట్టఁగ నమస్కారంబులం జేసి, వే
గమ పూజారియుఁ గృష్ణమూర్తికి లసత్కర్పూరనీరాజనం
బు మహాప్రీతిని జేయఁ, గన్నుల జలంబుల్ రాల సేవించుచున్. ౬౪

క. మునుకొని మఱిమఱి ప్రణతుల
నొనరిచి, యాచెంతఁ గూరుచుండి యపుడు దే
వున కెదురుగ, వీణియ గవి
సెన సడలించుచును దాసి చేతికి నీయన్ ౬౫

ఉ. కింగని మోఁయఁ దంతుల బిగించి, శ్రుతు ల్సరి సేసి యొక్కమా
అంగుళు లందుపైఁ బఱపి, యాసతి యందఱి తెల్వి తేఁటలుం
బ్రుంగఁగ మోహను ల్సొలుకు మోహనరాగము నాలపించెఁ బ్రి
క్కం గలవారికిం జెవులుఁ గన్నులు రెండును జాలవో యనన్. ౬౬

ఉ. మేలిపసిండితీఁగ జిగిమించుగతిం గమసాలి సన్నబె
జ్జాల నమర్చి యచ్చునను సాగఁగఁ దీసెడుభంగి, రాగమున్
లాలితమంజురీతి ననలామణి వీణియ నాలపించునా
లీలల నెన్న శక్యమె బళీ! మనచప్పిడిపాత్రపల్కులన్? ౬౭

ఉ. ఎక్కడ నుండువారో! యిఁక నెక్కడనుం డిటు వచ్చినారో! తా
రిక్కడ నేమి సూచెదరో! యెయ్యది విందురో! మేన సూదులం
జెక్కినఁ గాని, యారమణి చిందెడుగానరసాబ్ధి మున్గి లో
నొక్కటి యైననుం దెలియ నోపరు జూపఱు లేమి సెప్పఁగన్!. ౬౮

తే. ఉనురు విడిచినఁ జప్పుడు వోసఁగు నేమొ!
ఱెప్ప లార్చినఁ జూచుట దప్పు నేమొ!
యనుచు నిర్జీవకులభాతి జనము లెల్ల
వినుచుఁ గనుచుండి రాలేమవింత లెల్ల!. ౬౯

హరిభట్టు కొలువు విడిచి చనినయనంతరము కుమారసింగు చిదానందునిఁ జూచి "స్వామీ! నాఁటి రేయి మీరు వనవీరమహారాజుసాన్నిధ్యమునకు వచ్చినపుడు మీదర్శనముఁ జేయలేకపోయితి. కావున నన్ను మన్నించవలయు" నని పలికెను. చిదానందుఁ డాపలుకుల నాలించి చిఱునగవున "గార్యాలోచనపరాయణు లగుమంత్రిపుంగవులు తీరిక లేక యుందురు. కావున మీదర్శనము లభించినది కాదు గదా యని నేను దలంచితిని. కాని నేఁడు మీవారు రాజ్యశకటమును నడపించుచుమిమ్ము దర్శించి కృతార్థతఁ జెందితి" నని యేదియో చెప్ప నుంకించుచుండ వనవీరుఁడు చిదానందునిఁ జూచి "స్వామీ! హరదాసుఁడు మీవెంట రాకుండుటకుఁ గారణ మేమి? మీరు తలఁచినకార్యము నిర్విఘ్నముగఁ గొనసాగినది కదా!" యని యడిగెను. ఆనుడువుల నాలించి చిదానందుఁడు దీనవదనమున వనవీరునితో నిట్లనియె. "అయ్యా! కార్యము నిర్విఘ్నముగఁ గొనసాగె ననుసంతసము లేకుండ నాహరదాసుఁడు దుఃఖమును దెచ్చిపెట్టినాఁడు"

వన—(ఆతురముతో) అది యెట్లు? పగతురకు మీమనోనిశ్చయము నెఱింగించెనా యేమి? అట్లు గాక శత్రురాజులమాయోపాయంబులఁ జిక్కువడెనా?

చిదా—ఆరెండును జేయలేదు. మార్తురఁ బరిమార్చి తనయసువుల గోల్పోయెను.

వన—(దీనస్వరమున) హరిదాసుఁడు పోయెనా? హాహా! ఎంతపని జరిగినది! ఆతఁ డెట్లు సంహరింపఁబడెను?

చిదా—దేవా? మేము నిన్నఁటిదినము సాయంకాలము వనమున సంచరించుచు నర్బుద (ఆబూ) శిఖరమునందలిమందిరములో నుదయసింగు విహరించుచుండె నని విని వెంటనే పయనమై యటకుఁ బోయితిమి. మే మటకుఁ బోవునప్పటికి హయముపై నధిరోహించి వేఁటతమకమునఁ దవిలియున్నయుదయసింగు మాకన్నులకనతిదూరమునఁ గానంబడినతోడనె హరిదాసుఁడు పరుగుపరుగునఁ బోయి ఘోటకమును సమీపించి యుదయసింగుపై దుమికి తనచేత నున్నఖడ్గముతో నాతనిశిరసు తెగనరికెను.

వన—(సంతోషముతో) ఉదయసింగు సంహరింపఁబడినాఁడు కదా?

కుమా—తరువాత నేమి జరిగినది?

చిదా—ఉదయసింగుతల నేలఁ బడినతోడనె దాని నెత్తుచుండ గుఱ్ఱము తన వెనుకకాలితో హరిదాసుని దన్నెను. ఆతన్నువలన హరిదాసునిబుఱ్ఱ పగిలి ముక్కలైనది. ఆతఁడు వెంటనే ప్రాణముల విడిచి నేలపైఁ బడెను.

వన—పాపము! హరిదాసున కెంతకష్టము వచ్చెను! ఈహరిదాసునివలననే గదా దాటిపోయినయుదయసింగు మరల సంహరింపఁబడినాఁడు? అతనిమేలు మఱవ శక్యము గాదు. నా కింత మేలు చేసినమిత్త్రుఁడు మఱియొకఁడు లేఁడు.

కుమా—శత్త్రుశేషము లే కుండఁ జేసినహరిదాసుఁడు నేఁడు బ్రతికి యున్నచో మీచే నెంత గౌరవింపఁబడునో కదా! (అని చిదానందునిఁ జూచి) స్వామీ! ఉదయసింగుతల యిప్పు డెచ్చట నున్నది?

చిదా—మాశిష్యునికడ నున్నది.

వన—వెంటఁ గొని వచ్చితిరా? హరిదాసునిమరణమునకుఁ గారణ మైనయాతని తల చూడఁ దగినది కా కుండియుఁ జూడవలసివచ్చె.

చిదా—ప్రభాకరా! మూటను విప్పి యుదయసింగుతలఁ జూపి వనవీరమహారాజున కానందము గలిగింపుము.

ప్రభా—చిత్తము. (అని మూట విప్పి యుదయసింగుతల వనవీరుని కందిచ్చుచున్నాఁడు.)

వన—(దాని నందుకొని యిటు నటు త్రిప్పి పరిశీలించి) మిత్త్రమా! చూచితివా? చిన్నతనముననే నీతని బాగుగ నెఱుంగుదును. ఆకపోలమున నున్నపుట్టుమచ్చంబు తప్పక యుదయసింగును జ్ఞాపకము సేయుచున్నది.'

కుమా—ఈబాలుఁడు యుక్తవయసును సంప్రాప్తించియుండుటచే నానవాలు పట్టుట మిక్కిలి కష్టము.

వన—మఱియు నీతఁడు చిన్నతనమునఁ గత్తి నొకదానిని చేఁబూని బాలురతో వినోదార్థము త్రిప్పుచు నాడుకొనుచుండ కొన గ్రుచ్చుకొన్నది. చూడుము నాటిమచ్చ మిప్పటికిఁ గనఁబడుచున్నది. (అని కుమారసింగునకుఁ జూపును)

కుమా—(చూచి) దేవా? ఇది కురుపుమచ్చ మని తోఁచుచున్నది. కత్తిపోటు గుఱుతి ట్లుండదు. మఱియుఁ గపోలమున నున్నదియుఁ గురుపుమచ్చ గాని పుట్టుమచ్చ కాదని తోఁచుచున్నది.

వన—నీవు పొరబడుచున్నావు. అది పుట్టుమచ్చయే. మఱియు రాణికర్ణావతియొక్కయాకృతియు నీతనియాకృతియు నొక్కటియే. అందుచే నిట్లు జీవము లేకున్నను వీనిమొగ మచ్చముగఁ గర్ణావతిమొగమును బోలి యున్నది. ఇంక నీవు సంశయింప వలదు.

చిదా—దేవా! చిఱుతప్రాయమునఁ జూచినవారగుటచే మీ రిట్లు సంశయించుట సహజమే. కాని యనుదినము భిల్లులతో సంచరించునీబాలుఁడు మాకు సంశయింపఁదగినవాఁడు కాఁడు. కావున మీ రీతనిగూర్చి శంకింప వలదు.

వన—స్వామీ! సంశయించుట లేదు. అయినను మీరు గూడ పొరబడి యుందు రేమో యని చిన్నతనమునఁ గలయానవాళ్లఁ జూచుచుంటిమి.

చిదా—రాజా! ఈభిల్లుఁడు సాంబుఁడు మాకు బాసటయై నిలిచి యుదయసింగు జైత్రి సంపాదించి వానిని వేటాడునెపమున నర్బుదశిఖరమునకుఁ దోడ్కొని వచ్చి ఈకుండలిమందిరమునుండి మాకు వర్తమాన మంపి పిమ్మట నాసమీపారణ్యమున వేటాడ సమకట్టెను. ఈసాంబుఁ డట్లు వర్తమాన మంపక యూరకొన్నచో నీతఁడు మాకు దొరకుట దుర్లభము.

కుమా—(చిదానందుని జూచి) అయ్యా! నేఁటికి సఫలమనోరథుల మైతిమి. ఉదయసింగును సంహరించుటకు మీరు పడినశ్రమను మేము దీర్పఁ జాలము. మీరు మాకు వందనీయులరు.

వన—స్వామీ! మీఋణ మెన్నఁటికిని దీర్పఁజాలను. కావున క్షమింపవలయు.

చిదా—అయ్యా! మీవలనఁ బ్రతిఫల మపేక్షించి నే నీకార్యము చేయుట కియ్యకొన లేదని నాఁడే యెఱుంగుదురు. కావున మీక్షమాపణల కర్థ మే మున్నది?

వన—దేవర ప్రతిఫల మపేక్షింపక పోవుటచే మే మింత సిగ్గుపడవలసివచ్చె.

చిదా—ఇందు సిగ్గుపడుట కే మున్నది?

కుమా—(వనవీరుని జూచి) దేవా! ఉదయసింగుమరణము దేవర కానందదాయకము. కావున శత్రుజనులు సిగ్గుపడి లోలోన దుఃఖించునటుల దేశమునఁ జాటఁ బంచుట యుక్త మని నాకుఁ దోఁచుచున్నయది.

వన—వేగపడకుము. అజమీరుమహారాజుమానసింగును రావించి చేయఁదగు కర్జంబులఁ గూర్చి యోజించి మహీపాలుని దండించి కేశవవర్మను జనార్దనసింగును మాధవసింగును విడిపించి పిమ్మట రాజ్యమునఁ జాటఁ బంచి రాజ్యద్రోహుల నడంప ప్రయత్నించుట మనకు శ్రేయస్కరము.

చిదా — దేవర చక్కఁగ నాలోచించినారు. ఆమహీపాలుఁడు మిన్ను మన్ను నెఱఁగక కంఠకాపరమున మము బోటితపస్వులఁ గూడ బాధించుచున్నాఁడు. మఱియు మాగురువులు నారాయణయోగివర్యులఁ గూడ నాతనికుట్రలోఁ జేర నని విని నేను చాల దుఃఖించితిని. ఆమహీపాలుఁడు మాగురువుగారిమనసు విఱిచి తనమాయలోఁ బడఁద్రోచినాఁడు.

వన — అవును. నారాయణయోగివలననె మంత్రిదండనాయకులు పట్టుపడిరఁట. ఇట్టితరుణమున హరిదాసుఁడు గూడ మృతి నొందవలయునా? అతఁ డున్నచో నిజము నిముసములో గ్రహియించి కార్యపర్యాలోచనము జేసి రాజద్రోహుల నడంచుప్రయత్నము లవలీలగఁ దెలిసికొని నాకు ధైర్యము గొలుపును గదా!

చిదా — ఆతనిమరణము దేవరకు గొప్పకొఱఁతయే.

కుమా — దేవా! పోయినవారినిఁ గూర్చి విలపింపఁ దగదు. మహీపాలుని దండించినఁ గాని కార్యము చక్కఁబడదు. కావున నాతని దండించునుపాయంబుల నారయుఁడు. ఉదయసింగు సంహరింపఁబడె నన్నమాటయె గాని దేవరపైఁ గుట్రలు పన్ను సంస్థాధిపతుల దండింపనియెడల మోసము వాటిల్లక మానదు. కావున రాజద్రోహుల నడంచుటలో మనము తగినప్రయత్నములఁ జేసి దేశమును శాంతముతోఁ గొంత కాలము పరిపాలింపవలయును. (అని దిశలు పరికించి) దేవా! చాల ప్రొద్దు పోయినది. ఈచిదానందస్వాములవారు చేసినయుపకారమును మఱవఁ జాలము. ఈమహానుభావుఁడు మనకు వందనీయుఁడు. మనము భోజనము చేసి స్వాములవారిని మధ్యాహ్నము సంభావించుట యుత్తమ మని నాకుఁ దోఁచుచున్నయది.

వన — అది సమంజసముగ నుండును. స్వామీ! మీరు మాధవసేనునియింట నాతిథ్యము గైకొని వానిమన్ననలు వడసి మధ్యాహ్నము కొలువుకూటమునకు విచ్చేయవలయు నని కోరుచున్నాఁడ.

చిదా — దేవా! మేము మరల మామఠమున కీదినముననె పోవలయు. దేవర సందర్శనానందమునఁ బడి యిచ్చట నుంటిమయేని మోసము వాటిల్లును. మేము దేవరపై నభిమానము గలిగి ప్రవర్తించుచుంటి మని తెలిసికొని రాజద్రోహులు కొందఱు మా కపకారము సేయఁ జూతురు. కావున మా కనుజ్ఞ నీయవలయు. వీ లయినచోఁ బోవునప్పుడు దేవరదర్శనము జేసి చనియెద.

అని చిదానందుఁడు పలికినతోడనె వనవీరుఁడు రహస్యము బయలుపడ కుండ మీరు మెలంగుటయ మంచి దని స్వాములవారికి సెల వొసంగి పంపెను. చిదానందుఁడును దనయనుచరులతోఁ గలిసి కోట విడిచి రాజమార్గమునం బడి చనుచు ప్రభాకరుని జూచి "వత్సా! కాంచితివా చిత్తూరుకోటరామణీయకము. ఈవనవీరుఁడు పరిపాలించుటచే రసపుత్రులు కోటలోనికిఁ బోవుట లేదు. ఆకారణమునఁ గొలువుకూటము వెల వెల బోవుచునుండెను. కాని తొల్లి రసపుత్రులు పరిపాలించునాఁడు సభామంటపము కన్నులపండువై చూచువారి కానందము గలిగించెడిది. మఱియు నీతఁడు మనతోఁ ముచ్చటించుసమయమున నేమి చేయ సాహసింతువో యని భయము నందితిఁ గాని ధైర్యము విడనాడక కూర్చుండితి వని చాల సంతసించుచుంటి" నని పలికెను. ఆపలుకుల విని ప్రభాకరుఁడు "మీయుపదేశవాక్యముల ననుక్షణమును స్మరియించుకొనుచుఁ గూర్చుండితి. ఆకారణమున నేను సాహసమును విడనాడవలసివచ్చె. కాని కోట చూచి లోనఁ బ్రవేశించి కొలువుగూటము సమీపించినతోడనె యుత్సాహ ముదయించి నన్నించుక కళవళపడఁ జేసెను. ఆసమయమున నాయొడలు పులకరించి సాహసింపఁ బురికొల్పినను మీయుపదేశవాక్యములు నన్ను బంధించిన" వని పలికి చిదానందునితోఁ గలిసి మార్గము వెంట నడచుచుండెను. చిత్తూరుపుర మెన్నఁడు జూడనితనశిష్యుఁడు ప్రభాకరుఁడు మార్గము వెంట నడచుచుఁ బలుకువచనముల నాలించి సమయోచితము లైనవాక్యములచే వానిని సంతోషపెట్టుచుఁ జిదానందుఁడు మాధవసేనునిమందిరమునకు దారి తీయుచుండెను.

వనవీరుఁడు చిదానందుఁడు చనినయనంతరము మంత్రియగుకుమారసింగును జూచి "మిత్రమా! ఈచిదానందుఁడు దుర్మార్గుఁ డనియు హరిదాసుఁడు రాజద్రోహి యనియు మానసింగుమహారాజు నా కుపదేశించెను. ఆతనివాక్యములు నిరర్థకము లై యున్నవి. ఈచిదానందుఁడు నాచిరమనోరథము నీడేర్చి హృదయమున కానందము కలిగించెను. కావున నీతఁడు దుర్మార్గుఁ డనుట న్యాయముకాదు. మఱియు మనపైఁ గత్తికట్టి పోరఁ దలచినయాసామంతరాజుల దునుమాడి శత్రుశేషము లేకుండఁ జేసికొనవలయు. ఈవిషయమున నీ వేమి యోజించితి" వని యడిగెను. ఆపలుకుల నాలించి కుమారసింగు "దేవా! వీరజనాగ్రగణ్యులు ధీవిశాలురు నగుమీ కావిషయమున నే నుపదేశింపవలసినది లేదు. కాని యీచిదానందునితో వచ్చినసాంబుఁడు క్రోధరసపూరితంబు లగు చూడ్కులతో దేవర నవలోకించుచుఁ గూర్చున్నవాఁడు. ఆకారణమున వీరు శత్రు

జను లై యుందురు గదా యనియు నీసంహరింపఁబడినబాలుఁ డుదయసింగై యుండునా యనియు సంశయించు చున్నాఁడ'' నని పలికెను. కుమారసింగు పలికినవచనముల విని వనవీరుఁడు చిదానందుఁ డట్టివాఁడు కాఁ డనియు నాభిల్లుఁడు జ్ఞానహీనుఁడు గావున తనసహజము లైనమాటుక్కుల నిగుడించె ననియుఁ జెప్పి రాజద్రోహుల సంహరింప నిశ్చయించుకొని కుమారసింగునకు సెల వొసంగి తాను లోనికిఁ బోయెను.

చిదానందుఁడు తనశిష్యులతోఁ గలిసి వనవీరునిదర్శనార్థ మై వచ్చుచున్నాఁ డనియు నాతఁడు తన్ను గూడ చూచి మాటలాడు ననియు విని నాఁటిమధ్యాహ్నము మాధవసేనుఁడు వారిరాక కెదురు సూచుచుండెను. ప్రభాకరసాంబు లుత్సాహవాక్యములఁ బలుకుచుఁ దనవెన్నంటి వచ్చుచుండఁ జిదానందుఁడు మెల్లమెల్లన మాధవసేనుని మందిరమును సమీపించెను. చిదానందుఁడు సమీపించునప్పటికి మాధవసేనుఁడు పీఠముపైఁ గూర్చుండి యేదియో యోజించుచుండెను. ఆసమయమునఁ జిదానందుఁడు ద్వారముకడ నిలిచి 'నారాయణ' యని పలికినపలుకులు చెవులఁ బడినతోడనె మాధవసేనుఁ డులికిపడి పీఠమునుండి లేచి చిదానందునకు జోహా రొనరించి సగౌరవముగ లోనికిఁ దోడ్కొనిపోయి యుచితాసనమునం గూర్చుండఁ బెట్టి వానియనుచరుల గౌరవించి కూర్చుండ నాజ్ఞాపించి చిదానందుని జూచి యిట్లనియె.

"మీదర్శనమువలనఁ గృతార్థుఁడ నయితిని. ఈశిష్యులయుదంతము నెఱింగించి నన్నానందింపఁ జేయవలయు."

చిదా—వత్సా! ప్రభాకరా! ఈమహామహుఁడే మీవారురాజ్యరమామతల్లి పసుబాధలఁ దొలగింపఁ గంకణము కట్టుకొని నిరంతరప్రయత్నముల విసువు జెందనిమహానుభావుఁడు మాధవసేనుఁడు. వీనికి నమస్కరించి ధన్యుఁడ వై కూర్చుండుము.

ప్రభా—స్వామీ! నమస్కారము. మీదర్శనమున నేను కృతార్థుఁడ నయితిని. నేఁడు నాకు మహానందము కలిగినది.

మాధ—వత్సా! నీకు జయ మగుఁ గాక! ఇంతకాలమునుండియు నిన్ను గాంచ లేనియీనిర్భాగ్యునకుఁ గేలు మోడ్చుట యుచితము కాదు. ఇప్పుడు నిన్ను గాంచినతోడనె నాకన్నులకఱవు తీరినది. నీస్పర్శసుఖమును గూడ నొసంగి నన్నానందింపఁ జేయుము. (అని ప్రభాకరుని గౌగిలించుకొని కన్నులనుండి యానందబాష్పముల రాల్చుచు నొకింతతడ వుండి విడిచిపుచ్చెను.)

చిదా—స్వామీ! మీహృదయస్థిత మైనయానందమును వెల్లడించుట కిది సమయము కాదు. ఈప్రభాకరునిదర్శనమున సుఖముగ దినములుపుచ్చుకాలము సంప్రాప్తించుఁ గాక! అంతదనుక వేచియుందురు గాక!

మాధ—అది నే నెఱిఁగియు నీతనిసందర్శనమునఁ బరవశుఁడ నై యానందమునఁ బట్టఁ జాలక యట్లు గావించితి.

చిదా—ఈసాంబుఁడు మాకు మొదటినుండియు జేదోడువాదోడు నై మెలంగుచుఁ బ్రాణరక్షణము గావించినధన్యుఁడు. ఈతని మేలు మన మెన్నఁటికి మఱవరాదు.

సాంబు—(లేచి) స్వామీ! నమస్కారము. అడవులఁబడి చరియించు మేము వీరికి మేలు చేసితి మనుట పరిహాసముగ నున్నయది. మా వెదురుబియ్యపుటాగిరములఁ గుడువఁ బెట్టి వీరి నింతకాలమునుండియు బాధించితి. అడవివాండ్ర మగుమాకుఁ గలభాగ్యంబు లయ్యవియే గావున క్షమింపవలయు.

మాధ—సాంబుఁడా! నీకు జయ మగుఁ గాక! మీవంశమువారు పూర్వము నుండియు రసపుత్రులకు బాసట లై శత్రుజనుల సంహరించి యనేకవిధములఁ దోడు పడుచున్నవారు. నేఁడు మీరును నీప్రభాకరుని సకలవిధముల సంరక్షించుచుండుట నెఱింగి సంతసించుచున్నాఁడ. మీవలననె యీమీవారురాజ్య ముద్ధరింపఁ బడవలయు.

సాంబు—మహామంత్రులు మీ రుండ మఱియొకరొ అంత యుందురా?

చిదా—ఇంతవఱకు నేకొఅంతయు లేకుండ నెఱవేర్చితిమి. మీఁద నేమి జరుగ నున్నదో యెవ్వఁ డెఱుంగు?

మాధ—ఇంక భయము లేదు. మీవారురాజ్యమునఁ గలరసపుత్రులు సమరమున కెదురు సూచుచున్నవారు. వారందఱు రణరంగమున గెలుపొందు టొండె జచ్చుటొండె యని నిశ్చయించుకొనియున్నారు.

చిదా—అజమీరురాజు నేఁటితో శత్రుపక్షమునఁ జేరఁ డను ధైర్యము కలిగినది. ఇంక రసపుత్రులకుఁ దప్పక జయము కలుగును.

మాధ—ఇంక చేరుట కవకాశము లేదు. ఆమహారాజుతో వానిబంధుమిత్రులు గూడ మనపక్షమునఁ బోరఁ గలరు. ఇంక శత్రుపక్షములోఁ జేరురసపుత్రుఁడు మీవారు రాజ్యమున లేఁడు. నేఁటితో మనకార్యములు సఫలము లైనవి. ఇంతకాలమునుండియుఁ జేసినప్రయత్నము లన్నియు నిర్విఘ్నము లై కొనసాగినవి. కాని నిష్కారణముగ నీసందర్భమున నజమీరురాజున కపకారము జరిగినది.

చిదా — అట్లు జరుగక తప్పదు. దానికి మన మేమి చేయఁగలము? ఆవిషయమై మనము విచారించుట తగదు. రాజధర్మము లిట్లు వర్తించుట సహజమే కదా!

మాధ — అవును. అది సహజమే. ముల్లును ముల్లుచేతనే బాపికొనుట మంచిది. ఇదియు నట్టిదయే.

అని మాధవసేనుఁడు పలుకుచుండఁగనే యొకసేవకుఁడు ప్రవేశించి దేవా! స్నానమునకుదకము నాయత్తపరచితి. కావున దేవర లోనికి విచ్చేయ వలయు నని పలికెను. ఆపలుకుల నాలించి మాధవసేనుఁడు చిదానందునితోఁ గొంతవడి ముచ్చటించి వారిని మువ్వురను వెంటఁ బెట్టుకొని లోనఁ బ్రవేశించెను. చిదానందప్రభాకర సాంబులతోఁ గలిసి మాధవసేనుఁడు స్నానమాచరించి భుజియించెను. నాఁటిమధ్యాహ్నము మాధవసేనుఁడు చిదానందునితో రాజకార్యముల గూర్చి ముచ్చటించుచు వనవీరుఁడు మహాధైర్యముతో మెలంగుచున్నను బిరికితనము వహించి యున్నవాఁ డనియు సంస్థానాధిపతులు వానిని సంహరింపఁ బ్రతినవట్టి గూఢముగ రాయబారులఁ బంపి సమరమునకు వలయుప్రయత్నములఁ గావించుచున్నవా రనియు మొత్తముమీఁద మేవాడరాజ్యమునఁ గలరసపుత్రు లందఱు వీరజనాళీయమై రణరంగమున నిలిచి శత్రుసేనల జక్కాడించి జయము గాంచుటకు సంసిద్ధులై యున్నవా రనియుఁ బలికి మహానందముతోఁ బొద్దు పుచ్చెను. నాఁటి రేయి చిదానందప్రభాకరసాంబులు మాధవసేనునియింట భుజియించి యాతనివలన గౌరవింపఁబడి ముందు గావింపవలసినప్రయత్నముల గూర్చి యోజించి తనమతమునకుఁ బయనమై పోయెను. మాధవసేనుఁడును ప్రభాకరుని సందర్శనమునఁ గలిగినమహానందముతో నాఁటి రేయి పన్నుండి నిద్రించెను. ప్రభాకరుఁడు మాధవసేనుఁడు చేసినగౌరవమునకు వానికి తమయెడఁ గలయనురాగమునకు నానందించుచు వనవీరుని మాటల స్మరియించుకొని కోపము దెచ్చుకొనుచు మేవాడరాజ్యమునఁ గలరసపుత్రుల మనోనిశ్చయమును మాధవసేనుఁడు తెలిసికొని వారిని బురికొల్పెద నని పలికినపలుకులఁ దలంచుకొని సంతసించుచుఁ గుమారసింగు రసపుత్రులయెడఁ గనబరచినయసూయ జ్ఞప్తికిఁ దెచ్చుకొని యాగ్రహించుచుఁ జిదానందునివెన్నంటి చనియెను.

# రెండవ ప్రకరణము

నేఁడు మొదలు మనపంచమునికుటుంబమునకు వృద్ధిదినములు ప్రారంభమయ్యెను. చక్రవర్తియుపకారమువలన ద్రవ్యము లభించినది కదా? ఆద్రవ్యముతో నాతఁడు పశువులను కొనెను. ఆపశువుల నడవులలో మేపి తనరెండువేలరూప్యములను కొలఁదికాలములో మిక్కిలిగ నభివృద్ధి జేసి స్వకాయకష్టమూలమున నాతడు శ్రీమంతుడయ్యెను. ఆతనికూఁతురు హేలావతి దినదినప్రవర్ధమాన యయి చిన్ననాఁడామెనుగూర్చి జననీజనకు లాడుకొనినపలుకు లెల్ల నన్వర్థము గావించెను. ఎచ్చట విన్నను ఆమెచక్కదనమునుగూర్చినముచ్చటలె. కాని యామె యంత్యజన్మ యగుటచే నామెను పరిణయమున జేపట్ట నిచ్ఛయించినవా రొక్కరును గావరారైరి. ఆమె యింకను అవివాహిత యయి యుండినది. హిందూయువతులకు వివాహానుబంధము నిర్బంధము కదా? అది లేనియువతి ఖిక్కిలిచిక్కులకు లోనగును. ఆమెగ్రామమునందలివారందఱును కూటికిని గుడ్డకును గూడ లేనియనదలు. వారితోడిసంబంధబాంధవ్య మనిన నామెమనస్సు నధఃపతనము నందుచుండెను. ఆగ్రామస్థులు వారి నెవ్వరి నైన పెండ్లియాడ నుత్సహించెం గాని యామె కదియందరానిపం డయ్యెను. ఆమెయవస్థ దుఃఖభాజనముగ నుండెను. తనదురవస్థనుగూర్చి లోలోన కుమిలి కుమిలి యేడ్వఁజొచ్చెను. ఆమెమనోవ్యథ తండ్రికిగూడ సంతాపజనకమయ్యెను. దాని నపనయింప నెన్నియో యత్నములు చేసెను. అతడీజన్మబంధము చిక్కిలిచిక్కులకు లోనయిన దనియు, ఆచిక్కులనుండి పూర్ణముగ విడివడ నెవ్వరికిని శక్యముకాదనియును దలంచెను. తిండి లేక మలమలమాడుట కొన్నాళ్లయ్యెను. దైవవశమున నాదుస్థితి తరలి నోరెడన్నము తినుదశ లభించినది. తోడివారలలో నుచ్చదశ కలిగినది. ఈయుచ్చదశ మఱియొక్కయనర్థము దెచ్చిపెట్టెను. ఆయనర్థ మిప్పుడిప్పుడె యంకురప్రాయముగ బయలువెడలినది. ఇది పుష్పించి ఫలప్రాప్తి నొందు సూచన లన్నియుఁ గనుపట్టుచుండెను. లేమియు విచారము ననునవి కారుమబ్బులు. ఐశ్వర్యము సూర్యరశ్మివంటిది. ఇది లేనిదినముల మనస్సున కెట్టి యశాంతి యుండునో, అది యున్ననాఁడు గూడ మనస్సున కట్టియశాంతియే యుండవచ్చు ననునది యాత్మని

కెప్పుడు కన్నులఁ గట్టిన ట్లుండెను. అభాగ్యదుర్దినములలో నేమాత్రి మెండపొడ సోకినను మనస్సునకు విశ్రాంతిగ నుండును. అది యెంతచప్పన నదృశ్యమయిన దానివిలువ యంతయధికముగఁ గనపడును. ఆతఁ డైశ్వర్యవంతుఁ డయినాఁడు. బహిష్కారము నందియున్న యాతనిసంఘమం దతని కుచ్ఛదశ లభించెను. అదియే యాతని కేకాకిత్వమును లభింపఁజేసెను. భగవత్సంతానమున కంతకును సహాయముగ నున్న పరిణయానుబంధమునకును దనబిడ్డకు నెడబాటును గలుగఁజేసినది యైశ్వర్యమే కదా! అన్యోన్యానురాగము లేనిపరిణయ మొకపరిణయమా! హిందువులకుఁ గలప్రధానస్వాతంత్ర్యమున కొక్కదాని కామె వెలియైనది. హేలావతికి సంతానము గలుగుమార్గమును వంశము నిలువఁబడుదారియును గనపడుటలేదు. ఆమెమనస్సు అసత్పథంబునఁ బోవునది కాదు. అభిజాత్యము మెండు. విహితంబయినమార్గంబు దక్క వేఱుమార్గ మామెకుఁ బనికిరాదు.

అనుపమానసౌందర్యరాశి యగుహేలావతిమనంబు హరింప నామెవర్ణమువా రనేకులు ప్రయత్నించిరి. ఆమెపై మనంబు దగిలి నిట్టూర్పులు నిగుడించినవార లనేకులు గలరు. వారందఱును బహుప్రియులు. వారిమార్గములు మానవసంఘమున కంతకును హేయములు. వివేకము వారికతి పూజ్యము. అట్టివారిసాంగత్యము నామె యభిలషించునా! ఆమెమనోభీష్టమునం దించుకంతయు ప్రాగల్భ్యము గానరాదయ్యెను. అందస్వాభావికమయిన దేమియును లేదు. తనజాతివారియం దన్నియును జెడుగుణములే కాని మంచిగుణ మొక్కటియును గనుపట్టుటలేదు. శైశవమునఁ దాను తక్కినవారికంటె నధికురాలయినది. వారిపొత్తున కొడంబడుట కామెమన స్సొప్పుటలేదు. వారి తిండి ఘాతుకమృగములు తినుకుళ్లుమాంసమును నెమ్మికలును. వారియిండ్లు దుర్గంధముల కాలవాలములు. గ్రద్దలును రాబందులును స్వతస్సిద్ధముగఁ జేరుట కనువైనప్రదేశములు.

హేలావతితండ్రి యల్లునకు వరదక్షిణ యివ్వనున్నచో నెంతైన నీయఁగలడు. ఆమె కభిజాత్యమే యుండిన నాతఁ డిచ్చుమొత్తమున కెంతటివాఁ డైన సాశించియుండును. కాని హిందువు లనువారిలో ఆసౌందర్యరాశిని, ఆసద్గుణసంజాతను, ఎంతటివానికైన శిరశికంపంబు సేయింపంజాలునవయోలావణ్యవిభ్రమంబుల వెలయుదానిని, మనసార వలచువాఁ డొక్కఁ డయినఁ గానరాఁడయ్యెను.

హేలావతివర్ణమువాఁ డొకఁడు నడియన్వనమున నున్నవాఁ డాసుందరిపై మనసు దగిలియుండెను. ఆమెయనురాగమునకుఁ బాత్రుఁడు కావలెనని యెన్నియోవిధముల

బ్రయత్నించెను. కాని యామె యాతనిఁ గన్నెత్తి యైనఁ జూడదయ్యె. ఆతఁడు తారసిల్లినవేళల సంకుచితం బగునామెయధరోష్ఠముం గాంచిన, నామెహృదయంబున నాతనియనురాగంబున కవకాశము లేదని ద్యోతకమగుచుండెను. వానిజాతివా రందఱిలో నతఁడు మిక్కిలినుందరుఁడు. ఉదారహృదయంబు గలవాఁడు. స్వతఃసిద్ధముగ సద్వర్తన యలవడినవాఁడు. ఇన్ని యున్నను ఆమె కాతనిపై మనను పోవలేదు. గౌతముని మన స్సామెసౌందర్యకైంకర్యమునుండి మరలిరాకుండెను. ఆమెకొఱకై మరణమైన నాశింప సంసిద్ధుఁడై యున్నవాఁడు. ఆమెహృదయమును బట్టి పీడించుచున్న యసూయాపిశాచము నెట్లైనఁ బోఁదోలవలె నని యాతఁ డెన్నియో ప్రయత్నములు చేసెను. ఆమె యిల్లు వెడలెనా, దారిలో నేదియో యొకసంకఁ బెట్టుకొని తారసిల్లి తనయనురాగసూచకం బగునుపహార మెద్దియో యొకటి సమర్పింపఁబోయెడివాఁడు. కాని యం దొకటియు నామె యంగీకరించుట లేదు. ఆమెనిరాకరణ మట్లుంచి యాతఁ డామెసాధుభావమును నిర్మలహృదయమును మాత్రమే చాటుచుండెను. ఒకనాఁ డాతఁడు తెగించి యామెతో సంభాషింపఁ బ్రయత్నించెను. అప్పుడు వారి కిరువురకును నీక్రిందిసంభాషణము జరిగెను.

గౌతముఁడు—హేలావతీ! నీవు న న్నేల యేవగించెదవు?

హేలావతి—గౌతమా! నిన్ను నే నేవగించుచున్నానా? అట్లని యెవ్వ రన్నారు? నీయందు నా కనురాగము లే దనిన నిన్ను నే నేవగించుచున్నా నని యర్థమా? మనయనురాగములు కేవలమును మనవశమున లే వనుమాట నీ వెఱుంగనిది కాదు.

గౌత—నాపై నీ కనురాగ మేల కలుగదు? నీ వాజన్మము నవివాహితవై యుండ బోవు గదా! నీజాతివానికన్న నెక్కువవానిని నీ వెట్లు వివాహమాడఁగలవు? అట్టివాఁడు నీ కెచ్చట లభ్యమగును?

హేలా—నేను పెండ్లాడవలె ననుమాట సత్యము. అందులకు నామనసు వచ్చిన పురుషుఁడు దొరకవలయు. అట్లు దొరకకుండిన నే నాజన్మమును కన్యకనుగానె యుండెదను. నాహృదయపీఠమున సామ్రాజ్యము సేయ నేరనివానితో నే ననుబంధమున కొడంబడఁజాలను.

గౌత—నీవు నీకుటుంబమును, పుట్టిపెరిగినజాతి నంతయు విసర్జించుచుంటివి. ఇంక నీ కట్టివాఁడు కొండమీఁదినుండి దిగివచ్చునా?

హేలా — గౌతమా! నిజము చెప్పెదను వినుము. జాతియు మతమును గలవాఁడు నాకు దొరకఁడేని నేను పెండ్లియే యాడఁ దలంచుకొనలేదు.

గౌత — అట్లయిన నీపంచములకు జాతియు మతమును లేనే లే దనియా నీయభిప్రాయము!

హేలా — నాయొక్కతెయభిప్రాయమే కాదు. అందఱియభిప్రాయముగూడ నట్టిదే.

గౌత — మన మమ్మవార్లను పూజించుట లేదా? గ్రామదేవతలగుళ్ళు మనకొఱకు గాదా కట్టినది?

హేలా — ఈగ్రామదేవతల మన మెంతవఱకు సమీపింపనచ్చునో నీ వెఱుంగనిది కాదు. మీపనియెల్ల తలలు దరుగుటయే కాని యాపైన మీరు దానిని ముట్టుకొనుట కైన నధికారులు గారు. ఇంక మన కిల్లు లేదు. మనమత మిది యని చెప్పుకొనుట కైన లేదు.

గౌత — మతము లే కేమి? మనది హిందూమతము కాదా!

హేలా — హిందువులు చాతుర్వర్ణములలోఁ జేరినవారే కాని తక్కినవారు గారఁట.

గౌత — అట్లయిన మన మేవర్ణమునఁ జేరుదుము?

హేలా — ఎవ్వరును జేరనివర్ణ మేదయిన నున్నచో, నావర్ణము మనది.

గౌత — నా కీకొఱఁత యంతయు నెందులకు గాని, యెండమావుల నమ్మి చెరువు గట్టునను గండికొట్టువా రుందురా? ఎప్పుడో పుట్టిపెరుగనివానినొక్కని బెండ్లాడెద నని భీష్మించుకొని, నీకొఱకై యర్థమును బ్రాణమును ధారపోయుచున్నవానిని, నిన్నే దేవతగ నమ్మి యారాధన సేయువానిని, నీపాదరజస్సు శిరస్సునం దుంచుకొనువానిని, బరిత్యజింతువా? బ్రాహ్మణుఁడయి పుట్టినంతమాత్రాన నట్టివానిని బెండ్లియాడుదువా?

హేలా — అట్టిపని యెప్పటికిని జరుగదు. నాహృదయమును వశము చేసికొనని వానిని నే నెట్లును జేపట్టనేరను. అట్టివారిమాట యెట్లున్నను బంచమజాతి కిప్పుడను బంధించియుండు హైన్యమును దైన్యమును బట్టి చూడ, నాహృదయ మట్టిజాతియందు బుట్టినవానిపైఁ బోకున్నది.

గౌత — అట్లయినఁ బంచమునియం దెవ్వనియం దైన నీకు మనస్సు తగిలినను, వానిని బరిణయమాడక విసర్జింతువా?

హేల — నేను కామించినవాని నెప్పటికిని విసర్జింపఁజాలను కాని యట్టివానిని గామించుటకు నాహృదయము వానిపైఁ బోవునప్పుడు గదా! నీజాతివానియం దెవ్వని యందైన నా కనురాగ ముదయించెనేని, నీవం దగ్రగణ్యుఁడవు. అందు సందియము లేదు. కాని పంచముఁడను పేరు చెప్పినంతమాత్రమున నా రక్తము పేరుకొనిపోవుచున్నది. ఈయసహ్య మెప్పుడు పయిఁ బడినదో కాని, దీనిని జయింప నాతరము గాకున్నది. మనము బహిష్కృతులము. సాంఘికమర్యాదలనుబట్టి నడచుకొనవలసినమాదిరి నడచుకొనుచు గౌరవ మగుసంఘమునఁ జేరినకుటుంబమువారు నడచుకొనునట్లు నడచుకొందము.

గౌత — అక్కటా! లేనిపోనిదురవస్థను దెచ్చి పైఁ బెట్టుకొనుచున్నావు. అది నిన్నొక్కతెనె గాక నీతోఁ గూడి ముందుముందు సుఖ మనుభవింపఁగలవాని మఱియొక్కనిం గూడ నీదురవస్థకు పాలుచేయుచున్నావు. మనయుభయులభవిష్యత్తును కూడ నొక్కమాదిరిగనే యున్నట్టు గన్పట్టుచున్నది. ఇంక నాయాశ నిరాశ చేసికొనవలసినదేనా?

హేల — నీకు నేను భార్యను గాఁజాల నని యెఱుఁగుదును. అట్లు లెఱిఁగియు నీ కాశలఁ గల్పింపఁజూచుట కాపట్యము దక్క మఱియొకటి కాదు. మనపూర్వకర్మము మన కట్టిప్రతిబంధకమును దెచ్చిపెట్టినది.

గౌత — అది కర్మము గాదు. స్త్రీజాతి కుండుప్రాగల్భ్యము.

హేల — నీ వేమయిన ననుకొమ్ము. ప్రతిబంధకముమాట తథ్యము. అది తొలఁగిపోవుమార్గము లేదు. గౌతమా! నన్ను నాదురవస్థలకు పాలుజేసి యోగ్యురాలి నొకతెను బరిగ్రహింపుము.

అని కొంతసేపు మచ్చికచే ముచ్చటించి యిరువురుం దమతమమార్గములఁ బోయిరి.

# మూడవ ప్రకరణము.

హేలావతిజననీజనకులు తమపుత్రిక యవివాహితముగ నుండుటచే గాంచి మిగుల నస్వస్థతను జెందియుండిరి. ఆమె కిప్పుడు పెండ్లియీడు మించినది. ఆమె వారి కేకపుత్రిక. వారిమనఃకారముల కెల్ల మూలస్థానము. తండ్రి కామె నగ్రవర్ణములోనివా రెవ్వరయినను బెండ్లాడిన బాగుండు నని యున్నది. ఒకవేళ నట్టివాడెవ్వడును దొరకడేని తనజాతిలోనివానికైన నామెను బెండ్లిసేయుట కిష్టపడును. ఆతనిజాతివారందఱును దీనులు. ఉపపత్తిశూన్యులు. కాని యాతనియొద్ద ధనము మూల్గుచున్నది. తానే యల్లుని నెట్లయిన నున్నతస్థితికి గొనివచ్చి యుద్ధరింపగల నని వానినమ్మకము. స్త్రీలకు వివాహానుబంధము నిర్బంధముగ విధింపబడినది. అది లేకుండుట చాల ననర్థములకు మూలము. అననుభూతము లగుసుఖములకు బాల్యచాపల్యము చోటిచ్చుచుండును. పురుషులనైర్మల్యమునకన్న స్త్రీలనైర్మల్యము హిందువులయం దెక్కుడుగ బాటింపబడియె. స్త్రీలపారిశుద్ధ్యముమూలముననే సంతానమునకు సద్వంశసంభవత్వము సిద్ధించును. వర్ణవిభజన చేసి తద్విభజనమునుబట్టి వృత్తులను గల్పించినప్పుడు, అందు సాంకర్యము రాకుండునట్లు కట్టుబాట్లుంచుట యుక్తమే యగును. అందుమూలమున స్త్రీలకు గట్టుబాట్లెక్కువ కలిగె. వారివివాహానుబంధ మెడనుయిన ననుశ్రితాచారపరులకు మనోవ్యథ సహజము. హేలావతితండ్రి యగ్రవర్ణములోనివాడు గాకుండినను, స్వభావముచేత బుద్ధిమంతుడు. ఆచారముల నుల్లంఘించి చనువాడు గాడు. కాని యెట్టులయిన దనకు గౌరవప్రపత్తులు గలుగవలె నను నాశ లేనివాడును గాడు. కాని పూర్వమునుండియు నున్నకట్టుబాట్లు త్రెంచివేయగలసమర్థత యాతనికడ లేదు. తన తండ్రివృత్తి యెట్టిదైనను హేలావతి మాత్రము కృతనిశ్చయయైనది. ఏయపనిందలు వచ్చినను రానిమ్మన్నది. అమ్మలక్కలందఱును "తనజాతివాని నెవ్వని నైన బెండ్లిచేసికొనిన యీపగలాడి యపరిశుద్ధురా లగునట. ఏమనవగలె? ఈమెకు కొండమీదికోతి దిగివచ్చు గాబోలు" అని యాడికలకు బడిరి.

హేలావతియనురాగము నాశించినగౌతముడు స్నేహపాత్రుడు. కాని వాని స్థితి మాత్ర మంతమంచిస్థితి గాదు. ఉదరపోషణమునకై యతినీచకర్మములు చేసి తన

మార్జింపవలసినవాఁడయ్యెను. అతనియనుదినకృత్యములు దగ్గరయూరికిఁ బోయి వీధు లూడ్చుట, హీనజాతిహిందువులయిండ్ల నలుకులకు పేడ పోగుచేయుట, శవసంస్కారమునకై కాష్ఠముల నాయత్తము చేయుట, మున్నగుహేయకృత్యములు. ఆతనియనుదిన వ్యాపారములే మనోహారిణి యగునాయువతిహృదయము నాతనినుండి మరలించెను. వ్యాపార మెట్టిదైనను వృత్తి యాతనిది సద్వృత్తి యగుటచే, హేలావతి యాతనిని సమ్ముఖంబునకుఁ జేర్చి సంభాషించుచుండెను. కాని యాతని సందర్శించినపుడెల్ల నాతఁడు చేయుచుండుదినకృత్యములు తలంపునకు రాకమానునా! అవి మనస్సునఁ బారునప్పటికి, నాతనిపై నసహ్యత గలుగకమానెడిది కాదు. ఆమెమనోవికారముల నెంచి చూచికొనిన నామెకే లజ్జాకరముగ నుండుచుండెను. కాని వానిని నిర్జింపలేకపోయెను. ఆమె తనయెడఁ జూపుచుండునిరాదరణఁ గాంచిన గౌతమునకుఁ గన్నుల నశ్రుకణము లురలుచుండెను.

హేలతల్లికి నాతనిఁ జూచిన నెంతయు జాలి యగుచుండెడిది. పిల్ల కాతనియందసహ్యతయే లేకుండిన, నామె యాతనిసంబంధమున కొడంబడియే యుండును. కాని వారిసమాగమముఁ గాంచినప్పుడెల్ల కూఁతును మెత్తమెత్తగఁ జీవాట్లు వేయకుండెడిది గాదు. ఒకనాఁ డీవిషయమున వారి కిరువురకును నీక్రిందిసంభాషణ నడచెను.

తల్లి — హేలా! ఏల గౌతమునెడ నీ కంతయేవగింపు? ఆతనికి నీయం దెంతయో మక్కువ యున్నది. స్త్రీ పురుషుని లోఁబరచుకొనుట కంతకన్న మఱియేమి కావలయు?

హేల — తల్లీ! అట్లు కాదు. మనమనోవికారములఁ బోవుమార్గముల మన మేర్పఱుపఁజాలము. అవి వానికిఁ దోఁచిన తెన్నునఁ బోవుచుండును. మనము వానిని మరలింపఁ బ్రియత్నింపవచ్చును. వశపఱుచుకొనవచ్చును. కాని వానిని దమసహజమార్గమునుండి మాత్రము దప్పింపజాలము. అవి మనయిష్టములనుబట్టి వర్తించునవి కావు. నేను గౌతముని వరింపఁజాలను. గౌతము నన నేల? పంచము నెవ్వనిఁ గాని యీ విషయమునఁ గన్నెత్తి కనఁజాల. ఈప్రపంచమున నా కేమియు సుఖము లేదని నే నెఱుంగుదును. కేవలము వివాహమాడకుండుటయు, మనసునకు నచ్చనివాని బెండ్లాడుటయు రెండును నవర్థములే. మనస్సున కీషత్తయినను సుఖ మొసంగఁ జాలనిపరిణయానుబంధమునకన్న అవివాహితత్వమే మేలుగాఁ దలంచెదను.

తల్లి — నీవు జన్మతః లభించినస్థితి నతిక్రమించి యుందరానిస్థితి కేలయాశించెదవు?

హేల — ఈస్థితి కేవలహేయభాజనమని యందఱు నంగీకరించినదియే. కావున నింత హైన్యస్థితియందు బుట్టినమనుజు లెవ్వరును బ్రపంచమున లేరు. సాంఘికపద్ధతి పాతకముచేఁ గల్గినయీకళంక మాజన్మాంతము నుండవలసినదేనా? నన్నుఁ జుట్టిముట్టి యున్న యీసాంఘిక హైన్యమునుండి యెట్లులయిన బయలుగాంచఁ బ్రయత్నించెద. పురాకృతము నా కెట్టియో యొకగతి యమర్చియే యుంచినది. అది నే నెఱుఁగుదును. దురదృష్టవశమున నా కుదారము లగుమనోవికారములు కొన్ని పుట్టుకతోడనే యంకురించినవి. మనుష్యజన్మ కత్యుత్కృష్టస్వాతంత్ర్య సిద్ధమయినదియే. నే నీదుస్స్థితినుండి నామనోదార్ఢ్యమువలన బయటఁ బడఁగల ననుగట్టినమ్మక మొక్కటి నన్నుఁ బట్టి పీడించుచున్నది.

తల్లి — బిడ్డా! యిట్టియుద్దేశములఁ బ్రోత్సహించుట చెఱుగులకు మూలము. అందుమూలమున నే నీహృదయము కంటకసమాకీర్ణమయి వానిచే బాధపడుచున్నది.

హేల — కంటకములు గలపూలు గూడ కొన్ని యున్నవి. మొగలిపువ్వు నాకు లభించినను దానితో తుష్టిఁ జెందెదను.

తల్లి — తల్లీ! పువ్వును కాయయును లేకుండఁగ నూడలు దిగి నీమనస్సును యాతనకు వశము జేయు పెద్దపెద్దపువ్వుల నాశించుటకన్న నిశ్చయమగుపువ్వు నొక్కదానిని సమకూర్చుమొలక కాలవాలము చేయుట శ్రేయోదాయకము గాదా!

హేల — దుఃఖసంపూరితము లగుస్థలమునుండి బయలుగాంచినవెనుకఁ గలిగెడి యానందము మేరలేనిది. తన్మాధుర్యమునకు విలువ లేదు. కష్టములవలనఁ గలుగు దుఃఖములకు వన్నె హెచ్చు. నే నీమనోవ్యథకుఁ బాలగుచుండుట నిరుపమానం బగు సుఖము ననుభవించుకొఱకే యని నా కొకపిచ్చినమ్మకము గలదు.

ఇట్లు తల్లి తనబిడ్డనిశ్చితమునుండి యెట్లయిన మరలింపఁ బ్రయత్నించెను. కాని యీసంభాషణమువలనఁ దల్లికిఁ గలిగినయాశాభంగము మునుపటిదుఃఖము నినుమడించెను. తనబిడ్డకడుపున వంశాంకుర మింత బయలుదేరకపోవు ననియుఁ, దన్మూలమున పుట్టుగతులు లేకపోవు ననియును, నలుగురిలో హేయం బగుబ్రతుకు బ్రతుకవలసివచ్చు ననియు, నామెకు భయము పట్టినది. తండ్రికిని యిట్టిదుఃఖమే తలమున్క లగుచున్నది. కాని తన కల్లారుముద్దుగఁ బెరుగుచున్నబిడ్డ కెదురు చెప్పుటకు మనసొప్పక యూరకుండెను. ఆమెసంకల్పము లందలియౌదార్య మాతనికి బోధపడి యభిమానము కలిగెను. కాని దానిని నెఱవేర్ప కడంకకొనియెను. తాను ధనికుఁడు. తనబిడ్డ సంసారసంగపరిత్యాగమునకుఁ బూనుకొనలేదు. అట్టిస్థితిలో నామె తనయంతరాత్మ చెప్పుచేతలఁ బోనిచ్చినందువలనఁ గలుగుప్రత్యవాయ మేమియు నాతని కగపడలేదు. హేలమనసును మరలింప సమర్థు లేరును లేరైరి.

అని యనేకప్రకారంబులఁ బ్రద్యుమ్నుండు మనస్సంకల్పసామర్థ్యంబున నామాని నీమణిమధురాకారంబు మఱపు రాక వేదించుచుండుటం జేసి మనశ్శాంతికై వనవిహారంబు నకుం జనఁ దనమాడ్కికి వన మంతయుఁ బ్రభావతీయాకారంబుగఁ గానుపింప మనో వికారవిభ్రమముచే భ్రాంతుండై "హంసి నిర్హేతుకకృపారసంబునఁ దనకుఁ దా నరు దెంచి హితవాక్యములు వచియింప గంభీరంబున నంతరంగం బెఱుంగఁబడ నీయక మాటు పరచిననిర్దాక్షిణ్యున కట్టిసుందరాంగిపొం దెన్నటి కైన లభించునా?" యని తన్ను దానె దూఱుకొనుచు "నాలేమ నాకు సంప్రాప్తం బౌసమాచారము నటుండ నిచ్చి హంసిని జూడఁ గలభాగ్యంబు గలుగునేని నాయదృష్టం బింతంత యని వర్ణింపఁ జాల. ఏవిధం బున నాజాలపాదంబును జూడఁ గలుగుదు? సునాసీరుసమాచారంబు గోవిందున కెఱిగించు నెపంబున నేతెంచి ప్రభావతీక్షేమసమాచారం బించుక యెఱింగించి యాహంసి నాకు శ్రవణానందము గావింప కుండునా? ఆకర్ణనంబునసె నామనంబు మితిమీరినవిరహంబుచేఁ గరంబు కుందుచున్నదియె ప్రత్యక్షం బగుచిత్రఫలకంబు నపేక్షాపూర్వకంబుగ నుప లక్షించినాజవరాలిమనం బెంత వేదనాభరంబున వెతలం బొందుచున్నదియొ యెఱుంగఁ జాల. ఆ మెఱుంగుబోడికడకు మరాళం బరిగి తాను నాతోడ మాటలాడుటయు వే వభావంబుఁ జూపుటయుఁ దెలుప నాలేమ యాస లేమిం జేసి గాసి నొంది యెట్టికార్యంబు నకు సాహసించునో కదా! ఏమి చేయుదు? విహంగము దివస్పతిపంపున మరల నిచ్చటి కరుదెంచు టెన్నఁడు? దానిచే నాయభిప్రాయం బాకలువకంటికి వాక్రువ్వఁ బంచు టెన్నఁడు? అంతదనుక నాప్రాణంబులు నిలుచుట దుస్తరంబు కాన నాసమాచారంబు తత్క్షణంబ యంచగరితకుఁ బత్రిక రచియించి యాహరిణాక్షికడ వివరింపఁ బంపుదుఁ గాక" యని నిశ్చయించి యటనుండి కదలిచని శుచిముఖి పేర నొక్కపత్రిక లిఖియించి యేరికేఁ బరిపుటకును దోచక డోలాయమానమానసుం డై యిట్లఘంబునఁ దనలోఁ దాను విత ర్కింపఁ దొడంగె.

"ఈలేఖ నచటి కేరీతిన నంపఁగలను? ఎవ్వరిని బ్రార్థింతును? అచటికి బోఁగలవా రెవ్వరు? ఆపురం బీహంసిచేఁ జెప్పఁబడుట తప్ప నెవ్వఁడు నెవ్వరిచే నుడువంబడకపోవు టచే నాపురం బెవ్వ రెఱుంగుదు రని నిశ్చయింపఁ గలను? నాప్రయాసం బంతయు నిష్ఫలంబె. ఐనను బ్రయత్నించి చూచెదఁ గాక" యని యుపవనంబున కరిగి విరహానల తప్తమానసుం డై యుక్తాయుక్తవివేచనం బడుగంటుటం జేసి చేల రై యాపురం బా

ఆనురునియనుజ్ఞ లేనిదియె చోర నకార్యం బని వచించినయంచగరితవచనం బైన మౌనంబునే సెంచక వనంబునం గలకీరశారికావారంబులం జీరి వజ్రపురంబున కరిగెదరే యంచు బహువిధంబులం బలవించుచు నిలిచి మాటలాడం బ్రార్థించుచు వనంబునం గలయం దిరుగునవసరంబున నొకకీరం బభ్రపదంబునం జనుచు నాతనిదీనాలాపంబుల నాలించి కరుణారసంబు మనమున మూర్తీభవింప గమనవేగం బుడిగి జాలిచే నాతని కిట్టు లనియె. "నేను వజ్రపురికిం బోవుచున్నదాన. నాచే నయ్యెడుకార్యం బెయ్యదియొ యయ్యది సంగ్రహంబుగ వివరించితి లేని యాకార్యంబు నాసామర్థ్యంబున నిర్వహింపంజాలిన దైన నెఱవేర్చెద" ననిన నాయదువంశసంభవుండు "కీరమా! వజ్రపురంబున శుచిముఖి యనునొక రాజహంసి కలదు. నీ వానెల వెఱింగి యీలేఖ నందం జేసి నన్నానందమగ్నునిగం జేయవలయు" ననిన నాచిలుక వల్లె యని పల్కె "నే నిచ్చట క్షణకాలం బైనను దడయుట కవకాశంబు లేదు. తక్షణంబ నాపక్షంబులనడుమ నాపత్రంబు నితరులకంటం బడ కుండ నిమిడి యుండునట్లు కట్టి యతిరయంబునం బంపు" మని యాతని సమీపించిన నాతండును బక్షివచనప్రకారంబుగం బ్రవర్తించుటం జేసి కీర మతిశీఘ్రంబున నాపురంబునుగూర్చి చనియె.

ద్వారకానగరంబునుండి శుచిముఖి తనపరివారంబుతోడ వజ్రపురంబున కరిగినదాదిగ దానవాంతఃపురసరోవరంబుల విహరించుచుం దనగమనంపుకలిమిచే రాణివాసంపుం బడంతుల కానందంబును గలుగం జేయుచు నించుక పరిచితి యలవడినయనంతరం బేవిధమున నారాక్షసరాజతనూజతోడ సఖ్యంబుం జేయం జాలుదునా యని యంతరంగంబునం జింతించుచు వేచి యుండ, నొక్కనాం డాసతీలలామ రాగవల్లరి యనుచెలికత్తియం గూడి మనోతాపంబును దీర్చుకొనుటకై తోంటక్రీడాసరోవరపరిసరంబుల విహరింప నరుదెంచి యచ్చోటం గలతరుగుల్మలతాదులయందంబును గీరశారికాపరభృతంబులసౌందర్యంబును జూచి పరవశత నొంది వెతలం బడుచుం దనచెలికత్తెను జూచి "సకియా! ఉల్లాసంబుగం బొద్దు పుచ్చుట కీవనవిహారంబున కరుదెంచితిని గాని యీయుపాయంబు నాపట్ల నపాయంబుగం దోచుచున్నది. ఈతరుణంబున నాజీవితేశ్వరురూపంబు జూచినం గాని నామనంబు కుదుటం బడదు. చూచి యైనను దనివి తీర్చుకొనియెద. భావి ప్రయోజనంబు నెఱింగినవా రెవ్వా" రని పలుకుచుం దత్ఫలకమ్మను దెమ్మని చెప్పి తెప్పించి యదుకుమారునిసుందరవదనసందర్శనముచేం బులకాంకితదేహయు, నిమీలితనయ

నారవిందయయై కొంతతడ వనేకభావంబు లావిర్భవిల్లఁ జూచి చూచి సంతోషాంబుధి నోలలాడి మనంబునకుఁ దృప్తి లేకుండుటచేఁ బలుమాఱుఁ జూచి మురియుచుఁ గనుఁగవ నరమోడ్చి సాక్షి "యిట్టిసుందరాకారుం డెందైన నుండునే నేని యాతండు నన్ను జేకొన వివ్యాకొనిన నే నెంతయు ధన్యురాల ననుటకు సందియంబు లేదు. ఇట్టిసుందరుని వరునిగఁ బడసి సుఖియించు నారీరత్నంబు జన్మము జన్మంబు కాని యితరులజన్మ మొకజన్మమా? అది తటస్థింపదేని నాజన్మ మేల కాల్పనా! అతం డేకపత్నీవ్రతుం డై వివాహితుం డైనయెడ నాగతి యేమియో? కూపమో విషమో త్రాడో నిశ్చయింపఁజాల. నిజంబు తెలియుదనుక నేమియు నిశ్చయించుటకును వీలు లేదు. దైవము శరణ్యుం బగుఁ గాక! దాక్షాయణి యట్టివాఁ డైన నేల వ్రాసి నీ పిరిచుఁ డగు నని చూపు? ఇది యంతయుఁ జిత్రంబుగఁ గానుపించుచున్నది. ఇంతకు నాప్రాప్తఫల మే తీరున నున్నదో తెలియఁజాల." నని నిట్టూర్పు విడచి మనోవేదనపాలగుచుఁ దన చెలితోడ నీవిధంబున వచియింప నుపక్రమించెను. "చెలీ! భవానికి నేను సపర్యలు సలుపునవసరంబున నెట్టిలోపంబు జేసితినో దానికై యామె నాకీ మనోవేదన గలిగింప నోపు. లోకంబున నిట్టివిలాసవంతుండు గలఁ డని ఫలకంబున రచియించి యొసంగి నన్నలమటపాలు చేయుట కరుణాంతరంగిత యగు శంకరురాణికి విహితం బె?" యని వచించునవసరంబున నాపలుకుల నాలించుచుఁ బ్రాంతంబుననె విహరించుచున్న శుచిముఖి యాకాంతాతిలకంబుతోడఁ జెలిమికలిమి యలవడఁ జేసికొనుట కిదియె యదను నని మనంబున నూహించి యుపాయాన్వేషణంబు గావించుచు నాలేమయెదుట మందగమనంబున నిటునటు నడయాడుచు ప్రభావతిహస్తగతం బగు చిత్తరువు దిలకించుచు నొయ్యారంబు గులుకునడకలతోఁ జెంత నుండి ముందునకుం జనుచు నోరగ మోర వంచి చూపును ఫలకముపైఁ బరపుచు సంచరించుచుండ నాయంచగరితం గాంచి ప్రభావతి తన ప్రాణసఖి కిట్లనియె. "ఇంగితం బెఱుంగనియీపులుంగు తానే మెఱుఁగుదు నని యీఫలకంబుపై దృష్టి నిగుడించుచున్నది?" యని వచియింప, నావేడియకు నాపులుఁగుపడంతి మృదుమధురవాక్యంబుల నిట్లనియె. "ఓపడంతీ! మాబోటితిర్యగ్జంతువుల కేమియు దెలియదనిమాట సత్యంబె యైన నీహస్తంబున నెలకొనినచిత్తరువును నత్యాశ్చర్యంబునఁ జూచుటకు కొండొకకారణంబు గలదు వినుము. మున్నొక్కప్రదేశంబున నొక్కపురుషాకారంబును గనుఁగొని యుంటచే నిశ్చయంబుగ నాపురుషునియాకారం బిందు రచియింపఁబడినదియో లేక తత్సమానరూపంబు గలవేఱొక్కమానవునియాకారం బిందు లిఖి

యుంపఁబడినదియో యని నావీక్షణంబును దానిపైఁ బఱపఁ గారణంబు గలిగె" ననిన నాలించి సంతోషాద్భుతసందేహంబులు మనంబున ముల్లడిఁ గొన, ప్రభావతి పులుగు నుప లక్షించి "యేమేమి!! మఱియొక్కసారి పచియింపుము. ఆమహానుభావునియాకారంబు నకును బటంబునం గనఁబడుచున్నరూపంబునకును నేమేని భేదంబు కలదో లేదో చెంత కరుదెంచి పరికింపుము. సరసవాక్యసందర్భసామర్థ్యంబు గలిగిననీవు మహానుభావురాల వని నామనంబునఁ బొడగట్టుచున్నది. అట్టినీవు మామనంబులఁ గనిపెట్టఁజాల కుందువా? హంసీ! చెంత కరుదేర భయం బేల" యనిన నాపులుంగు ప్రభావతిని విలోకించి "యేను మీవంటివారిచెంగట కరుదెంచుటకు భీతిల్లుదానఁ గాను. మీచే నాకు భయంబును లేదు. కాని యిరువురుచెలికత్తియలు మంతనంబున నేకాంతం బాడుకొనుప్రదేశంబునకుఁ బిలువ కుండ వచ్చుటకు నే నంత వెఱ్ఱిదానను గా" ననిన ప్రభావతి నివ్వెఱ గంది తానును రాగ వల్లరియు మొగమొగంబులు చూచికొని నగుచు నవ్వాక్యంబులు వీనులకు విం దొనర్చ యమందానందంబును డెందంబునఁ జిందులు ద్రొక్కుచు నుందరంబుగఁ గానుపించు టచే సంభవించినయాశ్చర్యంబున మగ్నలై యాయండజయానవాక్యానులాపంబునం గలకిక్కుటం బగుబుగ్గులు ముద్దు లొనఁగూర్చుచుండ, రాగవల్లరి "యీవిశేషం బశేషం శృంగారవతులయందును విని కని యెఱుంగము. భూషణం బైనదీని భాషణంబు లెంత గంభీరంబులో విలోకించితే" యంచు ప్రభావతితోఁ బలుకుచు నాయంచపై మించినదయ నించి కాంచి "యోపులుగులపలంతీ! నీపలుకులు నిశ్చ యంబుగ మెచ్చఁ దగియున్నవి. మక్కువచే మిక్కిలి యక్కఱపడి చక్కఁగ వేడ కున్న ముద్దియలిద్దఱు ముచ్చటించుచోటునకుఁ దెలివితేటలు గలబోటు లేటికి బోయెదరు? ఇది యట్లు కాదు. మే మిరువుర మొకసంశయంబు దీర్చుకొనుటకై ని న్నింతగఁ బ్రార్థించుచున్నవారము. నీ వింతకు మున్ను విలోకించితి నన్న చెలువునియొప్పును యీచిత్తరువున వ్రాయఁబడినచొప్పును నొక్కటి యగునో కాదో యిచ్చెంత కరుదెంచి విలోకించి నిశ్చయించి చెప్పుము. ఇప్పు డిప్పపడుచు నేను నిట్టిసుందరుండు కలఁడు లే డనువివాదంబునఁ బన్నిదంబు బన్నియున్నవార మనుటయు, నాయంచ యిట్లనియె.

చాణక్యు లిరువురు గలరు. "యథాహ వృద్ధచాణక్యః" అని కొన్నివ్యాఖ్యానముల నగపడుచున్నది. షట్సహస్రగ్రంథపరిమితి గల కౌటిలీయార్థశాస్త్రము మౌర్యవంశ్య మంత్రి యగుచాణక్యుఁడు రచించె నని విష్ణుపురాణాదిబహుగ్రంథములలో సూచింపఁ బడియె. చాణక్యసూత్రము లనులఘుగ్రంథ మొకటి యించుమించుగా నేనూఱుసూత్రములు గలది నాకుఁ జూడఁ దటస్థించెను. అది బహుశః యపరచాణక్యకృతమై యుండును. భాసునిప్రతిజ్ఞాయౌగంధరాయణములోనిశ్లోకము చంద్రగుప్తరాజ్యకారకుఁ డగువృద్ధచాణక్యునికౌటిలీయముననే దశమాధికరణమునఁ దృతీయాధ్యాయమున నుదాహరింపఁబడియె. చాణక్యునకుఁ బూర్వమే బృహస్పతియు భృగువు నర్థశాస్త్రముల రచించిరి. తన్మతముల నచ్చటచ్చటఁ జాణక్యుఁ డెత్తి చూపి తద్భిన్న మగుస్వాభిప్రాయమును సూచించుచుండును. ఈపద్ధతినే కామసూత్రకర్త యగువాత్స్యాయనుఁడు నవలంబించె. పైఁజెప్పినవారిలో నొకఁ డగుబృహస్పతి రచించినయర్థశాస్త్రము చూడ లభించియున్నది. అది రాజనీతికి లఘుగ్రంథమై సాధారణాంశముల నుపదేశించుచున్నది. కౌటిలీయమువలెఁ బ్రౌఢమైనది కాదు. ఈబార్హస్పత్యార్థశాస్త్రమున నొక్కచో "లౌకాయతిక మేవ శాస్త్ర మర్థసాధనకాలే, కాపాలిక మేవ కామసాధనే, ఆర్హతం ధర్మే...కాపాలికార్హతబౌద్ధాశ్చ" యనుసూత్రములు గలవు. కావున బృహస్పతి యర్హద్బుద్ధులకుఁ దరువాతివాఁడై చాణక్యునకుఁ బూర్వుఁ డగుట నిస్సంశయము. లోకాయతి నాస్తికధర్మోపదేష్టయై కేవల మిహసుఖములకు మూల మగునర్థమునే ప్రతిపాదించెను. లౌకాయతికకాపాలకార్హతమతములుగూడఁ జాణక్యునకంటెఁ బూర్వము లని వ్యక్తమగుచున్నవి. భాసుఁడు ప్రతిమానాటకమునఁ బంచమాంకమున రావణవాక్యముగా, "భోః కాశ్యపగోత్రోఽస్మి, సాంగోపాంగం వేద మధీయే, మానవీయం ధర్మశాస్త్రం, మాహేశ్వరం యోగశాస్త్రం, బార్హస్పత్య మర్థశాస్త్రం, మేధాతిథే ర్న్యాయశాస్త్రం ప్రాచేతసం శ్రాద్ధకల్పంచ" అని బార్హస్పత్యార్థశాస్త్రమును జెప్పెను. వీనిలో మాహేశ్వరం యోగశాస్త్ర మనునది శివసంహిత యనుహఠరాజయోగగ్రంథ మేమో! అర్థశాస్త్ర మనునది రాజనీతికి సామాన్యవాచకము. మానవీయధర్మశాస్త్రమునకు మేధాతిథి యనునొకఁడు వ్యాఖ్యానముఁ గూర్చెను. అతఁడు చాల నిటీవలివాఁడు కావున న్యాయశాస్త్రము విరచించినమేధాతిథి వేఱొకఁడు ప్రాచీనుఁడై

యుండును. న్యాయశాస్త్ర మనఁ దర్కశాస్త్రము కావున మానవీయస్మృతివ్యాఖ్యానము భాసునిచే న్యాయశాస్త్ర మని చెప్పఁబడియుండదు. మేధాతిథి రచించినతర్కగ్రంథ మే మయ్యెనో!

ఈవిషయముల నన్నిటి దీర్ఘముగాఁ బరికించి చూడఁగా భాసుఁడు భామహ చాణక్యులకుఁ బూర్వుఁడై లోకాయతిబృహస్పతుల కర్వాచీనుఁ డని యేర్పడుచున్నది. నాయభిప్రాయమున భామహుఁడు క్రీ. శ. మూఁడవశతాబ్దమునను, అశ్వఘోషుఁడు రెండవశతాబ్దమునను, కాళిదాసు క్రీ. శ. పూర్వము ప్రథమశతాబ్దమునను చాణక్య కౌటిల్యుఁడు నాల్గవశతాబ్దమునను భాసుఁ డైదవ లేక యాఱవశతాబ్దమునను వర్తిల్లి రని యూహించెదను. కొందఱు తత్కవుల కింతప్రాచీనత యొప్ప దని తలఁతురుగాని వారల కేనియు సదాధారములు గానరావు.

భాసరూపకములలోఁ బెక్కుచోట్లఁ బాణినిమతవిరుద్ధప్రయోగములు గలవు. ఇవియన్నియు లేఖకదోషము లని చెప్ప వలనుపడదు. పాణినికాలమునకుఁ బూర్వమున వ్యవహారములో నుండె నని యూహింపవలసివచ్చును. కాకున్న నట్టికవికి నాత్మనేపది పరస్మైపదిభేదములు సహితము గుర్తెఱుంగరా వని యెవ్వరు చెప్పనోపుదురు? "ఆపృచ్ఛామి భవంతౌ, యావ దహ ముచ్ఛ్వసామి, దైవప్రామాణ్యాత్ భ్రశ్యతే వర్ధతే వా, స్త్రీగతాం పృచ్ఛసే కథాం" ఇత్యాదులు క్రొత్తవైనను బొత్తుగా సమర్థింప నలవి కానివి కావు. మఱియు భాసునిభాష సర్వసులభమై సరళమై యుండుటయు, మధ్యమపాత్రములు వాడుప్రాకృతము చాలఁ బరిశుద్ధమై ప్రాచీనత చూపుచుండుటయు, దరువాతికవులకృతులవలె శ్లేషోత్ప్రేక్షాతిశయోక్తులు గానరాక కేవలము రసోచితముగా గథాసంవిధానమే ప్రపంచిత మగుటయు శబ్దార్థభంగులలో సహజవైచిత్రియ కాక కల్పితప్రౌఢోక్తిభంగులు కానకుండుటయు భాసునియతిప్రాచీనత నిరూపించుచున్నవి. భారవికాళిదాసాదులకావ్యములలో నచ్చటచ్చటఁ గ్లిష్టప్రయోగములు గలవు. కావుననే "భారతీ కాళిదాసస్య దుర్వ్యాఖ్యావిషమూర్ఛితా" యని చెప్పిరేమో! క్లిష్టప్రయోగములె కాక వారికృతులలోఁ గేవలము కవిసమయవేద్యము లగునర్థపరంపరలును గలవు. భాసునిధోరణి యెచ్చోటను సహజప్రసన్నార్థగంభీరశబ్దమయమై యున్నది. ఇదియు నతనిప్రాచీనతకు హేతు వని సూచించితిని.

ఇఁక నితనిరూపకములలో నొకటొక్కటి గైకొని వేర్వేఱ కథాసంవిభాగము లక్షించుచు నతనిరసస్ఫూర్తిపరంపరలలో నించుక మునింగి యానందింతము. "తస్మాదాలోచితాశేషలోకశాస్త్రేణ ధీమతా। కర్తవ్యం కాళిదాసాదేః కావ్యానాం పరిశీలనం" అన్న పెద్దలవాక్యము భాసునియందును నిక్కముగా సమన్వయించును. అతిగభీర మగు భాసకవితామృతసముద్రమున మందరమువలె నడుగునకు మునుఁగఁజాలకున్నను వేలావనంబుల నిలచి జీవాతు వగువీచికామారుత మైన ననుభవింపఁజాలమా యని ధైర్యక్షమను పూని భాసరూపకముల నెత్తి పరిశీలింతము. ఈరూపకముల నన్నిట సూత్రధారుఁడే యాశీర్మంగళము పఠించును. నందికిఁ జేయుపూజ రంగస్థలమున సూత్రధారుఁడు నడపి యానాందికిఁ బిదపఁ బ్రబంధదర్శనపూర్వము ప్రస్తావనకును సర్వమునకును మంగళముగా దేవతాస్తుతిరూప మగునాశీర్నమస్క్రియల నొకటి మొదట వెలయించును. దీనినె నాంది యని కొందఱు వ్యవహరింతురు గాని యది సందిగ్ధము. ఎట్లైనను భాసుఁడు "తతః ప్రవిశతి సూత్రధారః" యని చెప్పి యాశీఃపద్యము నతనినోట పఠింపఁజేయును. ఈస్థాపన యెల్లరూపకములకును సామాన్యవిధాన మగుటచే నేదేనియొక్కరూపకమున నిదర్శనముగా స్థాపనామార్గ మెత్తిచూపినఁ జాలునేమో! బాలచరిత మనుకృష్ణబాలక్రీడా ప్రదర్శకమగురూపకమున,

సూత్రధారః—

శంఖక్షీరవపుః పురా కృతయుగే నామ్నా తు నారాయణః
త్రేతాయాం త్రిపదార్పితత్రిభువనో విష్ణుః సువర్ణప్రభః
దూర్వాశ్యామనిభః స రావణవధే రామో యుగే ద్వాపరే
నిత్యం యోఞ్జనసన్నిభః కలియుగే నః పాతు దామోదరః

ఏవ మార్యమిశ్రాన్ విజ్ఞాపయామి. అయే! కిం ను ఖలు మయి విజ్ఞాపనవ్యగ్రే శబ్ద ఇవ శ్రూయతే. అంగ! పశ్యామి.

(నేపథ్యే)

అహం గగనసంచారీ...............

సూత్ర—భవతు విజ్ఞాతం

పతత్యేషో పుష్పమయీ చ వృష్టి ర్నదంతి తూర్యాణి చ దేవతానాం
ద్రష్టుం హరిం వృష్ణికులే ప్రసూత మభ్యాగతో నారద ఏష తూర్ణమ్

(ఇతి స్థాపనా)

ఒండు రెండు రూపకములఁ దక్క నన్నిటను స్థాపన యిట్లే పాత్రప్రవేశసూచక మాత్రమై యుండునుగాని కవిప్రతిభాత్కర్షప్రశంసాప్రధానమై యుండదు. పైయాశీః శ్లోకమున రాముఁడు ద్వాపరయుగమునను గృష్ణుఁడు గలియుగమునను నవతరించిన ట్లున్నది. ఇట్టిప్రాచీనాభిప్రాయమును నవీనపౌరాణికులు తదవతారములకుఁ బ్రాచీన తరత్వముం గల్పించిరి కావలయు. దామోదరుఁ డనఁగాఁ గృష్ణుఁడే. ఆశబ్దమునకు భాసుఁడే యిట్లు శబ్దోత్పత్తి ప్రపంచించెను. తృతీయాంకమున గోపజనులసంభాషణమున గృష్ణబాలకలీలలు వర్ణించుచుఁ గృష్ణునివెన్నదొంగలించుటలు గోపయువతులు యశోదకు మొఱవెట్టుకొనఁగా „తదో ళుట్టాయే ణందగోపీయే దామం గహ్ణిఅ తష్షమజ్జే బంధిఅ క్షేషిం ఉఊఖాహాళే బజ్ఝం........తదో గోవజణేహిం ఉత్తం బహాబళపళాక్కమో అజ్జప్పహుది భట్టిదామోదళో ణామ హోదు త్తి" అని గోపకులు చెప్పిరి. గోపికల వార్తలు విని కోపించి నందగోపి దామ (సందాన) మును గైకొని కృష్ణునినడుమునఁ గట్టి తక్కనతాటిని రోటికిఁ గట్టె ననియు......గోపజనులు మహాబలపరాక్రముఁడు కావునఁ గృష్ణుఁడు నేఁటిమొదలు దామోదరుఁ డగుఁగాక యని యాడుకొన్నట్లు వృద్ధ గోపుఁడు వల్కెను. అవిమారకమున సూత్రధారుఁ డాశీర్వచనమంగళము ప్రశంసించి తెరవంకఁ జూచుట మొదలు స్థాపన యిట్లున్నది:—

సూ.—ఆర్యా! ఇటు రమ్ము.

నటి—(ప్రవేశించి) అయ్యా! ఇదె యున్నాను.

సూత్ర—ఆర్యా! నీయంతర్గతభావము నీవదనజనితకౌతూహలస్మితము చేత నె ఱిఁగితి. ఏమో చెప్పఁబోయెదవు?

నటి—నీ విట్టిభావజ్ఞుఁడ వనుట యేమియాశ్చర్యము?

సూ—అట్లయిన యభీష్టముగాఁ జెప్పుము.

నటి—అయ్యతోఁ గూడి యుద్యానమునకుఁ జనఁగోరుచున్నాను. స్నాకచ్చట స్త్రీజనులు సేయుకార్య మొకటి గలదు.

(తెరలో)

భూతిక, నీవును గురంగిరత్నశాల్గ ముద్యానమునకుఁ బొమ్ము. అంజనగిరికి (గజవిశేషము) మదము పట్టియున్నది కదా!

సూత్రి—ఆర్య! వింటివికదా రాజపుత్రి (కురంగి) యుద్యానమునకుఁ బోయి యున్నది. కావున నిప్పు డుపవనము నలువంక ద్వారబద్ధమయి యుండును; రాజసుత క్రిమ్మటినవెంటనే మనము యథేచ్ఛముగా నందులకుఁ బోవుదము.

నటి—చిత్తము. (నిష్క్రమింతురు.)

స్థాపన.

అని కథారంభము చేయఁబడియె. ఇట్లీరూపకమునను గవికావ్యనామములు లేకుంట నీరూపకములన్నియు నేకకవికృతము లగునా యనుసందేహము కలుగును గాని యన్నిటిఁ జక్కఁగాఁ బరిశీలించినయెడలఁ దత్సందేహము తప్పక వాయును. కవిప్రతిభయు శబ్దార్థభంగిప్రౌఢిమయు నన్నిట నేకరీతిగా వెలయుచున్నవి. వైదర్భపథప్రవృత్తము లగునిమ్మహాకవిగ్రంథనము లనన్యసాధారణము లగుటయుఁ గేవలరసనిష్పందియగునర్థసార మనన్యకవిచ్ఛిన్న మగుటయు భాసునిరూపకములు గుణవిశేషములకలిమిం జేసి వేఱుగ గుర్తింపందగు. అదియునుంగాక సామాన్యవాక్యశ్లోకములు పెక్కింటిలోఁ గలవు. దిక్ప్రదర్శకముగా నొంటిరెంటి నుదాహరించెదను.

"లింపతీవ తమోఽంగాని వర్షతీవాంజనం నభః
అసత్పురుషసేవేవ దృష్టి ర్నిష్ఫలతాం గతా''

అనుపద్యము బాలచరితములోను జారుదత్తములోను గలదు. దూతఘటోత్కచమున ధృతరాష్ట్రవర్ణన మగు,

వృద్ధోప్యనాతతవలీ శ్రుతిసంహతాస్యః
శ్రీధే సురూప మివ పుత్రశతస్య ధృత్యా
మన్యే స్వరై స్త్రిదివరక్షణజాతశంకై
స్త్రీసాన్నిమీలితముఖో త్రిభవాన్ హి సృష్టః

అను శ్లోకాభిప్రాయ మూరుభంగమున,

వీర్యాకరః సుతశతప్రవిభక్తచక్షు ర్దర్పోద్యతః కనకయూపవిలంబబాహుః
సృష్టో ధ్రువం త్రిదివరక్షణజాతశంకై ర్దైవై రరాతితిమిరాంజలితాంధితాక్షః

అని యించుకమార్పుతో నగపడుచున్నది. ప్రతిజ్ఞానాటకమునఁ గన్య యగు కూఁతునకు వరునిం గానక పరితపించుమగనితో దేవి వివాహిత యైనను గాకున్నను దల్లులకుఁ గూఁతురు దుఃఖకారిణి యని,

“అదత్తేత్యాగతా లజ్జా దత్తేతి వ్యథితం మనః
ధర్మస్నేహాంతరే న్యస్తా దుఃఖితాః ఖలు మాతరః”

అనుభావ మభిషేకనాటకమున సీతాదేవిశౌచమును బరీక్షింప శ్రీరాముఁ డామె నగ్నిఁ జొరు మని యాదేశింప సమీపమున నున్నలక్ష్మణుఁడు సీతశౌచమును రామశాసనమును గుర్తెఱింగి యెటు పోఁజాలక —

“విజ్ఞాయ దేవ్యాః శౌచం చ శ్రుత్వాచార్యస్య శాసనం
ధర్మస్నేహాంతరే న్యస్తా బుద్ధి ర్దోలాయతే మమ”

అని యించుకమార్పుతోఁ గలదు.

“కిం వక్ష్యతీతి హృదయం పరిశంకితం మే” యనుపాదము స్వప్నవాసవదత్తాభిషేకనాటకములఁ గానవచ్చుచున్నది. ఇట్లు రూపకములపరస్పరసంబంధము స్థాపించు సామాన్యశబ్దార్థవిన్యాసములు పెక్కులు గలవు.

భాసుఁడు మనకు లభించినపదుమూఁడును గాక మఱియు నెన్నేనిరూపకములు రచియించి యుండు నని యూహ కించుక కారణము గలదు. తాపసవత్సరాజము మొదలగుకొన్నినాటకములనుండి శ్లోకము లభినవగుప్తాదులు భారతీయవ్యాఖ్యానధ్వన్యాలోకముల నుదాహరించిరి. ఆశ్లోకములశైలియు భాససరణి ననుకరించి యున్నందున నవి భాసప్రణీతము లేమో! కాక సౌమిల్లకకవిపుత్రులరచితములో! శక్తిభద్రుఁ డను నొకప్రాచీనకవి యాశ్చర్యచూడామణి యున్మత్తవాసవదత్తము మొదలగురూపకములఁ గొన్నిటి విరచించెను. ఆశ్చర్యచూడామణిలోనికొన్నియర్థవిశేషములు భాసుని యభిషేకనాటకమునఁ గలవు. పెక్కుచోట్ల వాక్యధోరణియుఁ గలయుచున్నది. అయినను వానిలో నుదాత్తరసస్యంది యగుభావవైచిత్రియుఁ బ్రసాదగుణమును లేనందునఁ జదివినంత నక్కవిశైలి యప్రౌఢ మని సులభముగాఁ దెలియవచ్చును. శక్తిభద్రుని శైలి యించుకనవీనతరముగా నగపడుటచే భాసుని కర్వాచీనుఁడై తత్కవిభాసవాక్యముల గ్రహించియుండును.

ఇఁక నీరూపకములఁ జర్చించునప్పు డొకవిచారవిశేషమునకు మనసు కుతుకమగుచున్నది. ఈపదుమూఁడింటిలో భాసుఁడు ప్రథమమున దేని రచించె? తరువాత నేది యతనివాక్కౌశలీఫలము?, అని కేవలము వినోదావహ మగుచర్చయొకటి హృదయమునకు స్ఫురించును. ఈయంశమును నీవ్యాసాంతమున నెత్తి యించుక విచారింతము.

# నాల్గవ ప్రకరణము

## ఉపాసన

బ్రాహ్మమత ముపాసనయే ప్రధానముగాఁ గలమతము. నిత్యుఁ డై, యద్వితీయుఁ డైనపరబ్రహ్మము నధ్యాత్మికముగా నుపాసించుటయే బ్రాహ్మసమాజమతము నందు ముఖ్యాంశము. సహేతుకము లైనసిద్ధాంతములసముదాయమే మత మని బ్రాహ్మ సమాజికునియభిప్రాయము గాదు. మతగురువులయిష్టానుసారముగాఁ గొన్నికట్టుదిట్టములప్రకారము ప్రవర్తించుటయే మత మనిపించుకొనదు. సత్య మై, ప్రేమపూర్వక మైన జీవేశ్వరులయన్యోన్యసంబంధమే వాస్తవ మైనమతము. దేవునకును, మానవునకును గలయిట్టిపరస్పరానురాగమునకు మూలాధార మగుటచేతనే బ్రాహ్మసమాజ ముపాసనయొక్క యావశ్యకమునుగూర్చి నొక్కి వక్కాణించుచున్నది. ఆచారానుసరణము గాని కర్మాచరణము గాని మంత్రజపోచ్చారణము గాని మఱి యేయితరబాహ్యాడంబరము గాని బ్రహ్మోపాసన యని బ్రాహ్మసమాజికుఁడు భావింపఁజాలఁడు. ఆత్మపరమాత్మలసంయోగమే యతనికి సమ్మత మైనయుపాసన. ఈయోగసమాధియందు జీవాత్మ తనలోపాపరాధముల నొప్పుకొని, తనయభిలాషలను జెప్పుకొని భగవంతునికిఁ దన్ను దా సమర్పించుకొనుచున్నది. తనసాహాయ్యము నపేక్షించుచున్నమనుష్యునకుఁ బరమేశ్వరుఁడు తన తేజమును, బలమును, తనయాశీర్వాదమును, నాదేశమును బ్రసాదించును. ఉపాసన యనునది క్రోధావేశుఁ డైనయీశ్వరునియొక్క యక్కసును దీర్చుటకై యొసగఁబడు బలిదానము గాదు; తనయిచ్చవచ్చినట్లు మనకు నుపకారము గాని యపకారము గాని చేయఁ గలసర్వసమర్థుఁ డగునిరంకుశప్రభువుయొక్క యనుగ్రహమును బడయుటకై యర్పింపఁబడునుపదానమును గాదు. భగవంతునకును, మనుష్యునకును గలసహజ మైన సంబంధమును వెల్లడించుటయే యుపాసన. పుత్రుఁడు తండ్రిని "బాబూ" యంచు జేరఁ జనినయట్లు, శిశువు తల్లియొద్దకుఁ బోయి కౌఁగిలించుకొనునట్లు, మనుజునకు నీశ్వరు నుపాసించుటయు స్వాభావికము. భగభగ మండెడునగ్నియొక్క జ్వాలలు పై కెగసిన

చందమున మానవునియొక్క యాశలును, నభిలాషలును, విలాపములును దీనాలాపములును సర్వేశ్వరునివైపునకు నిరంతరము మఱలుచుండును.

సహజముగా మనహృదయాంతరాళమునందు జనించెడునీయుపాసనాభిరతినిఁ దీర్చుట మనవిధాయకకృత్యములలో నగ్రగణ్యమైనది. జ్ఞానసంపాదనకుఁ గావలసిన బుద్ధ్యాదిశక్తులను, సుఖజీవనమున కావశ్యకము లగుసమస్తపదార్థములను దయచేసినసృష్టికర్తకు మనకృతజ్ఞతను దెలుపక మన మెట్లుండఁ గలము? భగవంతుఁడు మనస్తోత్రవందనముల కెదురుచూచుచుండుట లేదనియు, మనవిధులను జక్కగా నెఱవేర్చినఁ జాలుననియు నుడివెడువారలవాద మింతయు విశ్వాసార్హమైనది గాదు. పైకార్యములను బట్టియే మన మొకమనుష్యునిసుగుణసంపత్తిని నిర్ణయింపఁ జాలము. అతనిచిత్తవృత్తులను గూడ మనము స్పష్టముగఁ దెలిసికొనవలసియుండును. ఒకయుదాహరణమును జూడుఁడు. ఒకతల్లికి నిద్దఱుకుమారు లుండిరి. వీరిలో నొకఁడు గొప్పజీతమును గడించెడువాఁడు; ధనాఢ్యుఁడు. రెండవవాఁడు స్వల్పమైనవేతనమునే సంపాదించెడివాఁడు; పేదవాఁడు. పరులు తనను నిందింతు రనుభయముచే మొదటివాఁడు తనజననికి నెలకు ముప్పదిరూప్యములఁ బంపుచుండెను; రెండవవాఁడు లోకభీతిచేఁ గాక వాస్తవమైనమాతృభక్తితోఁ దనమాతకు మాసమునకు మూఁడురూపాయలనే యొసంగఁ గలుగుచుండెను. ఈసోదరులలో నెవ్వని మనము గుణవంతుఁ డని సన్మానింపవచ్చును? ఎక్కువసొమ్మును బంపినవాఁడు మొదటివాఁడే యైనను, యథార్థమైనమాతృప్రేమ గలవాఁడు రెండవవాఁ డగుటచే నితనినే మన ముత్తముఁ డని యుగ్గడింపవలసియుండును గదా! అందుచే విధాయకకృత్యములను జేయుటయే మనము ప్రధానముగా నెంచక యీనెఱవేర్చుటలో నెట్టియుద్దేశ ముండునో మనము గ్రహింపవలయును. అందువలనఁ బ్రతిమానవుఁడును దనవిధులను గ్రమముగా నిర్వహించుటయే గాక, యీశ్వరప్రీతికరముగాఁ గూడ వాని నెల్ల నిర్వహించవలయును.

భయకంపితమైనపక్షిశాబకము తల్లిఱెక్కలక్రింద డాగి నిర్భయము నొందినట్లు, రోదనము చేసెడుబిడ్డము జననియక్కును జేరి యేడ్పుడిగినట్లు లోకమునందు నానావిధబాధలకు లోనయ్యెడుసకలజనులును సర్వేశ్వరుని శరణమును బొంది హృదయశాంతినిఁ బొందుచున్నారు. ఈశ్వరోపాసనమహిమచే కోపోద్దీపితులు శాంతాత్ము లగుచున్నారు; దుఃఖబాధితులు దుఃఖోపశమనమును బొందుచున్నారు; నిరుత్సాహు లుత్సాహపూరితు

లగుచున్నారు. జీవితమునందలి మోదఖేదములచేఁ జలింపక ప్రశాంతముగా నుండఁగల యొకయుత్తమస్థితి బ్రహ్మోపాసనమూలకమున నెల్లజనులకు లభించుచున్నది. మహోత్తమము లైనయిట్టిలాభము లీశ్వరోపాసనవలనఁ గలుగఁగల వనుటకు నానాదేశములందలి భక్తులును, యోగులును, మహర్షులును సాక్ష్య మిచ్చుచున్నారు. గీతోపనిషత్తు లవి యథార్థము లని యుద్ఘోషించుచున్నవి. యూధులలోనిప్రవక్తలును క్రైస్తవభక్తశిఖామణులును నిందుకుఁ దార్కాణులుగా నున్నారు. ఇవన్నియు నున్మత్తప్రలాపము లని నిరాకరించుటకు వలనుపడదు గదా!

సద్యఃకాలమున హృదయమునకుఁ గలిగెడుశాంతిసౌఖ్యములే గాక యుపాసనాపరిభావమువలన మానవుఁడు సంపూర్ణపూతచేతస్కుఁ డగుచున్నాఁడు. భగవంతునితోడి దినదినసహవాసభాగ్యవశమునఁ బ్రతిమనుష్యుఁడును సకలసద్గుణములను బడయఁగలుగును. చిత్తమును వికసింపఁజేసెడుతలంపులును, హృదయము నాహ్లాదపఱచెడుభావములును, ఇచ్ఛాశక్తికిఁ బ్రోత్సాహ మిచ్చెడుదృఢసంకల్పములును నుపాసనయందు నుద్భవించి పెంపొందుచున్నవి. తాఁ జేయవలసినవిధాయకకృత్యములయందుఁ బ్రతిమానవుఁడును గౌరవబుద్ధినిఁ బొందుచున్నాఁడు. ఈశ్వరునిఁగూర్చి యించుకేనియుఁ జింతింపక యొకఁడు తనవిధులను లోపరహితముగాఁ జేసినను బిడ్డయొక్క సంరక్షణమునిమిత్తమై యెంతటిశ్రద్ధను గైకొనినను మాతృప్రేమకు సరి రాఁ జాలనిదాదియొక్క ప్రేమము వలె నవి యెల్ల సహజానురాగశూన్యము లగుచున్నవి. ఈశ్వరోపాసనమువలన స్వార్థపరత్వము సన్నగిల్లి పరార్థపరాయణత్వము పట్టువడును. వేయేల? మనుష్యుఁ డీయోగసాధనవలన నూతనజీవమును గ్రహించి నవీనోత్సాహముతోడను, నవీనాభిలాషల తోడను దనజీవయాత్రను గడపఁ గలిగియుండును.

గణనాతీతము లైనయిట్టిప్రయోజనముల నెవరో కొందఱు మాత్రమే యనుభవింపవలె నని దేవుఁ డుద్దేశించియుండఁ జాలఁడు. ధనికులును, దరిద్రులును, పండితులును, పామరులును, పురుషులును, నారీమణులును, మానవజన్మ మెత్తినయెల్లవారును భగవంతుని నుపాసించుటకు సదుపాయ ముండవలయును. ఈశ్వరుని సేవించుటకై స్థలనియమము గాని, కాలనియమము గాని యుండవలసినపని లేదు. ఈయాలయము నందే భగవంతు నుపాసింపవలె నని కాని యీవేళయే యీశ్వరోపాసనకుఁ దగిన సమయ మని కాని నిష్కర్ష లేదు. ఎచ్చట భక్తిపూర్వకముగా భగవంతు నారాధిం

తుమో యదియే తగినప్రదేశము. ఎపుడు దేవుఁడు మనమనోవీథినిఁ దోఁచునో యదియే యతనియారాధనమునకుఁ దగినయదను. సమస్తవస్తువులను మనకుఁ బ్రసాదించిన యామహామహునకు మనము సమర్పింపఁ గలపూజాద్రవ్యము లెవ్వియు లేవు. నిష్కపట మై, నిశ్చలం బైనహృదయమే యుపాసనయందు ముఖ్యావశ్యకము. పశ్చాత్తాపతప్త మైనమానస మీశ్వరదర్శనమునకై యెదురుచూచునపు డెద్దియు నడుమ నిలచి యాటంకము పెట్టఁ జాలదు.

మానవునియొక్క ప్రార్థనములను దేవునకు నందఁ జేసెడి యేమధ్యవర్తులయందును నేపురోహితబృందమునందును బ్రాహ్మసమాజమునకు సమ్మతము లేదు. ఈశ్వరుఁడు మనకుఁ జనకుఁడు. మన మందఱ మాతనిసంతానము. అతనివలె మనల నిం కెవ్వఁడును ప్రేమింపఁ జాలఁడు. పాపాత్ముల మగుమనపక్షమున నతనితో వాదించుటకుఁ గాని మనకును నతనికిని సమాధానము సమకూర్చుటకుఁ గాని యెవ్వరేని యొకమహానుభావుఁ డుండవలె నని నుడువుటకంటె యుక్తిబాహ్య మైనవాద మిం కొకటి లేదు. నిర్హేతుక మైనయాతనిప్రేమకంటె మన కాతఁడు మోక్షము ప్రసాదించు నని తలంచుటకు నిం కేమినిదర్శనములు గావలెను? మనుష్యులకును, నీశ్వరునకును నడుమఁ గల్పింపఁబడిన యెల్లయడ్డంకులను బ్రాహ్మమతము తొలగించినది. విశ్వ మంతయు బ్రహ్మమందిరము గను, బ్రహ్మజ్ఞానార్థి యగుప్రతిమనుష్యునిఁ దనకుఁ దా నాచార్యునిగను, బ్రాహ్మసమాజము భావించుచున్నది. జ్ఞానవిషయములలోఁ బ్రతివిద్యార్థియు దనకుఁ దానే గురు వై యనేకము లైనసంగతుల నేర్చికొనఁ గలిగినట్లు, అధ్యాత్మికవిషయము లందును శ్రద్ధవానుఁ డగుమానవుఁ డెన్నియో మతరహస్యములఁ దెలిసికొనఁ గలిగి యుండును. ఉపదేశకుల కెల్ల నుపదేశకుం డగుపరమేశ్వరుఁడే యుత్తమాచార్యుఁడు. ఏకాశియందో, యేజెరుసలేమునందో, యేప్రవక్తద్వారముననో, యేయాచార్యుని మూలముననో మన మీశ్వరుని దర్శింపవలెఁ గాని యన్యథా యది సాధ్యము గా దని యెంచుట యసత్య మనియు, మధ్యవర్తు లెవ్వరు లే రని యాగి యుండక భగవంతుఁడు తనభక్తుఁ డెం దున్నను బ్రసన్నుఁ డగు ననియు, బ్రాహ్మసమాజముయొక్క నూతన సందేశ మై యున్నది.

అధ్యాత్మిక మైనయీశ్వరోపాసనము బ్రాహ్మకర్మము గాదు. ఉపాసకుఁడు వాగ్రూపము లైనస్తోత్రవందనములనే యర్పింపవలసినపని లేదు. పరబ్రహ్మమునందు

గాఢమైనయనురాగముఁ గలిగియుండుటయు, నాత్మసమర్పణము చేసికొనుటయు నుపాసనయొక్క పరమార్థము. దేవునిఁ బ్రేమించుటయు, నతనికిఁ బ్రీతికరము లైన కార్యములను జేయుటయు, బ్రహ్మోపాసన యని బ్రాహ్మమతోపదేశకులు నిర్వచించియున్నారు.

“తస్మిన్ ప్రీతి స్తస్య ప్రియకార్యసాధనఞ్చ తదుపాసనమేవ” ప్రీతియు ప్రియకార్యసాధనమును బ్రహ్మోపాసనమునందలి ముఖ్యభాగములు. ప్రేమపూర్వకముగాఁ జేయఁబడినప్రతిసత్కార్యమును నుపాసనయే. అన్నాతురులకు నన్న మిడుటయు, గుడ్డ లేనివారికి గుడ్డ లొసంగుటయు, నిండ్లు లేనివారికి నిండ్లిచ్చుటయు, బలహీనులకు సాయము చేయుటయు, అగతికులకు గతిఁ గల్పించుటయు చెడినవారిని బాగుపఱచుటయు క్రూరుల నడంచుటయు నీశ్వరసేవయే. అయినను ప్రేమపూర్వకముగాఁ జేయని యేకార్యమును భగవత్సేవ యనిపించుకొనదు. వాస్తవమైనప్రీతి లేక యొకఁడు తన సమస్తమును బీదలయన్నదానమునకై యొసంగినను, తనదేహము నగ్నికి నర్పించినను, నిసుమంతయు నాతని నున్నతచిత్తునిఁ జేయఁ జాలవు. ఈశ్వరప్రీతికొఱకును ఈశ్వర మహిమకొఱకును జేసినప్రతికార్యమును నాత్మాభివృద్ధికిఁ దోడ్పడును. అట్టియుద్దేశముతోఁ జేయనిపరోపకారమంతయు స్వార్థపరత్వమును డాంబికత్వమును మనలో నంకురింపఁ జేయును. హృదయములో నణగియుండక మాటలతోఁ బూర్తి గాక కార్యరూపముగాఁ బరిణమించెడుప్రేమయు, స్వార్థబుద్ధితోఁ గాక నిర్మలమైన పరోపకారచింతతోఁ జేయఁబడుమానవసేవయు నుపాసనయొక్క సారాంశము. స్వల్పమయ్యు నత్యంతసంతుష్టికరమైనయీభావమునే బ్రాహ్మసమాజము ప్రకటించుచున్నది.

ఉపాసనయు సేవయు నిట్లన్యోన్యసంబంధమును గలిగి యొకటి మఱియొకదానికి దోడ్పడుచున్నను రెండును సమానములు గావు. అందుచే భక్తిభావమును బెంపొందించు నీశ్వరోపాసన సలుపుటకై కొన్నిసమయము లుండవలెను. అనుదినమును మన మనేకవిధుల నెఱవేర్పవలసినవార మగుటచే నీశ్వరునిగూర్చి చింతించుటకు మనకు సమయము దొరకుటయే దుర్లభముగా నుండును. కావున కాలనియామ ముంచుకొని దైవభక్తి నలవఱచుకొనుచు హృదయమును భగవంతునిప్రేమరసముచేఁ బోషించుచు మనయిచ్ఛల నీశ్వరేచ్ఛతో నైక్యము సేయఁ బ్రయత్నింపవలెను. నూతనదినారంభ మగునుదయకాలమును, దినాంత మగుసాయంకాలమును నట్టిబ్రహ్మోపాసనకుఁ దగినసమయము

లనుటకు సందేహము లేదు. సకలమతస్థులును నీకాలములను భగవంతునిగుఱించి గానము చేయుటకై వినియోగించుచున్నారు. ఈయుపాసనాసమయములందు నారాధనమూలమునను, ధ్యానప్రార్థనలమూలమునను మనసకలమానసికశక్తులును పరమేశ్వరునియందు లగ్నమై యానందించునట్లు చేయవలయును. రాత్రులయందు శయనమును జేరుటకుఁ బూర్వమును ప్రాతఃకాలమున నిదురనుండి మేల్కాంచినప్పుడును భోజనకాలములందును బరమేశ్వరుని స్మరించుకొనుట యావశ్యకము. శుభాశుభకార్యముల నీశ్వరోపాసనతో నారంభించుటయు మనలో దైవభక్తిని వృద్ధిపఱచుటకుఁ దోడ్పడును. ఈయభ్యాసములు మనహృదయములయెదుటఁ దఱచుగా బరమేశ్వరునికళ్యాణగుణములఁ బ్రదర్శించుచు, నున్నతాభిలాషలను గలిగించుచు నీతిని వృద్ధిఁ జెందించుచు, మనకును నతనికిని గలసంబంధము నంతకంతకు దృఢపఱచుచుండును. అత్యంతానందజనకమైన యీబ్రహ్మోపాసనను బ్రతిమానవునియొక్క జీవనమునందే గాక కుటుంబజీవనమునందును సాంఘికజీవనమునందును, స్థాపింపఁ జేయుటయే బ్రాహ్మసమాజముయొక్క ముఖ్యోద్దేశము.

ఈయుద్దేశానుగుణముగా బ్రాహ్మసమాజమునందలియుపాసన ద్వివిధమైనది. బ్రాహ్మమతము నవలంబించినప్రతిపురుషుఁడును బ్రతివనితయు తనతనయనుకూల్యము ననుసరించియు, తనచిత్తౌన్నత్యమును బట్టియు యథోచితముగాఁ బరమేశ్వరు నుపాసించుటయే గాక యెల్లవారును నొకచోఁ జేరి యేకముగా నుపాసన జరపుటయు నావశ్యకమైనది. ప్రతికార్యమునందును సామాన్యముగా సభ్యతకొఱకయి యెదురుచూచుచుండెడు మానవునియొక్క యభీష్టమును జెల్లించుటయే గాక యీసామాజికోపాసన సంఘమునందన్యోన్యానురాగమును బలపఱచి యందఱొక్క యీశ్వరకుటుంబమునకుఁ జెందినవారనుసద్భావమును గలిగించుచున్నది. మఱియు బ్రాహ్మసమాజికునియభిప్రాయప్రకార ముపాసనతో నారంభమై యుపాసనయందే పరిపక్వమగుచున్నది.

రామమోహనుఁడు శాస్త్రానుసారముగా వాదించువాఁ డగుటచే, శాస్త్రములు మూఢులకు విగ్రహారాధన నొప్పుకొనుచున్న వనియు, జ్ఞానులకు దానివలన నెంతమాత్రము హాని లే దని చెప్పుచున్న వనియు నంగీకరింపక తప్ప దయ్యెను. శాస్త్రములు మూఢులకు విగ్రహారాధన నొప్పుకొనుచున్న వని యాతఁ డంగీకరించుటచేఁ దాను విగ్రహారాధనకు వ్యతిరిక్తముగాఁ జేసినఖండన మంతయు వ్యర్థ మాయెను. కావుననే చిరకాలము బ్రహ్మసమాజమునందు చేరియున్నవారు మనసార నీశ్వరునియేకత్వమును నమ్మియుండినను, దమయింటికడ యథావిధిగా విగ్రహారాధనాసంబంధ మైనకర్మలనే చేయుచుండిరి. రామమోహనునకు కాల మంతయు సంఘమునందలిదురాచారముల ఖండించుటతోనే సరిపోయెను. కావుననే యాతఁడు మగల సంఘమును సరిగ నిర్మింప లేకపోయెను. అయినను నాతఁడు మూఁడుముఖ్యమయినవిషయములయందు జయము గాంచెను. మొదటిది-- శాస్త్రములనుండి యాతఁ డనేకనిదర్శనములఁ జూపి విరోధుల నోరెత్త కుండునట్లు చేసెను. రెండవది - విగ్రహారాధన మూఢమతులకు మాత్రమే తగిన దని వారి నొప్పుకొనునట్లు చేసెను. ఇందుమూలమున నాతఁడు సమాజముయొక్క సిద్ధాంతముల కుత్కృష్టపదవి గలుగఁజేసి యనంతర మెవ్వరును దాని నాపదవినుండి తొలఁగింపఁ జాలన ట్లొనర్చెను. ఇప్పటికిని నవీనహిందూమతోద్ధారకులు విగ్రహారాధన యీశ్వరునిగూర్చి సత్యమయినజ్ఞానమును పొందుట కొకసాధన మని మాత్రమే చెప్పుచున్నారు గాని దానిమూలముననే యీశ్వరుని సాధింపవచ్చు నని చెప్ప సాహసింపకున్నారు. మూడవది- విగ్రహారాధనయు దానితోఁ గూడినసాంఘికదురాచారములును మహమ్మదీయప్రభుత్వముచే గూడ సంక్షోభము నొందక స్థిరముగ నిలిచియున్నయాకాలమున, రామమోహనుఁడు దానియందు జనులకు విముఖత్వము గలిగించి దానియుద్రేకము నణచివైచెను. వంగదేశమున మతసంఘసంస్కరణములు మిక్కిలి యెక్కుడుగ వ్యాపించుటకు నాంగ్లేయవిద్యావ్యాపనమును, రామమోహనుఁడు జేసినయుత్సాహమును గారణము లై యుండెను. ఇప్పటివారిలో కొలఁదిమందికి మాత్రమే ప్రస్తుతము మన మనుభవించుచున్న రాజకీయసాంఘికౌన్నత్యములకు రామమోహనునిప్రోత్సాహ మెంతవఱకుఁ బ్రయోజనకరమయ్యెనో తెలియును. రామమోహనుఁడు దూరదృష్టి గలబుద్ధికుశలతచే హిందూదేశభావిప్రబోధాభ్యుదయమును వీక్షించి నూతనజ్ఞానకాంతులఁ జొప్పింప ధైర్యసాహసలతో ముందంజ వేసి ద్వారములఁ దెరచెను. ఆమహాత్ముఁ డొనరించినయాన్న ంక ననేకశతాబ్దములకుఁ గాని పూర్ణముగా నెఱుంగ నేరరు.

ఆస్తికనిర్మాణమునుగూర్చి రామమోహనుఁడు విస్తారము పని చేయ లేకపోయెను. అతఁ డేర్పఱిచినయుపాసనను నుపనిషత్తులవ్యాఖ్యానమును, ప్రసంగములును, కీర్తనలును సంగము లై యుండెను. గాయత్రీమంత్రార్థ మయిన ప్రార్థనవందనాదులతో నాతఁ డొకచిన్నయుపాసనాక్రమమును బ్రచురించియుండెను. కాని దానిని బ్రహ్మసమాజసాంఘికోపాసనాభాగముగా నాతఁడు జేర్చియుండ లేదు. రామమోహనుని యుద్యమ మంతయు స్వదేశీయులను విగ్రహారాధననుండి మరల్చి, సత్య మైనయద్వితీయపరబ్రహ్మము నుపాసింప నాహ్వానించుట యై యుండెను. దేశమునఁ బ్రబలియున్న దురాచారదురభిమానములఁ దొలఁగించి తనయనంతరము వచ్చువారికి మార్గమును సిద్ధపఱచుటయె రామమోహనునివిధియై యుండెను. అతఁడు చేయవలసినదంతయు అభావార్థక మైనసంస్కారమె గాని, భావార్థక మైననిర్మాణము గాదు. పాశ్చాత్త్యులందును హైందవులందును నూతనప్రబోధిత మైనమానసికాభిలాషలను మానసికభావములను సంధింపఁ జేయుటయే యాతనియుద్యమమును, నాతఁడు నెఱవేర్చినదియు నై యుండెను.

రామమోహనుఁడు హిందూశాస్త్రములగూర్చి పూర్ణ మయినజ్ఞానమును సంపాదించియుండుటచే, నవి సత్యమైనట్టియు మానసికసంబంధమైనట్టియు నెట్టిగాఢాభిప్రాయములఁ గలిగియున్నవో యెఱిఁగియుండెను. కావున నాతఁడు ప్రకృతినిగూర్చిన గాఢమైనసందేహముల నివారించుకొనుటకును, పరమాత్మ కారోపింపఁ దగినధర్మముల నెఱుంగుటకును హిందూశాస్త్రములనే యాధారముగఁ గొనెను. ప్రాచీనయూదీయమతమునందు దేవునిగూర్చి విశ్వవ్యతిరేక మయినట్టియు, నస్వాభావిక మైనట్టియు ననేకాభిప్రాయములు ప్రబలి, యవియే విస్తారముగా క్రైస్తవమహమ్మదీయమతములందును వ్యాపించియుండుటచే, రామమోహనుఁ డాయభిప్రాయముల నెల్ల నిరసించి, క్రైస్తవమతమునందలినీతిసాంఘికసంబంధ మైనయభిప్రాయముల నత్యంతాదరమునఁ గైకొనెను. అతఁడు ఆత్మీయసంబంధమైన వన్నియు హిందూశాస్త్రములనుండియు, యేకేశ్వరత్వము పైఁ దనకుఁ గలయభినివేశమును మహమ్మదీయమతమునుండియు, నీతిసంబంధ మైన యభిప్రాయముల జీససుసిద్ధాంతములనుండియు గ్రహించె నని సంగ్రహముగాఁ జెప్పవచ్చును. ఈరీతిగా సర్వసమ్మత మైనమతప్రధానసిద్ధాంతములం దీమూఁడుమతముల మూలాభిప్రాయములు జేర్పఁబడెను. రామమోహనుఁడు తనదేశీయులకుఁ దెచ్చినసందేశ మెట్టిదో, యాతనిచేఁ గూర్పఁబడిన కీర్తనలమూలమున నెఱుఁగవచ్చును.

దొకదాని ననువదించి యిందు బొందుపరచుచున్నాను.

## నాదనామక్రియ—అటతాళము.

తలఁపవే మదిఁ దలఁపవే యిఁక ♦ తడవు సేయక యిప్పుడే
యంత్యకాలమునందు వచ్చెడి ♦ యతిభయంకరదినమును

1. ఎల్లజనులును మాటలాడఁగ ♦ నేమి చెప్పక యుందువు
యుల్లమందున నిముసమేనియు ♦ నూరడిల్ల వొకింతయున్ ॥తలఁపవే॥
2. ఎంతప్రేముడి నాలుబిడ్డల ♦ నెల్లబంధులఁ జూతువో
యంతబాధలఁ గల్గఁజేయుదు ♦ రంత్యకాలమునందున ॥తలఁపవే॥
3. అంగలార్పులతోడ నీగృహ ♦ మావృతం బయి యుండును
చెంగటం జెలికాండ్రు గుంపుగఁ ♦ జేరి మిన్నక యుందురు ॥తలఁపవే॥
4. నీదుదృష్టియు నీదునాడియు ♦ నిశ్చయంబుగ మందమా .
నీదుదేహము నీదుతెల్వియు ♦ నిస్పృహం బయిపోవును ॥తలఁపవే॥
5. కాన ముందుగ నీవు మేల్కొని ♦ కడకుఁ ద్రోయుచు గర్వమున్
మానుగా వైరాగ్య మూనుచు ♦ మదిని నమ్మవె సత్యమున్ ॥తలఁపవే॥

భక్తిసంబంధ మైనదేశీయకీర్తనలందు రామమోహనునికీర్తనలు ప్రఖ్యాతి వహించిన వని చెప్పనొప్పును. రామమోహనుఁ డొనరించినయితరకార్యముల నెఱుంగని యనేకు లాతనిని వంగభాషయం దుత్కృష్టము లయినకీర్తనల రచించినవానిగ నెఱిఁగి యున్నారు. ఉపాసనకు సంగీతము నొకయంగముగఁ జేర్చుట గూడ గొప్పసంస్కరణమని చెప్పనచ్చును. హిందూమహమ్మదీయుల కప్పు డట్టియభిప్రాయ ముండి యుండలేదు. సమాజోపాసనలందు సంగీతము చేర్చినపు డాతనికి కొన్నికష్టములు సంభవించెను. ఆతనియనుచరులకుఁ గూడ నది క్రొత్తయే గావున, వారు విగ్రహారాధనసంబంధ మైనపాటలు గాని సామాన్యశృంగారకీర్తనలు గాని యప్పుడప్పుడు పాడుచుండిరి. అట్టియెడ రామమోహనుఁడు, వారించి సమయానుకూల మయినయితరకీర్తనల వారిచే పాడించుచుండెను. రామమోహనుఁ డనేకసంపుటములు నిండునట్లు చేసినవాదనలసార మంతయు సమస్తమతములందును సర్వసాధారణముగా సత్య మైనయొక దేవుఁడు గలఁ డనుసిద్ధాంతము గల దనియు, అది సర్వసమ్మతమతమునఁ బ్రధానసిద్ధాంతముగా నేర్పడుచున్న దనియుఁ జెప్పుట యై యున్నది. శాశ్వతముగా జ్ఞాపకమునందుంచుకొనఁదగిన యీపందొమ్మిదవశతాబ్దమున జనించిన నూతనయుగముయొక్క దూతవలె రామమోహనుఁడు మానవకోటికి సర్వసమ్మత మైన యీనూతనమతసందేశమును దెచ్చెను. దానిప్రధానసిద్ధాంతము “మానవసేవయే యీశ్వరసేవ” యనునది.

# రెండవప్రకరణము.

## ఆదిబ్రహ్మసమాజము.

రామమోహనునిచే నిర్మింపఁబడినమందిరమున ప్రతివారము నీశ్వరారాధనము చేయ సమావేశ మగుచుండినసంఘము మొదట 'బ్రహ్మసభ' యనియుఁ, బిదప 'కలకత్తాబ్రహ్మసమాజ' మనియుఁ బిలువఁబడుచుండెను. అది యీరెండవపేరును 1836 వ సంవత్సరమువఱకు ధరించియుండి, పిమ్మట 1838 వ వత్సరమున 'ఆదిబ్రహ్మసమాజ' మనునామము వహించెను. అది యిప్పుడు సామాన్యముగా నీనామముతోనే వ్యవహరింపఁబడుచుండుటచే, చదువరులు గతించినయీనామముల జ్ఞప్తియం దుంచుకొను శ్రమ లేకుండునట్లు దానిని మొదటినుండియు ఆదిబ్రహ్మసమాజ మనునామమునే యిందు వాడెదము.

రామమోహనునియనంతరము కృశించుచుండినసమాజబాలను బోషింపఁ బూనుకొన్నవారు ద్వారకనాథటాగూరు, పండితరామచంద్రవిద్యావాగీశుఁడు నని చెప్పవచ్చును. వీరిరువురిలో ద్వారకనాథటాగూరు లౌకికుఁడును, ప్రతిభావంతుఁడును, సమస్తరాజకార్యములతో సంబంధము కలవాఁడును నగుటచేఁ దనకాలమును శ్రద్ధను ననేకవిషయముల వినియోగపరుపవలసియుండెను. కావున సమాజవిషయమై స్వయముగా విశేషము పని చేయుట కాతనికి వీలులేకయుండెను. అతఁడు తనమంత్రిని సమాజక్షేమము లారయ నియోగించి, ప్రతివారము నుపాసన కగువ్యయములకై మాసమునకు నెనుబదిరూప్యములను విరాళముగా నిచ్చుచుండెను. రామమోహనునిశిష్యులలో నెల్ల మిక్కిలివిశ్వాసము గలవాఁ డని చెప్ప నొప్పు పండితరామచంద్రవిద్యావాగీశుఁడే సమాజమున నుపాసనల జరుపును దానియంతరకార్యముల నెల్ల నిర్వహించుచుండెను. ఈతఁడు యస్వుఁడై యున్నకాలమున సోదరుఁ డయిన హరిహరానందతీర్థస్వామి యాతనిని రామమోహనుని యధీనమున నుంచి యేగె నని మొదటిప్రకరణములోఁ జెప్పియుంటిమి. రామమోహనుని సంరక్షణయం దుండి యాతనిశిక్షచేఁ బెరిగినవాఁ డగుటచేతనే, యీతఁ డిట్టియున్నత పదవికి నధికారమునకును రాఁగలిగెను. ఇది యంతయు కృతజ్ఞతాపూర్వకముగా మది

నిధుఁగొన్ని యాతఁడు పూజ్యుఁడగుతనగురువుచే రవులుకొలుపఁబడినయగ్నిహోత్రమారి పోవుచుండునటుల తనయాశక్తిగఁ పాటుపడెను. ఈకృత్యము లాతనికి కొన్నిసంవత్సరముల వఱకు నమదినముమ పేకితభూమియందు దీపమును వెలిగించునంతటి విచారకరమైనపని వలెఁ దోఁచుచుండెను. మొదట నాతఁడు దృఢముగా నీపక్షమవలంబించి యుండఁడక పోయినను, కడకు నెల్లరు దీనినుండి విముఖులయి చనినకాలమునను, విరోధు లెల్లరు నీయుద్యమము పూర్తిగా నాశనమైనదని యానందించుచుండినకాలమునందును తాను మాత్రము చలింపక దృఢమైనభక్తితోఁ బూనికొని సమాజమును గాపాడుచుండెను. "ఆతఁడు వానను గాని తుపానును గాని లక్ష్యము చేయక యెల్లప్పుడు నియమితదినమున వేదియందు సిద్ధముగా నుండెడివాఁడు" అని యాతనినిగూర్చి దేవేంద్రనాథటాగూరు వ్రాసియుండెను. అతఁడు మందిరమునకు విచ్చేయుచుండినసభికుల కాత్మశాంతియు నాత్మాభివృద్ధియు గలుగునట్లు ఉపాసనల జరుపుచు దనశక్తికొలఁదిఁ బాటుపడుచుండెను. దేవేంద్రనాథటాగూరు నివ్యక్తముగా బ్రహ్మసమాజమునఁ జేరినమఱుచటిసంవత్సరమున రామచంద్రవిద్యావాగీశుఁడు కాశికాపురమునకుఁ బ్రయాణమై పోవుచు మూర్షిదాబాదుపట్టణమున కాలధర్మము నొందెను. ఇది చూడ నతఁడు తనకు రామమోహనుఁ డొప్పగించినభారమును వహింపఁదగినవఁతుఁడు వచ్చునఱకు రామమోహనునిమరణదివసమునుండి వేచియుండినట్లు గాననగుచున్నది. ఆతనిస్థితిగతులనుబట్టి మిక్కిలి పెద్దమొత్తమని చెప్పనగు రు 500 లను సమాజమునకుఁ దనమరణశాసనమున వ్రాసియుండెను. దీనిమూలమున నాతనికి బ్రహ్మసమాజముపై ప్రేమ యెంతమిక్కుటముగా నుండెనో స్థిరపడుచున్నది.

## దేవేంద్రనాథుఁడు బ్రహ్మసమాజమునఁ జేరుట.

1838వ సంవత్సరము మిక్కిలి ముఖ్యమైనది. ఈవత్సరముననే ద్వారకనాథటాగూరుయొక్క జ్యేష్ఠకుమారుఁడయిన దేవేంద్రనాథటాగూరునిమతమునందు మార్పు గలిగెను. ఆతని కప్పటి కిరువదివత్సరములప్రాయముండెను. అతఁడు 1817వ సంవత్సరమున మే నెలలో కలకత్తాలోని జోరశాంకోవద్ద జన్మించెను. ఆతఁడాగర్భశ్రీమంతుఁడగుటచే బాల్యమునుండియు నతివైభవముతోఁ బెంపఁబడెను. పౌరోహితులు నిచ్చగాండ్రు మున్నగువా రనేకు లనుదిన మాతనిని సందర్శించుచుండిరి. వినోదకరముగఁ

బ్రొద్దులు పుచ్చుట కాతఁడు కోరుటయు తడవుగఁ గావలసిన వన్నియుఁ దెచ్చి యీయఁ బడుచుండెను. తనయిచ్ఛ వచ్చినచొప్పున నడచుటకుఁ గావలసిన వన్నియు సమీపమున నే యుండెను. కాని భగవంతుఁ డాతనిని చిన్నతనమునందే యైహిక సౌఖ్యములకు విముఖుఁ డగునట్లు చేసెను. ఆతనియందుఁ గలిగినమార్పు మిగుల నద్భుత మైనది. బాల్యమునం దాతఁడు తనపితామహిచేఁ బెంపబడి యామెబోధచే విగ్రహారాధనమునందు మిక్కిలి భక్తి గలవాఁ డయ్యెను. తాంత్రికులచే నారాధింపఁబడు చతుర్భుజములు గలకాళికాశక్తిని దనయిష్టదైవతముగ నెంచి యాతఁ డనుదినము పాఠశాలకుఁ బోవునపు డావిగ్రహమునకు నమస్కరించుచుండెను. ఒకానొక రేయి నాతఁ డేకాంతముగా నక్షత్రములసంకఁ దేరిపారఁ జూచుచున్నతరి, నాతనిమనస్సంతయు నాశ్చర్యవసధి నోలలాడి యాతనికట్టెదుటఁ గానవగుచుండినవిశాలవిచిత్రవిశ్వ మంతయు నొకమితజ్ఞునిచేఁ గల్పింపఁబడియుండనేర దనుతలంపు మొదటిసారి యాతనిమనస్సునకుఁ దట్టెను. ఇది యెంతవిచిత్రముగా నగపడినను, నీచిన్నతలంపే యాతని కీశ్వరావేశ మయ్యెను. ఇది యొకమెఱుపువలె మెఱసి వెంటనే యదృశ్యమయ్యెను. కాని యది గలుగఁజేసినయభిప్రాయ మంత శీఘ్రముగా నతనిమనస్సును విడువలేదు. నాఁటినుండి యాతఁడు తా నదివఱకు నమ్ముచుండినది సరియైనది కా దనుజ్ఞానమును గలిగియుండెను. కతిపయదినములకాతనిపితామహి కాలధర్మము నొందుటచే, నాజ్ఞాన మాతనియందు మఱింత దృఢపడెను. ఆమె దహనము చేయబడినపు డాప్రేతభూమియం దుండి యందు జరిగినదానిని జూచుటచే నీజీవనము వట్టినిస్సార మైన దనువిషయ మాతనిమనస్సునకు స్ఫురించెను. ఆతఁడు విచారకర మైనయాలోచనలలో మునిగియున్నతరి "ఏవస్తువు లేక ఆత్మ శాంతిని బొందుట లేదో" దానిదర్శన మకస్మాత్తుగా నాతనికి లభించెను. "నన్ను పరలోకానందమునం దది ముంచివేసినది." అని యాతఁడే చెప్పియున్నాఁడు. కాని యాయానందము కూడ కొలదికాలములోనె యాతని నొంటరిగను విచారగ్రస్తునిగను దిగవిడిచి పోయెను. విస్తార మైనమనోదుఃఖముతో నతఁడు తనకు దర్శన మిచ్చి మఱుగై పోయిన యాసత్యతేజస్సుకొఱకై వెదుక నారంభించెను. దానిని విడనాడి యొంటరిగ నున్న యాతనియాత్మ పొందినవేదన యింతంత యని నుడువ నలవికాదు. అతఁడు తనదినవ్యాపారముల నుపేక్షించుచుండెను. స్నేహితులతోఁ జేరుట మానెను. ఐహిక సౌఖ్యముల నెల్ల విడనాడెను. రేయింబగళ్ళు చెప్ప శక్యముగానివిచారముతో నిండియుండెను.

“సూర్యకిరణములు వెలుతురును గాక చీకటినే గ్రుమ్మరించినట్లు నాకు తోఁచినది.” అని
యాతఁడే చెప్పియున్నాఁడు. ఇట్లమిత మైనవిచారముతో నిండియుండి యొకానొక
దినమున నాతఁ డిటునటు నడచుచు గాలిచేఁ గొట్టుకొనిపోఁబడుచున్న యొక కాగితపు
ముక్కను జూచి పట్టుకొని యందు వ్రాయబడియున్న దానిని జదువఁ బ్రయత్నించెను.
కాని యది సంస్కృతభాషలో వ్రాయఁబడియుండుటచేతను, నాతని కప్పటి కాభాష
రానందునను, దానిని జదువ లేకపోయెను. అది యుపనిషత్తులలోనియొకపుట యనియు
దానికి బ్రహ్మసమాజాచార్యుఁ డైనరామచంద్రవిద్యావాగీశుఁ డర్థము చెప్పగలడు గాన
నాతని నడుగవలసిన దనియు సంస్కృతభాషయందు కొంచెముపరిచయము గలవా రాత
నితోఁ జెప్పిరి. అంత నాతఁడు రామచంద్రవిద్యావాగీశుని ప్రార్థించి దానియర్థమును
దెలిసికొని యది తన కొకసందేశమును దెచ్చియుండుట నెఱింగి యమితానందము
నొందెను. అది యీశోపనిషత్తులోనిప్రారంభశ్లోకము. దాని నీక్రింద నుదహరించు
చున్నాను.

శ్లో॥ ఈశావాస్య మిదగ్ం సర్వం యత్కించ జగత్యాం జగత్
తేన త్యక్తేన భుఞ్జీథాః మాగృధః కస్యస్విద్ధనమ్॥

[జగత్తునందలిసర్వము నీశ్వరునిచే వ్యాప్త మై యున్నది. దానియందు మమత్వ
మును విడిచి యానందింపుము. ఎవరిధనము నపేక్షింపకుము.] ఈశ్లోకార్థము లాతని
హృదయమునఁ జక్కగా నాటుకొనెను. అమూల్యజ్ఞానరత్నములచే నలరారు నుపనిష
త్తులను కూలంకషముగ గ్రహింపవలె ననుకోరిక వొడమ, నాతఁడు వెంటనే సంస్కృతా
ధ్యయనము జేయ మొదలుపెట్టెను. దేవేంద్రనాథుఁడు బాల్యమున రామమోహనుని
గృహమునకు దఱచుగఁ బోవుచుండుట గలదు. అమితకీర్తివంతుఁ డగునాసంస్కర్త
బాలురతోఁ గలసి యాటలాడుట తనగౌరవమునకుఁ దగినది గాదని యెంచునిప్పటి పెద్దల
వలెఁ గాక, వారితోఁ గలసి యాటలాడుచుండెడివాఁడు. దేవేంద్రనాథుఁడు ద్వారక
నాథునిప్రథమపుత్రుఁ డగుటచే రామమోహనుఁ డాతని నధికముగఁ బ్రేమించుచుండెను.
ఆతఁడు ఇంగ్లాండునకుఁ బోవుటకుఁబూర్వము ద్వారకనాథునిగృహమునకుఁ జని
యాతనిని తదితరబంధుమిత్రులను వీడుకొని యాసమయమున నింట లేనిబాలదేవేంద్ర
నాథుని ప్రత్యేకము రప్పించి “నేను నిన్ను నాపవిత్ర మైనగద్దియకు నుత్తరకర్తగా
నియమించి పోవుచున్నాను” అనుసాభిప్రాయవచనములతో నాతనిని వీడ్కొనెను.

దేవేంద్రనాథునిమనమునందు మార్పు గలిగినదినమునకు పరిచ్ఛిన్నమై యుండిన యీవాక్యార్థము లాతని కాదినమునుండి నవీనవికాసమును గలిగించి రామమోహనుఁడు ప్రారంభించినసంస్కారమును సాగించుటకు మనస్సునందు దృఢనిశ్చయమును బాదుకొలిపెను.

నాటినుండియు నాతఁ డుపనిషత్తులలోనియమూల్యసత్యములను వ్యాపింపఁజేయుటకును, వానిని పరిశోధించుటకును గడంగి 1839 వ సంవత్సరము అక్టోబరుమాసమునం దొకసంఘము నేర్పఱిచెను. ఇదియే యాతఁడు మార్పును బొందినపిదపఁ జేసిన మొదటి పని. ఆసంఘమునందుఁ జేరినవారిలోఁ గొంద ఱాతనిసోదరులును జ్ఞాతులును తదితరబంధువులు నై యుండిరి. ఆసంఘము మొదట 'తత్త్వరంజని' యని పిలువఁబడుచుండెను. పిదప పండితరామచంద్రవిద్యావాగీశునిప్రబోధముచే నది 'తత్త్వబోధినీసభ' యని మార్పఁబడెను. ఇందు వారమున కొకసారి యుపన్యాసములు చదువఁబడి తర్కింపఁబడుచుండెను. ఇది మొదట యువజను లగుపదిమందిసభ్యులతో మాత్రమె ప్రారంభింపఁబడెను. కాని రెండుసంవత్సరములలో 500 ల మందిసభ్యు లందు చేర్పఁదగినంతటిశక్తితోను నుత్సాహముతోను నడపింపఁబడెను. కాలక్రమమున నది యనేకఘనులను సంపన్నులనుగూడ నాకర్షించెను. దీని కంతకును ప్రాణమైనవాఁడు దేవేంద్రనాథుఁడే. అందుఁ జేరినవారిలో వర్ధమానపురమహారాజాధిరా జగు మహాతబుచందుబహదూరును, నవద్వీపరా జగు శ్రీశచంద్రరాయలును, భూకైలాసపురాధినాథుఁ డగు శ్రీరాజా సత్యాశ్రమగోపాలును, ఉత్తరపరపురపరిపాలకుఁ డగు బాబూ జయకృష్ణముఖర్జీయును, ముఖ్యులు. వీరందఱు వంగదేశమున పేరుమోసినభూస్వాములు. ఆసమాజోద్దేశములను సర్వజనులకును దెలియఁ బఱచుటకై దేవేంద్రనాథుఁడు తత్త్వబోధినీపత్రికను బంగాళీభాషలో నడపసాగెను. అది యిప్పుడుసైతము మాసపత్రికగా నడపఁబడుచునే యున్నది. మతవిషయమై యాతఁడు జేసినప్రయత్నములయభివృద్ధితోఁ బాటు, బ్రహ్మసమాజముతో సంబంధము కూడ నాతని కధిక మగుచుండెను. అదివఱకు బ్రహ్మసమాజము క్షీణించుచున్న దని బెంగ గొనియున్న యావృద్ధాచార్యుఁ డైన పండితరామచంద్రవిద్యావాగీశున కిప్పుడు దేవేంద్రనాథుఁడు పెన్నిధి యబ్బిన ట్లుండెను. ఆతఁడు దేవేంద్రనాథుని నత్యంతాదరమునఁ జేర్చుకొని పూజ్యుఁ డగురామమోహనుఁడు నాటినయుత్తమమైన విత్తన మొకభక్తునియాత్మయందంకురించి మొలక లెత్తుచున్నది గదా యని యమితానందము నొందెను.

# ఆస్తికమతవ్యాప్తి

శ్రీ దుగ్గిరాల సూర్యప్రకాశరావుగారిచే

[రచింపఁబడి ఆంధ్రాస్తికమహాసభయందు చదువఁబడినది.]

అగ్రాసనాధిపా, సభాసదులారా!

1911వ సంవత్సరమున జరుపఁబడిన గణిలీప్రకారము చెన్నపురిరాజధానియందు **3,72,30,034** హిందువులును, **27,64, 467** మహమ్మదీయులును, **12,08,515** క్రైస్తవులును, **6,38,466** క్షుద్రదేవతారాధకులును, **27,005** జైనులును, **697** బౌద్ధులును, **489** పార్సీలును, **374** బ్రాహ్మలును, **71** యూదులును, **42** యితరమతములవారును కలరు. బౌద్ధులును యూదులును మనరాజధానియందు స్వల్పసంఖ్యాకులుగ నున్నను దేశాంతరములందు వారు విశేషసంఖ్యలుగ నున్నారు. బ్రాహ్మ లన్ననో భరతఖండ మందంతటను పదివేలమంది యైన లేరు. ఈరాజధానిలో లెక్కకు వచ్చిన **374** బ్రాహ్మలలో **113**మంది చెన్నపురియందును, **52** గోదావరిమండలమందును, **10** మంది ఉత్తరఆర్కాడునందును, గూడలూరు తంజావూరుజిల్లాలలో చెరియొకరును, 18 మంది తిరునల్వేలిజిల్లాలోను, **24**గురు మలబారుజిల్లాలోను, **155**గురు దక్షిణకన్నడమందును చూపఁబడిరి. గోదావరిజిల్లాలోని **52**మంది కాకినాడవాస్తవ్యులట. కావున, ఆంధ్రపరిశుద్ధాస్తికసభను జరుపుచున్న యీపురమునందు రావుబహద్దరు కందుకూరి వీరేశలింగము పంతులుగారు, నాళము కృష్ణారావుగారు సహితము జనాభాలెక్కలనుబట్టి బ్రాహ్మలు కారు. రాజమహేంద్రవరమునందు దొరతనమువారి లెక్కలనుబట్టి బ్రాహ్మమతాభిమానులే కాని బ్రాహ్మలు లేరని నమ్మవలసియున్నది. అటు లయ్యును, మీరీ దేవీ నవరాత్రిదినములలో నాంధ్రదేశమందలిపరిశుద్ధాస్తికమతావలంబకులను, తన్మతాభిమానులను రావించి వారిసహవాససాంగత్యమువలన నాత్మీయసంతోషముఁ బడయుటకు యత్నించుట శ్లాఘనీయము. **4,18,70,160**మంది జనసంఖ్య గల యీరాజధానిలో **374**మంది బ్రాహ్మ లేకార్యమును నిర్వహింపఁగల రని పలువురు తలపోయవచ్చును. వీరిసిద్ధాంతముల నెవ రాదరింతురు? వీరిబోధనలకుఁ జెవియొగ్గువా రెవ్వరు? కోటానకోట్ల

జనులలో వీరు జలకణములవలె నెవరిహృదయములను సిక్తము గావింపఁగల రని పలువురు లోపల శంకించుట నిశ్చయము. పదేడులక్రిందట నన్నుస్థానబ్రాహ్మసమాజికుఁ డొక్కడైన లెక్కకురాని మండలమున 52 లెక్కకు వచ్చుట నిరుత్సాహవిషయము కాదు. వ్రేళులు మడిచి లెక్కపెట్టఁజాలినంత యైన లేనిసమాజమువా రేమి చేయఁగలరో నే నిచటఁ దెలుప యత్నించెదను. నీటిబిందువులు చేరి మహాసముద్రము లగుచున్నవి. ఇసుక రేణువులచేరికచే భూమియు, సూర్యచంద్రతారకాగణములు నేర్పడినవి. సామాన్యులు చేరి చేసినస్వల్పవ్యాపారములవలన జాతీయచరిత్రములు, దేశీయౌన్నత్యము స్థిరపడుచున్నవి. ఈప్రపంచమునం దేదియు వ్యర్థముగ పోనేరదు. ప్రతిరేణువువలన నొకపని జరుగుచున్నది; ప్రతిపదార్థమువలన నొకప్రయోజన మున్నది. ప్రతివాని తలంపులు, ఊహలు, క్రియలు లోకమున కుపకారమునో, హానినో కావించుచుండును. ప్రతిమానవుఁడును తనవ్యాపారములవలన తనసృష్టికర్తకును, తనసంఘమునకు నుత్తరవాదిగ నున్నాఁడు. అట్టివానినడవడిక, మాటలు, ప్రవర్తనము వానికి దెలియకుండ తోడివారి కంగీకారములును, కొన్నివేళల ననంగీకారములు నగుచు, వారిప్రవర్తనమును మార్చుచుండును. మనచేయుప్రతికార్యమును సంఘమువారు వేయికన్నులఁ గాచుచు, మన నడతను కనిపెట్టుచు, వారు జాగరూకులై యుందురు. కావున మనచేయుపనులన్నియు గాలికి కొట్టుకొనిపోవుచున్న వని తలంపరాదు. ఇతరులవ్యాపారవర్తనములవలన మనమును, మనచర్యలవలన నితరులును, తమతమయభిప్రాయములను నమ్మకములను గుర్తెఱుఁగకుండ స్థిరపరచుకొనుచుందురు. రాజమహేంద్రవరమున స్థాపింపఁబడినప్రార్థనసమాజమువలన నిచటిజనులమతాభిప్రాయములు, నీతివర్తనము, ధర్మబుద్ధి మొదలగునవి కడచిన 34యేండ్లలో కొంతవఱకైనను మారలే దని తలపోయువా రుండుట యసంభవము. ఒక చిన్నవిత్తనమును నాటినపక్షమున నది కొన్నియేండ్లకు గాని మహావృక్షముగ నెదుగదు. ఏకాంతముగ నొకచోట నొకమహానుభావుఁడు పల్కినయొకమాటవలన, కొందఱు తమ ముఖ్యస్నేహితులవద్ద చేసినపనులవలన ప్రపంచమంతయు తారుమా రైనది. పాలస్తీను దేశమున నొకవడ్రవానికొడుకు విద్యావిహీను లైనతనశిష్యులకు గొందఱకు చేసినబోధనలకు ఫలితముగ భూభాగమంతయు మోదఖేదములకు గురి యగుచున్నది. అరబ్బీయెడారులలో నొకసామాన్యుఁడు పల్కినమాటవలన మహమ్మదీయమతము, మహమ్మదీయరాష్ట్రము లేర్పడినవి. అటులనే 1878సంవత్సరమునం దీపట్టణమున కొందఱువిద్యార్థు

లను సభ్యులుగఁ జేర్చి యొక తెలుగుపండితునిచేత నారంభింపఁబడిన ప్రార్థనాసమాజము ఆంధ్రదేశమునందు తనపటుత్వమును క్రమముగా చూపఁగల్గుచున్నది. దీనిని పలువురు పాటింపలేకున్నారు.

ఈశ్వరునిపితృత్వమును, మానవునిభ్రాతృత్వమును నమ్మెడుమతము స్వమతపరమత భేదమును పాటింపదు. అన్నిమతములందలియుత్తమసిద్ధాంతములు దాని కంగీకారములే యగును. సత్య మెచ్చట కానఁబడినను దాని నది యాదరించును. ఇతరులు తరంగములలోఁ బడి కొట్టుకొనుచుండ, సత్యమతావలంబకులు ఒడ్డున నిసుకపై కాలిమోపి నిలువగల్గుదురు. వా రొకదేవుని నమ్ముటయు, ఆతఁడే లోకపిత యని సంభావించుటయు, ఆతఁడు సత్యజ్ఞానము నందఱకు నన్నికాలములందును ప్రసాదించుచున్నాఁ డని విశ్వసించుటయు, వారి కట్టిస్థైర్యము నిచ్చుచున్నవి. ప్రతిమానవునియందు నీశ్వరాంశ కల దనియు, నీదేహము పవిత్రబ్రహ్మమందిర మనియు, దానిని మానవుఁడు తనయజ్ఞానము చేతను, దుస్సాంగత్యదుర్వ్యాపారములచే నపవిత్రము కావించుచున్నాఁ డనియు, ఆత్మ పరిశుద్ధ మైన దనియు, స్వర్గనరకములు మనల నంటియే యున్న వనియు, మృత్యువు మనకు స్నేహకోటిలోనిదే యనియు, బోధించుమతము పలువురకు సులభబోధ్యము కాకుండుట వింత కాదు. కోటానకోట్లప్రజలకు మృత్యువు భీకరమృగమునంటిది. నరకభయము సదా వారిని పీడించుచున్నను, అది వారివర్తనమును చక్కపరుప సమర్థము కాఁజాలకున్నది. ఈబ్రాహ్మమతధర్మము లింతవఱకు మందిరాంగణములను దాటి పోకుండుటవలన పలువురకు నవి సులభముగఁ దెలియకున్నవి. పరిశుద్ధాస్తికమతము భూతకాలవిషయచింతనమునకుఁ గాని, భావికాలప్రవర్తనమునకుఁ గాని ప్రాశస్త్యము నీయక, ప్రస్తుతమున ప్రతివాఁ డేరీతిని సంచరింపవలెనో వాని కెద్దిగత్యంతరమో దానిని సూచించుచున్నది. కావున ప్రతియాస్తికుఁడును భగవంతుని నిహమున, నీజన్మమున, ప్రతినిముషమున, ప్రతివ్యాపారమునందు ప్రత్యక్షుని జేయుటకుఁ బాటుపడవలెను.

హిందూదేశమున పుట్టిపెరిగిన మనము వేదములను నమ్మము; పురాణములను నమ్మము; ఉపనిషత్తులను నమ్మము; సర్వమతసారముకొఱకు కాలము వ్యర్థపుచ్చుచు, దేనిని తెలియక భ్రష్టుల మగుచున్నా మని పలువురు తలఁచుచున్నారు. ఇది యెంత మాత్రము సత్యము కాదని మీ రెఱుగుదురు. మామిడిపండులోని టెంకను నమలి మ్రింగలేదు గనుక మామిడిపండును తినలేదనవచ్చునా! కరుబూజపండులోనిగింజలను పారవే

నవాఁడొ పండును పారవేసినవాఁ డగునా! ఒక కావ్యమునందు కొన్నిగణదోషములు, సంధిదోషము లున్నవి గనుక వాని నిగ్రహించినవాఁడు కావ్యమందలిగుణములను గ్రహింపక కవిని నిరసించినవాఁడు కానేర్చునా! అటులనే ఆస్తికమతావలంబకులును వేదపురాణేతిహాసగీతాదులలో సహేతుకములుగ లేనివిషయములను విశ్వసింపకున్నమాత్రాన, వారు వానిపై విముఖత గలవా రనుట న్యాయము కాదు. రామమోహనుఁ డాదిగ బ్రహ్మమతావలంబకు లెల్లరును మనపురాతనమతగ్రంథములం దాదరముగలవా రనుట నిర్వివాదాంశము. పూర్వకాలమునందు వానికసమానగౌరవము, వానిలోనిప్రతియక్షరమునకు పవిత్రత గలిగియుండెను గనుక, వానినే పూజింపవలెనని వారు నమ్మరు. వేదములు ఉపనిషత్తులు మిక్కిలి పవిత్రగ్రంథము లనియు వానిపఠనమువలన నాత్మశాంతి గలుగు ననియు గ్రహించి నమ్ముచు, నవి యీశ్వరదత్తపుస్తకము లని మాత్రము వారంగీకరింపరు. మనమతజ్ఞానాభివృద్ధికి నీశ్వరతత్త్వగ్రహణమునకు మనపూర్వమతగ్రంథములందే సర్వసాధనము లున్నందున మన మిపుడు క్రొత్తగ దెలియజాలినది లేదని చెప్పెడివారితో బ్రాహ్మ లేకీభవింపరు. అటు లయ్యును తమజ్ఞానమే హెచ్చుగ నున్న దనియు, మనపూర్వులందఱు మూఢు లనియు, తామే జ్ఞాననిధుల మనియు తలపోయువెఱ్ఱులు బ్రాహ్మలలో లేరు. పూర్వులజ్ఞానమే, వారిసాధనమార్గమే, వారిభక్తిపారవశ్యమే, వారిస్వార్థత్యాగమే వారివైరాగ్యమే బ్రాహ్మల కిపుడు ప్రతినిముషమునందును మార్గదర్శకములుగ నున్నవి. అట్టిపూర్వవిషయగౌరవమును ప్రస్తుతకాలోచితవిషయములతో జతగూర్చుటవలన బ్రాహ్మమతమునకు స్థైర్యము క్రమముగ వచ్చుచున్నది. పూర్వపుమార్గములే మంచివని నమ్మి వానిని నిలుపఁ బూనువారును, అవి గర్హ్యము లని కేవలనూత్నమార్గములనే యవలంబింపఁదలచినవారును కడకు నిరుత్సాహు లగుదురు. ఒకవంక నార్యసమాజికులును, ఒకవంక క్రైస్తవమిషనరీలును, వేఱొకవంక మహమ్మదీయులును, ఒకమూల వేదాంతులును తమసిద్ధాంతములను సాధ్యమయినంత విస్పష్టముగ, సహేతుకముగ, మనదేశమున బోధించుచున్నారు. వీనిలో నెద్ది తుద కీదేశీయుల కాదర మగునో పరమేశ్వరునకె యెఱుక. ఈదేశమునకు పునరుజ్జీవము మతసహాయముచేత గాని మరియొకవిధమున దుర్లభము. జన్మమృత్యువిషయములందు నిశ్చితాభిప్రాయములు లేక భీతావహులై యున్నవారు లౌకికవ్యాపారములను పూనికతో తుదముట్టింపఁజాలరు. వారిప్రయత్నములు జయప్రదములు కా వని చెప్పరాదు; ఫలితము దృశ్యాదృశ్యమై స్థిరముగ

నుండదు. అట్టివారియత్నములు నిర్విఘ్నముగ సాగుచున్నంతవఱకు వా రుత్సాహ పూరితులై యుందురు. కొంచెమడ్డము వచ్చినపుడు, వారు నీరు లేనిచెరువులోని చేపలవలె బయలుపడుదురు. సర్వమునకు పరమేశ్వరుని నమ్మినవారు తమశ్రమకుఁ జాలినఫలము లభింపనందునకు తొందరపడినను, తా మింకను వాదనములతోనే కాలము గడుపవలసివచ్చినందుకు లేశము వగవరు. ముప్పదినాలుగేండ్లనుండి విరామము లేకుండ చేయుచున్నవాదన, బోధన, ప్రార్థనలబలముచేత 52 మంది బ్రాహ్మలు గోదావరిమండలమున లెక్కకు వచ్చిరి. ప్రతికక్షులు దీనిని విని నవ్వవచ్చును; నిరర్థక పదబాహుళ్యములైనదీర్ఘ వ్యాసములను పత్రికలలో వ్రాయవచ్చును. మనమండలములో బ్రాహ్మఁడ నని బహిరంగముగ చెప్పుకొనఁగల్గినప్రతివానివెనుక 100 మందికి తక్కువ కాకుండ ప్రేరకులును, అనుమోదకులు కల రనుమాటను వారు మఱచుటవలన వారు పరి శుద్ధాస్తికమతావలంబకులను కేళిచేయుటకు సాహసింతురు. నాచెప్పినదాని కీసభయే ప్రత్యక్షనిదర్శనము. పరిశుద్ధాస్తికమతావలంబకులు మ్యూనిసిపలువోటర్లవలె దినదినము మాటలను మూట కట్టువారు కారు. వారు దినమున కొకమాదిరిగా నేఁ డొక యాంగ్లేయ సరస్వతితోను, రే పొకయమెరికాభారతితోను, మూఁడవనాఁడు చీనాశిఖండితోను, కలిసి కేకలువేయుచు తమతిమపాశ్రిస్త్య. మానాఁటిసభ్యులపట్టికను చూచి నిరూ పించరు. వారిమతము మానవున కాజన్మాంతము తోడ్పడునదిగ నున్నది. అట్టిమతమును దేశమందలియందఱు నవలంబించినపుడే, దేశౌన్నత్యము సాధ్యమగును. కష్టకాలమునందు ప్రతిమానవుఁడును పరమేశ్వరుని నేకాంతముని శరణుజొచ్చి ధైర్యోత్సాహపూరితుఁ డగురీతిని, దేశప్రజ లందఱును దేశోపద్రవము సంభవించినపుడు, ఒకపరమేశ్వరుని నమ్మి యాతనితోఁ దమదుశిఖదైన్యములను విన్నవించుకొనుకాలము వచ్చునపుడే భరత వర్షము గౌరవాస్పద మగును. ఏప్రజలును సర్వదా జయమునే కాంచుచు నైశ్వర్యము లలోఁ దులదూగరు. జాతీయౌన్నత్యము నపేక్షించువారు మతౌన్నత్యమునకు ముందు పాటుపడవలయును. మానవునిసర్వవ్యాపారములను న్యాయమార్గానుసరణముగ నడుపఁ జాలినమతమును భరతఖండ మపేక్షించుచున్నది. పౌరాణికహిందూమతమువలన నది సాధ్యము కాదు. ఎల నన, పెక్కండ్రు దాని నవలంబించుచున్నట్లు పైకి చాటుచున్నను వారిచర్యలను కనిపెట్టినయెడల వారిది నామమాత్రాభిమాన మని మీకు బోధపడఁగలదు. వేదాంతులు లోకము నంతయు జయింపఁగల మని నమ్ముచున్నను, వారును వర్ణభేదముతు

పాటించుచునంతవఱకే, కాణాద గౌతమ పతంజలుల సిద్ధాంతములు వినువారికి రంజకములుగ నుండును. ఆయుధశాసననిర్బంధమును తమకును వర్తింపఁజేయు డని కోరునట్టిహిందూమతాభిమానులగు యూరపియనులు కనబడనట్టుల, సంసారధర్మములను నడపుచు వర్ణాశ్రమభేద మక్కఱ లే దని చెప్పునట్టివేదాంతులు లేరు. వారు సన్యాసులై కాషాయవస్త్రములను దాల్చి వర్ణభేదమును పాటింపకుండవచ్చును. దానిని తీవ్రముగ బోధింప నారంభించి రేని, వారికి ఖండాంతరములందువలె వంటకూటియిండ్లప్రసాదమే గాని మనుకర మైన మన దేశమున దొరకదు. క్రైస్తవమతము ధనమును విచ్చలవిడిగ వెచ్చించుచున్నది; ఆమతవ్యాప్తికొఱకు జీవములను ధారవోయుజీవగాండ్రు దానిలో పెక్కండ్రు గలరు. మానవసేవను వారు మనకు క్రియారూపకముగ నిత్యము నేర్పుచున్నారు. కాని సామాన్యక్రైస్తవమతబోధకు, మనపురాణమతబోధకు లేశము భేదము లేకుండుటవలన నది పామరజనులను మాత్రమే మరలింప సమర్థమగుచున్నది. నీతిబోధయామతమం దెక్కువగ నున్న దనుట వివాదాంశము. బౌద్ధమతి మీ దేశమందు నామమాత్రావశిష్ట మయ్యెను, దానినీతిసారమంతయు హిందూమతములు గ్రహించినవి. క్రైస్తవమతము కొనియాడుధర్మములు హిందూమతమందును గలవు. అది గర్హించెడి యాచారములను హిందూమతము గర్హించినది. ఆమతావలంబకులలోకన్న హిందూమతావలంబకులలో స్వార్థపరిత్యాగులు పెక్కండ్రు బయలుదేరుచున్నారు. క్రీస్తుయొక్క యాధిక్యతను, గౌరవమును, సన్మార్గము క్రైస్తవులకన్న హిందువులే పలువురు చక్కగ నెఱుఁగుదురు. కావున క్రైస్తవమహమ్మదీయమతములు పురాణశైలిని పామరజనులకు మాత్రమే సమ్మతము లగును.

వేదాంతవిషయములందు హిందూవేదాంతగ్రంథములందలి యుత్తమబోధనలు, సిద్ధాంతములు; నీతిబోధనలందు బౌద్ధమతబోధనలు; మానవసేవ, ఋజువర్తనములందు క్రీస్తుబోధనలు; ఏకదైవవిశ్వాసమునందు మహమ్మదుబోధనలు ఆస్తికుల కంగీకారములు. భక్తులచరిత్రములను, మార్గములను గౌరవించుటవలన పురాణపురుషులు వందనీయులు; వర్ణాశ్రమభేదము లీశ్వరభక్తులపట్ల ననావశ్యక మని నమ్ముటవలన ఆస్తికులు దేవుని పితృత్వము నంగీకరించుచున్నారు; సత్యాన్వేషణపరతవలన ప్రకృతిశాస్త్రపరిశోధనలు మతవిశ్వాసమును భంగము గావింపఁజాల వని వారు నిరూపించుచున్నారు; ఇట్టియాస్తికమతము భరతఖండమునకు తరణోపాయ మగు నని యూహింపఁదగియున్నది. దాని

# ఆస్తికమతవ్యాప్తి

యీయావశ్యకమును నాగరికత గల యెల్లదేశములవా రిప్పుడు కనిపెట్టుచున్నా రనుటకు సర్వమతములప్రతినిధులు కలిసి మతవైషమ్యములను నామమాత్రావశిష్టము గావించి సోదరభావముతో సభలను జరపుటయే తార్కాణము. అట్టిసభలలోఁ జేరి వాదప్రసంగములు చేయువారు క్రైస్తవ, హైందవ, మహమ్మదీయ, బౌద్ధ, జైన, బ్రహ్మసమాజాదిమతప్రతినిధు లైనను, ఈశ్వరభక్తులు గాని, భిన్నమతావలంబకులు కారు. క్రైస్తవమతమందు మెథొడిస్టు (Methodists) లను శాఖవారు కలరు. ఆశాఖను స్థాపించిన వెస్లీ యొకనాఁడు స్వర్గమునకుఁ బోయి యచటివిచిత్రములను చూచుచున్నట్టు కలను గనెను. అప్పు డతఁ డచట క్రైస్తవు లున్నారా యని యడుగగా లేరని బదులు చెప్పిరట. మెథొడిస్టు (Methodists) లయిన నున్నారా యని యడుగగా లేరని బదులు చెప్పిరట. అటు లయినచో నీస్వర్గమునం దెవ రుందు రని వెస్లీ యడుగగ, నిచట నీశ్వరుని నమ్మినభక్తు లుందు రని తెలిపిరట. అంతలో నాతనికి తెలివి వచ్చి మేల్కనెను. వెస్లీకి స్వప్నమునఁ దెలుపఁబడినవిషయము జనులలో వాస్తవమైన మతజ్ఞానాభివృద్ధి యైన కొలఁది, భూలోకస్వర్గమునందు మతవిషయములలో బ్రత్యక్షమగుచున్నది. దీనిని పాటింపనివారు, పాటింపనొల్లనివారు విద్యార్థులలో ననేకులు కలరు. ఇప్పటిస్థితిగతు లెట్లున్నవో, మనదేశీయులు మతవిషయముల నెట్లు నడుచుకొనవలెనో యించుక యోచింతము.

కొన్నిశతాబ్దములనుండి హిందూమహమ్మదీయమతముల కీదేశమున సంబంధము కల్గియుండెను. దాదాపుగ వేయేండ్లనుండి దక్షిణహిందూస్థానమున క్రైస్తవమతము నాటుకొనియుండెను. ఆమతబోధనలఫలితముగ మధ్వమతమునందు ద్వైతసిద్ధాంతము ప్రవేశించె నని తలపోయువారు కలరు. ఉత్తరహిందూస్థానమునందు, నానకు, కబీరు మొదలగువారు మహమ్మదీయమతసంపర్కమువలన హిందూమతమును సంస్కరింపఁ బూనుకొనిరి. పందొమ్మిదవశతాబ్దమువఱకు చేయఁబడినప్రయత్నము లన్నియు నూతన హిందూమతశాఖలను స్థాపించుటకొఱకై యుండెను. అన్యమతసారమును గ్రహించి నానావిధమతావలంబకుల నేకమనస్కులను చేయుటకుఁ దలపెట్టినవాఁడు బ్రహ్మసమాజస్థాపకుఁడు. క్రీస్తుమతమందలితత్త్వమును విడనాడి, క్రీస్తును దేవునిగా నారాధించుట మాని పరమేశ్వరుఁడే లోకకర్త, భర్త యని నమ్మెడిక్రైస్తవశాఖ యొకటి యప్పటికే యూరపుఖండమున బయలుదేరినది. పందొమ్మిదవశతాబ్దమువఱకు ప్రపంచమందలి భిన్నజాతులవారు, మతములవా రొకరి నొకరు చక్కగ నెఱుఁగిరి. భాష, భక్తి, భోజనము

బట్టకట్టు, ఆచారములు, దేశపరిపాలనావిధము మతశాస్త్రము నిర్ణయించుచుండెను. దానివలన ప్రతిదేశప్రజలును తా మితరులతో కలియకుండుటచే తమయాధిక్యతను ప్రమాణముగ నెంచుచుండిరి. ధూమనౌకలు ధూమశకటములు బయలుదేరి దూరమును చాలవఱకు రూపుమాపినవి. విద్యుచ్ఛక్తిసహాయముచేత దూర మనుమాట గ్రంథస్థ మయ్యెను. కావున నీకాలమున నెవ్వరు నొంటరిగ నితరులతో జోక్యము లేకుండ నుండజాలకున్నారు. సాలెవాని పడుగును పేకను చేర్చి మగ్గముపైన బట్టను దింపినరీతిని, వర్తకపుటోడలు మానవకోటిని కలుపుచున్నవి. పూర్వకాలపు బేహారులు మణులను, లోహములను, పరిమళద్రవ్యములను, దుకూలములను మాత్ర మితరదేశములకు గొనిపోవుచుండిరి. వానిని ధనవంతులు మాత్రమే కొనఁగల్గుటవలన నాయాదేశములందలి జనసామాన్యమునకు వాని వలన ననుకూలప్రతికూలములు లేకుండెను. ఇప్పు డొకదేశమున గలప్రతివస్తువు అన్యదేశములకు బోవుటయు, నచటివస్తుచయమంతయు రెండవదేశమునకు వచ్చుటయు, పేదలు ధనికులు వానిని సమముగ నుపయోగింపఁగల్గుటయు సాధ్యమగుచున్నది. యంత్రసహాయముచేత రాజపుత్రస్థానపు టెడారిలో మండువేసగిని చల్లగ నివసింపఁగలము; హిమవత్పర్వతశిఖరమున దేహమున చెమట పుట్టింపఁగలము. యూరపు అమెరికాఖండములందలి ప్రసిద్ధపట్టణములలోని మందిరములు, ఇండ్లు, కుటీరములవంటివి కలకత్తా, బొంబయి, చెన్నపురియందును, నీలగిరి, సిమ్లా, డార్జిలింగుపర్వతశిఖరములందును కానవగును. హిందూదేశపు వర్తక, వృత్తి, వాణిజ్యములందు యూరపుఅమెరికాఖండములలోనియంత్రములే యుపయోగింపఁబడుచున్నవి. ప్రతిదినమున హిందువు లయిదుఖండములలో జరుగుచున్న మత సాంఘిక, రాజకీయవిషయములందలిమార్పులను వార్తాపత్రికాముఖమునఁ జదివి గ్రహించుచు, నచటిప్రజలతో సమసుఖదుఃఖు లగుచున్నారు. ఇతరదేశభాషాగ్రంథములను చదివి వానిపట్ల మనశ్రద్ధను అభిమానమును వేయివిధముల వెల్లడించుచున్నాము. మనభాషల నితరదేశీయు లటులనే నేర్చుచు, మనగ్రంథములను చదువుచు, మనమత ధర్మములను శోధించుచున్నారు. యంత్రసహాయముచేత సాధ్యమయినసామీప్యము వలన అజ్ఞానము, విద్వేషము, అసహనము తొలగిపోయి, సానుభూతి, ప్రేమయు, వానిస్థానము నాక్రమింప దొడగినవి. విద్యావ్యాప్తి, వర్తకసంబంధము, గమనాగమన సౌకర్యము చేరి, పూర్వము రాక్షసులుగ పరిగణింపబడినవారిని దేవతాంశసంభూలను గావించినవి. పూర్వకాలపుమత్సరవిద్వేషములలో మతద్వేషము ప్రబలముగ నుండెను.

# ఆస్తికమతవ్యాప్తి.

పౌరాణికహిందూమతముకన్న పౌరాణికక్రైస్తవమతమే మతముపేరిట నాగరికులను దాక్షిణ్యశూన్యుల గావించి, ఘోరకృత్యములను వారిచే చేయింపగల్గినది. ఈశ్వరప్రీతికై వివిధమతములవా రన్యోన్యద్వేషభావ మూని ప్రాణహింస జేయుచు, ప్రజానాశనము గావించుచుండిరి. ఇట్టివిపరీతములు నశించి, మతముతో ప్రసక్తి లేక, కష్టకాలమున మానవకోటి యెల్లరును భ్రాతృసమాను లనుజ్ఞానము ప్రబలుచున్నది. హిందూదేశమును క్షామము పీడించుచున్నయెడల అమెరికా, ఇంగ్లండు, జర్మనీలనుండి అక్రైస్తవులప్రాణ రక్షణముకొఱకు ధనధాన్యసహాయ్యము వచ్చుచున్నది. సిసిలీద్వీపమునందు భూకంపము, జపాన్ దేశమున యుద్ధము, జనులను పీడించినయెడల హిందువులు ధనము నంపుచున్నారు. ముక్తిసైన్యమువారికి పారశీలు వితరణముగ ధనము నొసగుచున్నారు. ఇటుల నన్యమతములవారికి నన్యోన్యసహాయ్యము సాధ్యమగుటకు నన్యమతసహనమే ముఖ్యకారణము. ప్రతిమతమునందు నుత్తమధర్మములు సిద్ధాంతములు కల వనియు, నాస్తికులు సహితము నీతిబద్ధులు, దయార్ద్రహృదయు లనియు, సత్యమును పరమేశ్వరుఁడు సమముగ నందఱకు సర్వదా తెలుపుచున్నాఁ డనియు భిన్నమతావలంబకులు గ్రహించుటవలన, లోకమునం దాస్తిక్యము కొన్నాళ్లకు సర్వసమ్మతమై కాలస్థలభేదములనుబట్టి తా మేపేరను పిలువఁబడుచున్నను, అందఱును ఆస్తికుల మని చెప్పుకొనునట్టికాలము వచ్చుట నిశ్చయము. రాజమహేంద్రవరమున బయలుదేరి గోదావరిజన్మస్థానమును కనుఁగొనుటకు జేయు ప్రయాణమున మార్గమధ్యమున శబరి, తాళి, ప్రాణహిత, వైనగంగ, పైనగంగ, వరద మొదలగునుపనదులు కానఁబడును. వానిలో ననేకములు జీవనదులు. వానియుదకములు ప్రాణులకు, సస్యములకు సమముగ నుపయోగకరములు. నాసికవద్ద పుట్టినయాచిన్న గౌతమీప్రవాహమున నాయుపనదు లన్నియు కలిసి ధవళగిరికడ కామహాప్రవాహము వచ్చునప్పటి కది యారుమైళులవెడల్పు గలిగి, దాదాపుగ నెనిమిదిలక్షలయకరముల భూమిని సస్యాఢ్య గావించుటకు సహాయపడుచున్నది.

సర్వాంతర్యామి యయ్యు, హృద్గతుఁడై యున్నపరమేశ్వరుఁ డొక్కఁడే లోకమును సారవంతము ఫలవంతము గావింపఁజాలిన యఖండగౌతమీప్రవాహ మనియు; ఆతని గ్రహించి యుపనదీజన్మస్థానమునకు పోక యాతనికడ కేగుటే నాసికకు పోవుట యనియు; భిన్ననామములతో భిన్నరాజ్యములందు భిన్నప్రజలచేత నాదరింపఁబడి యవలంబింపఁబడుచున్నమతము లన్నియు నామహాప్రవాహమున నుపనదులవంటి వనియు;

నాయుపనదులు మాతృపరివాహమునఁ గలియునందాక వానికి స్వస్థత లేనట్లు, భిన్నమతములలో దూరదృష్టి కలవారు భేదములను పోనాడి సత్యస్థాపనముకొఱకు శ్రమపడి కృతకృత్యు లగుచున్నా రనియు మన మనుభవమువలన తెలియుచున్నాము. సంకల్పము మహత్తర మైన దయ్యు, పురుషప్రయత్నమునకు విఘ్నములు పెక్కులు గాన, వాని వోర్చుటకు జంకక పూనికతో శక్తికొలఁది పాటుపడుచున్న యాంధ్రదేశవాసు లగు ఆస్తికులకు భగవంతుఁడు తోడ్పడి యిచట మానసికారాధనము దిటవుగ పాదుకొను నటుల ననుగ్రహించును గావుత. ఓం శాన్తిః.

# మానవసేవ.

మత సంఘ పరిశ్రమ భాషావిషయములఁ జర్చించు

## సచిత్ర మాసపత్రిక.

రాజమహేంద్రవరము.

పత్రికాసంపాదకులు — నాళము కృష్ణారావు, సత్యవోలు అప్పారావు.

మ. గరిమన్ స్వర్ణ మనేకభూషణము లై గన్పట్టుచందంబునన్
బరమాత్ముం డఖిలప్రపంచమయుఁడై భాసిల్లు గావన్ జరా
చరరూపోజ్జ్వలసర్వభూతములకున్ సంప్రీతి గావించుచున్
నిరతిన్ మానవసేవ సర్వజనముల్ నిత్యంబు సేయం దగున్.

భూమండలమున మనభరతఖండము తక్క తక్కిన దేశము లెల్ల నాగరికాగ్రగణ్యము లై సమస్తసౌఖ్యములతోఁ దులతూగుచు భూలోకస్వర్గములో యన భాసిల్లుచున్నవి. నిన్న మొన్నటివఱకును గన్నులు దెఱవని విదేశీయులు తమ గాఢనిద్రనుండి మేల్కాంచి యొక్కపెట్టున మహోన్నతదశ నందుచున్నారు.

అనేకశతాబ్దములకుఁ బూర్వమే లోకపూజ్యు లగు మహర్షులచేతను, జగద్విఖ్యాతయశు లగు చక్రవర్తులచేతను, దేశభక్తు లగుప్రజలచేతను ప్రకాశించుచు సకల లోకగురుపీఠము నధిష్ఠించిన మన భరతవర్షము నేఁడు కళావిహీన మై యధఃపతిత మగుచున్నది.

అశేషశేముషీధురంధరు లగు దేశబంధు లహోరాత్రములు శ్రమపడి సముపార్జించిన జ్యోతిశ్శాస్త్రము గగనకుసుమ మైనది. వైద్యశాస్త్రములు మందున కైనఁ గానరాకున్నవి. శిల్పములు స్వల్పములు లైనవి. చేతిపనులు చేజారిపోయినవి.

అజ్ఞానవ్యాధిగ్రస్త మై ప్రాణమాత్రావశిష్ట మై యున్న మనదేశదేహమును సమయసముచితోపాయసిద్ధౌషధసేవనంబున నారోగ్యయుక్తముగఁ జేయక కతిపయకాల ముపేక్షించితిమేని యపాయము సంభవించును. కావున మనయార్యసంస్కృతమును సముద్ధరింపవలయును. మనయాచారముల సంస్కరించుకొనవలయును. సారస్వతము నుజ్జీవింపఁ జేయవలయును. ప్రకృతిశాస్త్రముల బలపరచుకొనవలయును.

ఇవ్విధమున మానవసేవ సేయవలయు ననియె యీ 'మానవసేవను' నెలకొల్పినారము. మానవసేవయె దేశసేవయు, దేశసేవయె యీశ్వరసేవయుఁ గావున దీనిం జేపట్టి మీపట్టివలెఁ బోషించుభారము మీపయిం బెట్టినారము.

64 పుటలను గలిగి, చిత్రపటశోభితమై విలసిల్లు నీపత్రిక సర్వజనసులభముగ నుండునట్లు సంవత్సరమునకు రు 3 లు మాత్రమె చందా నేర్పరచినారము. అభిమానులకు రు. 5 లు; పోషకులకు రు. 10 లు; రాజపోషకుల యాదరము వారి యనుగ్రహాధీనము.

మానవసేవాకార్యస్థానమున వెలకు దొరకు గ్రంథములు.

1. కబీరు.—(ఇందు చరిత్రాంశము వచనముగను, ఉపదేశములు పద్యములుగ నుండును.) అత్తిలి సూర్యనారాయణగారిచే రచియింపఁబడినది. 0—2—0

2. బంగాళాదుంప.—నిడదవోలు వేంకటరావుగారిచే రచియింపబడినది. 0—2—0

3. అగ్గిపెట్టెలయంత్రశాల.— కందుల శ్రీమన్నారాయణగారిచే రచియింపబడినది. 0—4—0

4. లోకపావనశతకము.— (ఇందలి పద్యములు భక్తిరసము నొలికించును) ఆదిపూడి సోమనాథరావుగారిచే రచింపబడినది. 0—2—0

5. కోటిలింగశతకము.— (రామలింగేశశతకము ననుసరించి వ్రాయబడినది. ఇందలిపద్యములు నీతిని దేశభక్తిని పురికొల్పును.) సత్యవోలు అప్పారావుగారిచే రచియింపబడినది. 0—3—0

6. స్త్రీలయెడ మనము గావించు పంచమహాపాతకములు. నాళము కృష్ణారావుగారిచే రచియింపబడినది. 0—1—0

7. వీరమతి:—(వీరరసప్రధాన మైన యేడంకముల నాటకము. ఇందు దేశాభిమానము, స్వార్థత్యాగము, స్త్రీసాహసము ప్రదర్శింపబడును.) మంగిపూడి వేంకటశర్మ, ముట్నూరి వేంకటసుబ్బారాయుడుగార్లచే రచియింపబడినది. 0—10—0

8. భా ర తీ య స ం దే శ ము:— (స్వదేశాభిమానమును, విదేశయాత్రవలని ప్రయోజనములను వెల్లడించు నొక భాణము.) కవులకొండల వేంకటరావుగారిచే రచియింపబడినది. 0—1—6

9. భ క్తి త ర ం గి ణి:—(ఇందు భగవద్భక్తి, దేశభక్తి, మానవసేవ మున్నగువాని గూర్చినపద్యములు గలవు) 0—2—0

## కాకినాడ, మనోరంజనీకార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు.

| | రు | అ |
|---|---|---|
| చిత్రాభ్యుదయము | 1 | 0 |
| ఢిల్లీసామ్రాజ్యము | 0 | 8 |
| సుభద్రార్జునీయము | 0 | 12 |
| ఉన్మత్తరాఘవము | 0 | 2 |
| ఆంధ్రభగవద్గీత | 1 | 0 |
| ఆంధ్రచంద్రాలోకము | 0 | 4 |
| ఋతుసంహారము | 0 | 3 |
| శృంగారతిలకము | 0 | 1 |
| లక్ష్మీసంవాదము | 0 | 1 |
| జ్ఞానోదయము | 0 | 4 |
| బృహద్వాశిష్టము లేక శివరామదీక్షితీయము | 1 | 8 |
| ఆంధ్రభగవద్గీత | 0 | 4 |
| శ్రీవచనభూషణము | 0 | 12 |
| బాలార్చనావిధి | 0 | 8 |
| బాలాసహస్రనామావళి | 0 | 1 |
| సూర్యాష్టోత్తరశతనామావళి | 0 | 1 |
| వేశ్యాకులధర్మచంద్రిక | 0 | 6 |
| పర్వతసందర్శనము | 0 | 2 |
| ప్రశ్నోత్తరజీవకళావిర్భావదీపిక | 0 | 1 |
| కుక్కుటేశ్వరశతకము | 0 | 1 |
| లోపాముద్రచరిత్రము | 0 | 1 |
| ప్రబోధతారావళి | 0 | 1 |

4 అణాలు కిమ్మతునకు లోబడు పుస్తకములు వి. పి. గా బంపబడును.

## '. SUBBAROY, Ayurvedic Pharmacy.

## Sir Venkatesa Perumolkoil, Sannathy, TANJORE

కస్తూరి చేర్చిన లావండర్ వాటర్:—మాయొక్క ఔషధశాలయందు చేయబడి
ంక్కలి సుఖమైనద్రవ్యం. సీమలోనుంచి రప్పించి అమ్మేటటువంటి వస్తువుకాదు.
ుంటివార్లనున్ను మైకపరిచేటటువంటి సువాసన గలిగినది. వస్త్రములకు వుప
ంగించినా ఇంపైన సుగంధమును నిచ్చును. యీసుగంధమును 4 బొట్లు వుపయోగించి
గాని అంగళ్ళయందు సాధారణముగా అమ్మేలావండర్ వాటర్‌ను 20 బొట్లు వుప
ంగించిన యెటువంటి సుగంధముండునో దానికన్న జాస్తిగాను మాయొక్క లావండ
ాటర్ మనోరమ్యమైన సువాసనను ప్రబలింప జేసేదిగాకుండా మరిన్ని వుపయో
చిన వార్లచుట్టును చాలాసేపు పరిశుద్ధమైన పరిమళమును ప్రబలింపజేసును. ½ అవు
 సీసాలయందు విక్రయించబడును. కరీదు సీసా 1-కి అణాలు 9. వి. పి. కర్చు
మొదలు 6 సీసాలవరకు అణాలు 5 ప్రత్యేకము.

ఓడికోలన్:—ఇది సీమనుంచి రప్పించినదికాదు. మాయొక్క స్వయముగాను
యారు చేయబడినది. మనసు ప్రేమను గలిగేటటునంటి సువాసనగలది. దేహము
ందు పూయవచ్చును, మరిన్ని వస్త్రములకు వేయవచ్చును. దీని వుపయోగించిన వాత
లనొప్పి గుణమయ్యేదికాకుండా దేహశ్రమ పరిహారమవును. చాలాసేపు వాసన
యుండిన్ని వుపయోగించినవారు వాళ్ళచుట్టి సువాసన విస్తరించియుండును. సాధారణ
ుగా నీళ్ళయందుకలిపి అంగళ్లయందు అమ్మేసరకులవలె కాకుండ యిదియొకస్వయ
ుగా వాసనగలిగినది. అంగళ్లయందు అమ్ము (ఓడికోలన్) 10 చుక్కలను వుపయో
ంచినయెడల మావల్ల తయారుచేసి అమ్ముతూవచ్చేడు ఓడికోలన్ 2 బొట్లు వుపయో
ంచినా చాలును. ½ అవున్సు సీసాలయందు అమ్మబడును. వెల సీసా 1-కి అణాలు 8
. పి. శెలవు 1 మొదలు 6 సీసాలవరకు అ 5 ప్రత్యేకము.

## పి సుబ్బరాయి, ఆయుర్వేద ఔషధశాల,

## శ్రీ వెంకటేశ పెరుమాళ్లసన్నది, తంజావూరు.

# మెస్సర్సు ప్యారీ అండ్ కంపెని.

## ది ప్రెసిడెన్సీ మెన్యూర్ వర్క్సు (లిమిటెడ్) మేనేజింగు ఏజంట్లు.

### పాటిమన్నుకు ప్రత్యామ్నాయములు.

ఇప్పుడు దాదాపుగ అయిపోయిన పాటిమన్నుకు బదులుగ ఉపయోగించదగిన ఎరువుల (పెంట) విషయమై భూస్వాములును, వరిపంటయందాసక్తి గలవారందరును జాగ్రత్తగ చూడవలెను. ఆయెరువులు మావద్ద దొరకును—

"సయన్టిఫిక్ మెన్యూరింగు" అను మాకరపత్రములలో వివరించియుండు ప్రకారము, పైరుకు సత్తునిచ్చుటకు ముఖ్యాధారములైన వస్తువులన్నియు మావద్ద దొరకు సంపూర్ణయెరువులలోనే యున్నవి. మావద్ద వరిపైరుకు కావలసిన యెరువులు ఆపైరుకు మిక్కిలి యనుకూలములైనవి. ఈయెరువులలో పాటిమట్టి సారము నిండియున్నది. కృష్ణ, గోదావరిజిల్లాల పల్లపుభూములకు తగిన యెరువు యిదే. (ఈకరపత్రములను, మదరాసు-ఇ-పోస్టు బాక్సు నెం 12 రు గల మా హెడ్డు ఆఫీసుకుగాని, బెజవాడ నిడదవోలు, యీచోట్లలోగల శాఖాఆఫీసులకుగాని, వ్రాసి ఉచితముగ తెప్పించుకొనవచ్చును.)

సాధారణముగా భూములయొక్క రకములు స్వాభావికముగా భేదించియుండును. కాబట్టి, యెరువులను కొనగోరువారు, కొనుటకుపూర్వమే, ఉచితముగ మన్ను పరీక్షించేనిమిత్తము, తమభూములయొక్క మట్టి మచ్చుగ పంపవలెను. మావద్దనుండి యెరువులను కొనగోరువారు, తమభూములకు తగిన యెరువును యేర్పరచుకొనుటలో, వారికి తోడ్పడ తలచియున్నాము గాన, వారు పంపుకొను మచ్చుమట్టిని మేము మాపరిశోధనశాలలో ఉచితముగనే (ఫీజు యేమియులేకుండా) పరిశోధింతుము. ఇట్లుమచ్చుమట్టిని పరీక్షించుటవలన, ఆయాభూములకు తగిన యెరువు లివియని సలహా యివ్వగలిగియుందుము.

ఈమచ్చుమట్టిని రాణిపేటలోనుండు ప్యారీకంపెనివారి చిరునామాకు పంపవలెను. యెరువులుకోరువారికి, బెజవాడ నిడదవోలు డిపోలనుండి సప్లయి చేయబడును.

మాకు పంపేమచ్చుమట్టిని పంపేటప్పుడు, జాగ్రత్తగా, భూమిగుణములను చక్కగా తెలుపగలరీతిని, మట్టినితీసి, విశదముగ తబిసీళ్ళను, తెలుపుచు, పంపవలెను. ఒక పొలములో అనేకరకముల భూములుకలిసియుండినయెడల, ప్రతిరకమునుండి మచ్చు మట్టిని తీసి, గుర్తులుపెట్టి పంపవలెను. మచ్చుమట్టిని నేల బొత్తిగ తడిగాగాని, లేక బొత్తిగా పొడిగాగాని, యుండునపుడు, అనగా, ఆరిఆరకయుండునపుడు తీయవలయును. మచ్చుమట్టిని పంపునపుడు, యీక్రింది తబ్సీళ్ళనుగల చీట్లనుకూడ పంపవలయును.

(a) పొలములయొక్కగాని, లేక, మడియొక్కగాని విస్తీర్ణము.

(b) నాగలి తెగునంత భూమియొక్క లోతు.

(c) వెనుకటిదఫాఉపయోగించిన యెరువుయొక్క స్వభావమును, పరిమాణమును.

(d) బాగుగా పెరుగుపైర్లు, వానిసగటుపంట, వెనుకటిపంట.

(e) ఏయెరువువేసిన, పైరు సాధారణముగ వృద్ధియగును? గడ్డిపోచ అధికమా? లేక స్వల్పమా? ధాన్యము అధికమా? లేక స్వల్పమా?

(f) నీటిపారుదల సౌకర్యములు.

(g) ఇంకను తెలుపదగిన యితరవిశేషములు.

వరిధాన్యమును అధికముగా ఫలింపచేయుటకు దగినయెరువు లేవనగా—

కంప్లీట్ (సంపూర్ణ) యెరువులు (పెంటలు)

1. కంప్లీట్ ప్యాడి ఫర్టిలైజర్

1, డిటో,, డిటో కాలముతక్కువగనుండు భూములకు ముఖ్యముగ తగ్గినది.

(N. B. రెండవరకమును గుర్తించుటకు యీ * మార్కు ఉండును.)

ప్రతిరకమును ఒక హండ్రెడ్వెయిట్ రూ 3—4—0 వంతున నిడదవోలు, బెజవాడ డిపోలలో దొరకును.

సింపిల్ (సామాన్య) యెరువులు.

1. ఆర్డినెరి సూపర్ ఫాస్ఫేటు 1 హండ్రెడ్వెయిట్ రు. 3—8—0

2, బేసిక్ ,, ,, { కారముతగ్గిన భూములకు } ,, ,, ,, 3—4—0

పైనిని వెలలప్రకారం యెరువులు నిడదవోలు, బెజవాడ డిపోలలో దొరకును

సంపూర్ణయెరువు ఉపయోగించుటకు అనవసరమైనచోట్ల అది 1 ఏకరాకు 5 హండ్రెడ్‌వెయిట్లువంతున ఉపయోగించబడుచున్నది. దీని వెల ర్పూ 17—8—0 లు. యెరువును ఒకసారి ఉపయోగించినచో దానిఫలమును మూడేండ్లు పొందవచ్చును గాన ఎరువుకుగాను సాలుకు 1 ఏకరాకు సుమారు 6 రూపాయలుమాత్రమే కర్చు పెట్టినట్లగును.

సూపర్ ఫ్యాస్ఫేట్ మాత్రము కావలసినప్పుడు అది 1 ఏకరాకు 2 మొదలు 3 హండ్రెడ్‌వెయిట్లువరకు కావలసియుండును. ఉప్పుగల భూమికి ఆర్డినెరి సూపర్ ఫాస్ఫేటు 2 హండ్రెడ్‌వెయిట్లును, ఉప్పులేనిభూమికి బేసిక్ సూపర్ ఫ్యాస్ఫేటు 3 హండ్రెడ్‌వెయిట్లును, ఉపయోగించినతోడనె, మంచిఫలమువచ్చునట్లు కనిపెట్టబడెను. మొదటితరహాకు 1 ఏకరాకు ర్పూ 7 లును, రెండవతరహాకు 1 ఏకరాకు రు. 9—12 లును, ఖర్చగును. మూడవయేట బాగా ఫలము కనిపించును. కాబట్టి సాలియానాఖర్చు బహుస్వల్పము.

అన్నివిధముల పయిరులకు మేము యెరువులను తయారుచేయుచున్నాము. (పైన పేర్కొనబడిన మా "సయాన్‌టిఫిక్ మెన్యూరింగు" కరపత్రములను దయచేసి చూడుడు.

మదాసు
1911—వ సం॥ ఫిబ్రవరి తే 22 ది } ప్యారీ అండుకంపెని,
మేనేజింగుయేజంట్లు.

# దేశమాత

ఇది చిలకమర్తి లక్ష్మీనరసింహముగారి యాధిపత్యముక్రింద ప్రచురింపబడు వారపత్రిక. ఇందు చక్కని కథలు, హాస్యలతలు, సంఘాభివృద్ధికరములగు వ్యాసములు చరిత్రాంశములు, పరిశ్రామిక విషయములు, నీతిబోధకములగు నుపన్యాసములు, చమత్కారములయిన కథలు, గవర్నరుగారియొక్కయు గవర్నరు జనరలుగారియొక్కయు ఆలోచనసభలో జరుగుచర్చలు, ఏర్పడుశాసనములు, పార్లమెంటు మహాసభలో జరుగుచర్చలు, విదేశవృత్తాంతములు స్వదేశవృత్తాంతములు, ప్రచురింపబడుచుండును. ఈపత్రికలో చర్చింపని విషయములుండవు. ఈపత్రికయొక్క చందా సం॥రమునకు రు 3-0-0 కావలసినవారు, పత్రికాధిపతిగారైన మహారాజశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారికి రాజమండ్రి, అనివ్రాసి తెప్పించుకొనవచ్చును.

# ఫలపుష్పసుగంధద్రవ్యములు

నానావిధము లైనవృక్షములు, వానివిత్తనములు, అంటుమామిడి, మొదలగుసకల జాతులపండ్లచెట్లు, పండ్లు, యితరఅలంకారము లైనపుష్పదినుసులచెట్లు, వానివిత్తనములు, పుష్పములు, ఇంగ్లీషు ఇండియన్ కూరగాయలు. వానివిత్తనములు, మరియు, అగరవత్తుల్లు, బిళ్ళలు, అత్తరు, మొదలైనసుగంధద్రవ్యములు మాకంపెనీయందు విక్రియమునకు సిద్ధముగా నున్నవి. వలయువారు వి. పి. పోస్టుద్వారా గాని రైలువేద్వారా గాని తెప్పించుకొనవచ్చును. మావద్ద దొరకు పైనవివరించినవానిని గాని, మరియేయితరవస్తువులు గాని విశదముగ తెలిసికొనం గోరువారు మా కేటలాగునకు వ్రాసినయెడల నుచితముగా పంపుదుము. వలయువారు ఈక్రిందిచిరునామాకు వ్రాసిన బడయగలరు.

| | | |
|---|---|---|
| గుర్రం మసాలా ఆకువిత్తనము | పౌండు 1 కి రు | 1—8—0 |
| గరిక కసువు విత్తనము | ,, ,, | 1—8—0 |
| క్యారట విత్తనము | ,, ,, | 1—8—0 |
| ఇంగ్లీషు కూరగాయల విత్తనము | ప్యాకెట్లు 12 కి ,, | 2—0—0 |
| ఇండియన్ కూరగాయల విత్తనము | ,, ,, ,, | 2—0—0 |
| పుష్పముల విత్తనములు | ,, ,, ,, | 2—0—0 |

తపాలా ఖర్చులు కొనువారు భరించవలెను.


టి. యస్. గిరియప్ప అండుసన్స్.

లాలుబాగ్ రోడ్డు, బెంగుళూరు

# భారతమాత

ఇది చక్కని వార్తాపత్రిక. వ్యాసములు ఆంగ్లేయభాషలో గడుతక్కువగను ఆంధ్రభాషలో నెక్కువగను వ్రాసి ప్రతిబుధవారము విజయనగరమున ప్రచురింపఁబడును. రాజకీయ కృషి వాణిజ్య మతసాంఘికాదివిషయములు గలిగి యుండును. చందా. సంవత్సరమునకు పోష్టుఖర్చులు సహా రు 3—0—0 లు.

## ప్రకటన పద్ధతులు.

(తెలుగు ఇంగ్లీషు ఓఢ్రభాషలో దేనియందైన ప్రకటింపబడును.)

| | | | |
|---|---|---|---|
| 1 | కాలం | సం. 1కి | రు 80—0—0 |
| ½ | ...... | ...... | 45—0—1 |
| ¼ | ...... | ...... | 25—0—0 |

కంట్రాక్టు రేట్లు మాకువ్రాసిన తెలుపుదుము.

మా భారతమాతా కార్యస్థానమునందలి ముద్రాయంత్రమున శుభలేఖలు, కవులు, కదపాలు, రశీదుల్లు, పుస్తకములు మొదలగునవి అతిస్వల్పధరలకు ముద్రింపఁబడును.

భారతమాతా కార్యస్థానము,
విజయనగరము.

మేనేజరు,
(భారతమాత.)

# సువర్ణలేఖ

తెనుకు, కృష్ణాజిల్లా.

(ఎడిటరు. డి. వి. రమణారావు పంతులుగారు)

ఇదియొక యాంధ్రవారపత్రిక. ప్రతిమంగళవారమును వెలువడును. ఇందు స్వదేశవార్తలు విదేశవార్తలు, మతసాంఘిక, రాజకీయ, భైషజ్య, విద్యావిషయములు, ప్రహసనములు, వ్యాసములు, స్త్రీలవార్తలు, వింతలు, చిత్రకథలు, మొదలగునవి వ్రాయబడుచుండును.

| | |
|---|---|
| చందా సంవత్సరమునకు పోష్టేజీసహా | 2—8—0 |
| అర్థసంవత్సరమునకు ... ... | 1—8—0 |
| మూడు నెలలకు ... ... | 1—0—0 |

ప్రకటనలు బంపువారికి ప్రకటనరేట్లు మిక్కిలి చవుకగా నుండును.

వలయువారెల్లు వ్రాయవలెను,
వెమురుపూడి శేషగిరిరావు, మేనేజరు.

# P. SUBBAROY, Ayurvedic Pharmacy.

*Sri Venkatesa Perumolkoil, Sannathy,* TANJORE

అతి ఉన్నతమైన పరిమళముగల అత్తర్ దినుసులు:—రోజా పుష్పము, మల్లె పుష్పము, జాజిపుష్పము, మొగడపుష్పము, వెలగవేరు, మరువు మొగలిపూవు, కువాక్ మొదలయినపుష్పములయొక్క మొదటితరమైన అత్తర్ వగైరాలకు తులం 1-టికి వెల రూపాయ 1—8—0, వి. పి. చార్జి ప్రత్యేకము.

తాంబూలవిహారము:—.తాంబూలము వుపయోగించువారికి ఇది ముఖ్యముగా మనస్సునకు సంతోషమునిచ్చెడువాసనగల వస్తువు. వెలడబ్బి 1-కి అణాలు 4, వి. పి. శెలవు 1-మొదలు 12-డబ్బీలవరకు అణాలు 5 ప్రత్యేకము.

సోడావాటర్ పవుడర్:—ఈచూర్ణములో కొంచెమెత్తి చల్లనీళ్ళలో కలిపి నట్లయితే స్వయమైన సోడావాటర్ అవును. 1 సీసాలోని పవుడరు 8 సీసాలు సోడా వాటర్ చేయుటకు తగుమైనది. వెల సీసా 1-కి అణాలు 6 వి: పి. శెలవులు 1 మొదలు 4 సీసాలవరకు 5 అణాలు ప్రత్యేకము.

లిమినెడ్ పవుడర్:—ఈ చూర్ణములో కొంచెమెత్తి మంచినీళ్ళలో కలిపిన యెడల అది మంచి లెమనెడ్‌గా తయ్యారవును. ఒక బుడ్డిలోవున్న చూర్ణము సుమారు 8 పెద్దబుడ్లు లిమినెడు చేయవచ్చును. వెల బుడ్డి 1-కి అణాలు 6, వి. పి. శెలవులు 1 మొదలు 4 బుడ్లవరకు అణాలు 5 ప్రత్యేకము.

పన్నీరు—ఈ పన్నీరు అర అవున్సు బుడ్డిలో అమ్మబడును. ఈ చిన్న సీసా లోనున్న పన్నీరును 3 పెద్దబుడ్ల మంచినీళ్లలో కలిపినయెడల మొదటితరమైన 3 బుడ్ల పన్నీరవును. మేలైన పన్నీరు. వెల బుడ్డి 1-కి అణాలు 8, వి. పి. శెలవు 1 మొదలు 6 బుడ్లవరకు 5 అణాలు ప్రత్యేకము.

## పి సుబ్బరాయి, ఆయుర్వేదౌషధశాల,

## శ్రీవెంకటేశ పెరుమాళ్లసన్నది, తంజావూరు.